WWW.SAKSHYAM.COM

సత్యం, సమర్థత, విశ్వసనీయత


# సాక్ష్యం

Telangana

తెలుగు దినపత్రిక

హైదరాబాద్
ఆదివారం, 29 జూన్ 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 181
పేజీలు: 08 | వెల: రూ.2:00



## ఐక్య భారత్.. అంబేద్కర్ దార్శనికత

ఆయన స్ఫూర్తికి విరుద్ధంగా ఆర్టికల్ 370
ఆర్టికల్ 370 రద్దుపై సీజేఐ జస్టిస్ గవాయ్

న్యూఢిల్లీ,జూన్28(సాక్ష్యం): డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దేశాన్ని ఐక్యంగా ఉంచడానికి ఒకే రాజ్యాంగాన్ని ఊహించారని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ అభిప్రాయపడ్డారు. ఒక రాష్ట్రానికి ప్రత్యేక

మిగతా 2 లో..



## ప్రధాని మోడీకి ధర్మ చక్రవర్తి పురస్కారం

జైన అత్యున్నత మండలి నిర్ణయం

న్యూఢిల్లీ,జూన్28(సాక్ష్యం): విజ్ఞాన్‌భవన్‌లో జరిగిన సభ నేపథ్యంలోనే జైన అత్యున్నత మండలి ప్రధాని మోడీకి ధర్మ చక్రవర్తి పురస్కారం అందించారు. ధర్మనిబద్ధతత పాటించే పాలకులకు , ధర్మ పరిరక్షణ సంకల్పం కల్గిన వారికి ఈ బిరుదు ప్రసాదించడం జరుగుతుంది. ఈ విశిష్ట

మిగతా 2 లో..

2029లో నియోజకవర్గాల పునర్విభజన జరగబోతోందని.. శేరిలింగంపల్లి 4 నియోజకవర్గాలుగా మారుతుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీర్చడంలో పీజేఆర్‌ది కీలకపాత్ర అని కొనియాడారు. పీజేఆర్ కృషి వల్లే హైదరాబాద్‌కు గోదావరి, కృష్ణా జలాలు వచ్చాయని ఉద్ఘాటించారు. ఇవాళ(శనివారం) పీజేఆర్ ఫ్లైఓవర్‌ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. కొండాపూర్-గచ్చిబౌలి మార్గంలో 6 లైన్లతో 1.2 కిలోమీటర్ల ఫ్లైఓవర్‌ని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించింది. రూ.182.72 కోట్ల వ్యయంతో ఓఆర్ఆర్ నుంచి కొండాపూర్ వరకు ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టింది. పీజేఆర్ ఫ్లైఓవర్‌తో గచ్చిబౌలి చౌరస్తా దగ్గర ట్రాఫిక్ సమస్య తగ్గనుంది. పీజేఆర్ ఫ్లైఓవర్‌ని ప్రారంభించిన అనంతరం మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు.

## ప్రపంచంలోని నగరాలతో
# హైదరాబాద్ పోటీ
## కంచ గచ్చిబౌలిని అభివృద్ధి చేస్తా

- 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీ
- అందరికీ అభివృద్ధిలో భాగస్వాములే..
- 2029లో నియోజకవర్గాల పునర్విభజన
- జంటనగరాల దాహార్తిని తీర్చిన ఘనత పీజేఆర్‌దే
- పీజేఆర్ ఇల్లు జనతా గ్యారేజ్ లాగా ఉండేది
- కంచగచ్చిబౌలి భూములను అభివృద్ధి చేస్తాం
- పీజేఆర్ ఫ్లై ఓవర్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్,జూన్28(సాక్ష్యం): 2029లో నియోజకవర్గాల పునర్విభజన జరగబోతోందని.. శేరిలింగంపల్లి 4 నియోజకవర్గాలుగా మారుతుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీర్చడంలో పీజేఆర్‌ది కీలకపాత్ర అని కొనియాడారు. పీజేఆర్ కృషి వల్లే హైదరాబాద్‌కు గోదావరి, కృష్ణా జలాలు వచ్చాయని ఉద్ఘాటించారు. శనివారం పీజేఆర్ ఫ్లై ఓవర్‌ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఆటంకాలను అధిగమించి కంచ గచ్చిబౌలిని అభివృద్ధి చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. అక్కడి భూముల్లో అభివృద్ధి ఆటంకాలు తాత్కాలికమేనని, కంచ గచ్చిబౌలిలో కొత్త కంపెనీల ఏర్పాటుతో 5 లక్షల ఉద్యోగాలు వస్తాయన్నారు. కొండాపూర్-గచ్చిబౌలి మార్గంలో 6 లైన్లతో 1.2 కిలోమీటర్ల పై వంతెనను ప్రభుత్వం నిర్మించింది. రూ.182.72 కోట్ల వ్యయంతో గచ్చీబౌలి నుంచి కొండాపూర్ వరకు వంతెన నిర్మాణం చేపట్టింది. దీంతో గచ్చిబౌలి చౌరస్తా దగ్గర ట్రాఫిక్ సమస్య తగ్గనుంది.

మిగతా 2 లో..

## పీవీ నరసింహారావు బహుభాషా కోవిదుడు

- ఆర్థిక సంస్కరణల పితామహుడిగా కొనియాడిన రేవంత్
- పివి జయంతి సందర్భంగా సిఎం, తదితరుల నివాళి
- నెక్లెస్ రోడ్డు పివి ఘాట్ వద్ద నివాళి అర్పించిన మంత్రులు
- పీవీకి ఘనంగా నివాళి అర్పించిన కేసీఆర్, పార్టీ నేతలు
- పీవీ గురించి ఎంత చెప్పకున్నా తక్కువే
- సముచిత గౌరవం ఇచ్చిన ఘనత బిఆర్ఎస్‌దే: కేటీఆర్



హైదరాబాద్,జూన్28(సాక్ష్యం): మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్‌లోని పీవీ ఘాట్ వద్ద పలువురు కాంగ్రెస్ నేతలు నివాళి అర్పించారు. భారతరత్న పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పీవీ నరసింహారావు సేవలను గుర్తు చేసుకున్నారు. బహుభాషాకోవిదుడిగా, రచయితగా, ఆర్థిక సంస్కరణల పితామహుడిగా ఆయన దేశానికి ఎనలేని సేవలను

మిగతా 2 లో..

తీవ్ర ఉత్కంఠ రేపిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నికకు ఎట్టకేలకు ముహూర్తం ఖరారైంది. బీజేపీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియ తుది దశకు చేరుకుంది. రెండు తెలుగు రాష్ట్రాలకు ఒకే రోజు అధిష్ఠానం అధ్యక్షులను ప్రకటించనుంది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నికకు ఆదివారం నోటిఫికేషన్ జారీ చేయనుంది. రాష్ట్ర ఎన్నికల ఇంఛార్జీ శోభాకరండ్లాజే సోమవారం రాష్ట్రానికి రానున్నారు. అధిష్ఠానం సూచించిన నేత వద్ద నామినేషన్ స్వీకరించనున్నారు. జులై ఒకటో తేదీన రాష్ట్ర అధ్యక్షుడిని ప్రకటించనున్నారు.

# సారథి ఎవరో?

## తెలుగు రాష్ట్రాల బిజెపి అధ్యక్షుల ఎన్నిక

- నేడు నోటిఫికేషన్.. రేపు నామినేషన్
- జూలై1న అధ్యక్ష ఎన్నిక కార్యక్రమం
- పోటీ పడుతున్న పలువురు నేతలు



హైదరాబాద్,జూన్28(సాక్ష్యం): తెలుగు రాష్ట్రాల బీజేపీ అధ్యక్షుల నియామకాలకు ముహూర్తం ఖరారు అయ్యింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు ఒకే రోజు బీజేపీ అధిష్ఠానం అధ్యక్షులను ప్రకటించనుంది. బీజేపీ ఏపీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికకు నోటిఫికేషన్ విడుదలైంది. మూడు రోజుల్లో ఎన్నికల పక్రియ పూర్తి చేయాలని అధిష్ఠానం నిర్ణయించింది. బీజేపీ రాష్ట్ర ఎన్నికల అధికారి, ఎంపీ పాకా సత్యనారాయణ విజయవాడలో మీడియా సమావేశం నిర్వహించి.. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించారు. పాకా సత్యనారాయణ మాట్లాడుతూ? 'అంతర్గత ప్రజాస్వామ్యం పాటిస్తున్న ఏకైక పార్టీ బీజేపీ అన్నారు. ఆదివారం అధ్యక్ష ఎన్నిక నోటిఫికేషన్ జారీ అవుతుంది. 30న ఉదయం 11 నుంచి 1 వరకూ నామినేషన్ స్వీకరణ పక్రియ ఉంటుంది. 30న మధ్యాహ్నం 1 నుంచి 2 వరకూ నామినేషన్ల స్క్రూటిని నిర్వహిస్తారు. సాయంత్రం 4 లోపు ఉపసంహరణకు గడువు. జూలై 1న అధ్యక్ష ప్రకటన, బాధ్యతల స్వీకరణ ఉంటుంది. జాతీయ కౌన్సిల్ పీసీ మోహన్

మిగతా 2 లో..

## భారీగా డీఎస్పీల బదిలీలు..

- 44 మందికి స్థానచలనం
- ఉత్తర్వులు జారీ చేసిన డీజీపీ

హైదరాబాద్,జూన్28(సాక్ష్యం): తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖలో భారీగా బదిలీలు చోటు చేసుకున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 44 మంది డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (డీఎస్పీ) స్థాయి అధికారులను బదిలీ చేస్తూ డీజీపీ జితేందర్ శనివారం నాడు ఉత్తర్వులు జారీ చేశారు. పరిపాలనా సౌలభ్యం

మిగతా 2 లో..

## జాబ్ క్యాలెండర్ ఎందుకు అమలు చేయరు?

- నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి
- పోస్టర్‌ను ఆవిష్కరించిన బీఆర్ఎస్ నేత హరీష్‌రావు
- 4న నిరుద్యోగుల చలో సచివాలయానికి బీఆర్ఎస్ మద్దతు



హైదరాబాద్,జూన్28(సాక్ష్యం): కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు అవుతున్న జాబ్ క్యాలెండర్ ఎందుకు అమలు చేయడం లేదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ప్రశ్నించారు. జాబ్ క్యాలెండర్ అమలు చేయకపోవడంతో నిరుద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని జూలై 4వ తేదీన ఛలో సచివాలయం సమ్మెకు నిరుద్యోగులు పిలుపునిచ్చారని తెలిపారు. నిరుద్యోగుల ఛలో సచివాలయం సమ్మెకు తాము సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని ప్రకటించారు. ఈ సందర్భంగా హలో నిరుద్యోగి, ఛలో సెక్రటేరియట్ సమ్మె పోస్టర్‌ని హరీష్‌రావు శనివారం తెలంగాణ భవన్‌లో విడుదల చేశారు.

మిగతా 3 లో..

## వైద్యారోగ్య శాఖ పోస్టులకు ఆర్థికశాఖ ఆమోదం

- 607 పోస్టులకు భర్తీకి నోటిఫికేషన్
- ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ



హైదరాబాద్,జూన్28(సాక్ష్యం): తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలిసారి వైద్య ఆరోగ్యశాఖలో ఉద్యోగాల భర్తీకి భారీ నోటిఫికేషన్ జారీ చేసింది. మొత్తం 607 పోస్టుల భర్తీకి ఆర్థికశాఖ అనుమతి ఇచ్చినట్టు ఇచ్చినట్టు తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు (టీజీఎంహెచ్ఎస్ఆర్బీ) సెక్రటరీ గోపీకాంత్‌రెడ్డి తెలిపారు. మల్టీ జోనల్1 లో 379 పోస్టులు, మల్టీ జోనల్2 లో 228పోస్టుల భర్తీకి నియామక పక్రియ జరగనుంది. జూలై 10వ తేదీ నుంచి దరఖాస్తుల స్వీకరణ పక్రియ ప్రారంభం కానున్నట్లు విశ్వసనీయ

మిగతా 3 లో..

## రా చీఫ్‌గా పరాగ్ జైన్ నియామకం

- పంజాబ్‌లో ఉగ్రవాదంపై జైన్ ఉక్కుపాదం
- ఆపరేషన్ సిందూర్‌లో కీలక పాత్ర



న్యూఢిల్లీ,జూన్28(సాక్ష్యం): 'రిసెర్చ్ అండ్ ఎనాలసిస్ వింగ్' చీఫ్‌గా పంజాబ్ క్యాడర్ ఐపీఎస్ అధికారి పరాగ్ జైన్ నియమితులయ్యారు. ప్రస్తుత చీఫ్ రవి సిన్హా పదవీకాలం ఈనెల 30తో ముగియనుండటంతో.. కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. తదుపరి రా చీఫ్‌గా పరాగ్ జైన్‌ను నియమిస్తూ నియామకాల క్యాబినెట్ కమిటీ శనివారం ఉత్తర్వులు జారీ

మిగతా 3 లో..

## కొందరు నా వ్యాఖ్యలతో నొచ్చుకున్నారు

క్రమశిక్షణా కమిటీ ముందు కొండా మురళి వివరణ

హైదరాబాద్,జూన్28(సాక్ష్యం): కాంగ్రెస్ నేతలంటే గౌరవం ఉంది. కొందరు నేతలు నా వ్యాఖ్యలను సీరియస్‌గా

మిగతా 3 లో..

## నేడు పసుపుబోర్డు కార్యాలయ ప్రారంభం


అమిత్ షా చేతులు మీదుగా బోర్డుకు శ్రీకారం

ఇచ్చిన హామీని నెరవేర్చిన ఘనత బిజెపిదే

నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్

నిజామాబాద్,జూన్28(సాక్ష్యం): పసుపుబోర్డు సాధించడం, ఇక్కడే బోర్డు కార్యాలయం ఏర్పాటు చేసుకోవడం నిజామాబాద్ రైతుల విజయమని ఎంపి ధర్మపురి అర్వింద్ అన్నారు. ఆదివారం నిజామాబాద్‌లో పసుపుబోర్డు కార్యాలయాన్ని హోంమంత్రి అమిత్ షా ప్రారంభించనున్నారు. ఈ క్రమంలో ఆదివారం తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా రానున్నారు. ఉదయం 11.25 గంటలకు గుజరాత్ లోని అహ్మదాబాద్ ఎయిర్ పోర్టు నుంచి

మిగతా 3 లో..



## మహాటీవీ ఛానల్‌పై దుండగుల దాడి

- మహాన్యూస్‌పై దాడి హేయమైన చర్య
- తీవ్రంగా ఖండించిన సిఎం రేవంత్
- చంద్రబాబు, లోకేశ్ ఖండన
- భౌతిక దాడులు సరికావు: కేటీఆర్

హైదరాబాద్,జూన్28(సాక్ష్యం): తెలుగు న్యూస్ టీవీ ఛానల్ 'మహా న్యూస్' హైదరాబాద్ ప్రధాన కార్యాలయంపై దుండగులు దాడి చేశారు. కర్రలు, రాళ్లతో ఆఫీస్ మీద దాడి చేసి

మిగతా 3 లో..

# సంపాదకీయం

## మరో కాళేశ్వరంలా బనకచర్ల..!

బనకచర్లపై ఇరు రాష్ట్రాలతో సమావేశం ఏర్పాటు చేస్తానని కేంద్రమంత్రి పాటిల్ ప్రకటించిన నేపథ్యంలో ముందుగా ఇరు రాష్ట్రాలు కూర్చుని ఈ సమస్యపై చర్చించాలి. అలాగే కేంద్రం కూడా వివరాలు తెప్పించుకుని సాధ్యాసాధ్యాలను పరిశీలించాలి. కెసిఆర్ కాళేశ్వరం చేపడతామని అన్నప్పుడు కేంద్రం ప్రేక్షక పాత్ర వహించింది. ఇవాళ లక్షకోట్లకు పైగా దుబారా అయ్యాయి. కాళేశ్వరం ఎటిఎంగా మారిందన్న మోడీ, అమిత్ షాలు ఏనాడూ నిలదీసి అడగలేదు. నిజాయితీగా ప్రశ్నించలేదు. విచారణకు ఆదేశించలేదు. ఇప్పుడు బనకచర్ల విషయంలో అలాంటి పొరపాట్లుజరక్కూడదు. ఎందుకంటే సాధ్యాసాధ్యాలపై కేంద్రం అధ్యయనం చేయించాలి. ఆర్థిక వనరులపై చర్చించాలి. బనకచర్ల ప్రాజెక్టు ఎత్తిపోతల ప్రాజెక్టు. కింది నుండి పైకి నీటిని ఎత్తిపోయడానికి 4,125 మెగావాట్ల విద్యుత్ అవసరం అవుతుంది. ఇందుకు ప్రతి సంవత్సరం భారీగా ఖర్చు చేయాలి. నిపుణుల అంచనా ప్రకారం కొత్తగా సాగులోకి వచ్చే మూడు లక్షల ఎకరాల ఆయకట్టుకు ప్రతి సంవత్సరం ఒక ఎకరానికి రూ.50 వేలు ఖర్చు అవుతుంది. ఇంత ఖర్చును ఎవరు భరించాలన్నది చెప్పాలి. ఎందుకంటే కాళేశ్వరంలో ఇదే జరిగింది. కాళేశ్వరం కొనసాగించాలంటే విద్యుత్ వినియోగం తడిసి మోపెడు అవుతుంది. ఇది కళ్లముందు కనిపిస్తున్న సత్యం. దీనిని కాదని బనకచర్ల అంటూ చంద్రబాబు పలవరించడం, కేంద్రం తలూపడం సరికాదు. ఇకపోతే బిఆర్ఎస్ గత తప్పిదాలను పక్కన పెట్టి బనకచర్లపై ఏదో కొంపలు అంటుకున్నట్లుగా గగ్గోలు పెడుతోంది. ప్రాజెక్టులన్నీ దెబ్బతిన్నా యని, వాటికి ప్రమాదం పొంచివుందని అంటోంది. పదేళ్లపాటు లేని ప్రమాదం ఏడాదిన్నరలో ఎలా వచ్చిందో హరీష్ రావు, కెటిఆర్‌లు చెప్పాలి. గగ్గోలు పెడితే అబద్దాలు నిజాలై పోవు. కాళేశ్వంరపై ప్రజల దృష్టిని మళ్లించే ఎత్తుగడలో భాగంగా బిఆర్ఎస్ హంగామా చేస్తోంది. ఎందుకంటే ఓ పద్ధతి ప్రకారం ప్రాజెక్టులు, బనకచర్ల, స్కూళ్లు, హాస్టళ్లు తదితర సమస్యలపై ప్రస్తావిస్తూ తెలంగాణ ఆగమై పోయిందన్న రీతిలో మాట్లాడుతు న్నారు. బిఆర్ఎస్ నేతలు చేసే ఆరోపణలు నిజమైతే అందుకు వారే బాధ్యత వహించాలి.ఎందుకంటే పదేళ్ల పాటు తెలంగాణను ఏలింది వారే కనుక వారే సమాధానం చెప్పాలి.ఇకపోతే బనకచర్లపై ఎపిలో మాట్లాడి సాధ్యాసాధ్యాలు చర్చించాలి. ఎపి సిఎం చంద్రబాబు కూడా పోలవరం పూర్తి కాకుండానే ఇప్పుడు బనకచర్ల గురించి మాట్లాడుతున్నారు. అసలు లోటు బడ్జెట్‌లో ఉన్న సమయంలో దీనికి డబ్బులు ఎక్కడి నుంచి తెస్తారో చెప్పడం లేదు. ఇది సాధ్యమా అన్నది చర్చించడం లేదు. విభజిత ఆంధ్రప్రదేశ్ తర్వాత పోలవరం ఆంధ్రకు వరం అంటూ హంగామా చేసిన నేతలే నేడు బనకచర్ల గురించి హడావుడి చేయడం వెనుక అనుమానాలు ఉన్నాయి.ఈ ప్రాజెక్టు కూడా కారట్రాక్టర్ల, రాజకీయ నాయకుల ఆదాయం సమకూర్చేదిగా మారకూడదన్నదే సకలజనుల అభిప్రాయం. గోదావరి వరద నీటిని రాయలసీమలోని పెన్నా బేసిన్‌కు మళ్లించి తద్వారా రాయలసీమ, ఉమ్మడి నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు సాగునీరు ఇవ్వడం లక్ష్యంగా టిడిపి కూటమి ప్రభుత్వం చెబుతుంది. గోదావరి నుండి ప్రతి సంవత్సరం సుమారుగా రెండువేల టిఎంసీల నీరు వృధాగా సముద్రంలో కలిసిపోతుంది. ఈ నీటిలో పదో వంతు కనీసం 200 టిఎంసిల నీటిని వెనుకబడిన జిల్లాలకు మళ్లిస్తే రాష్ట్ర అభివృద్ధి పరుగులు పెరుగుతుందంటూ నేతలు చెబుతున్నారు. ఇందుకోసం రూ.80,112 కోట్లు ఖర్చు అవుతుందని ప్రాథమికంగా అంచనా వేసి, జలహారతి కార్పొరేషన్ ఏర్పాటుకు రాష్ట్ర కేబినెట్ అంగీకరించింది. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రం సహాయం చేయాలని ప్రధానమంత్రిని, కేంద్ర ఆర్థికమంత్రిని రాష్ట్ర ముఖ్యమంత్రి కోరారు. రాష్ట్ర ఉన్నతస్థాయి అధికారులు ఢిల్లీ వెళ్లి కేంద్ర ఆర్థిక శాఖ, జలశక్తి శాఖ అధికారులకు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. మూడు లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు ఇవ్వడానికి 48 వేల ఎకరాల భూమిని సేకరించడం, సుమారు 27 కిలో మీటర్ల సొరంగం తవ్వడం, రూ.80 వేల కోట్లు పైగా ఖర్చు పెట్టడం సాధ్యమయ్యే పనేనా అన్న అనుమానాలు వస్తున్నాయి. కాళేశ్వరం తరహాలో కాంట్రాక్టర్లకు దోచిపెట్టేందుకే అన్న అనుమానాలు వస్తున్నాయి. అందుకే కేంద్ర అధికారులు ఆదిలోనే అడ్డువేసినట్లు వార్తలు వస్తున్నాయి. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ తోపాటు ఇతర హామీలు అమలు చేయడానికి ఖజానా ఖాళీ అని చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం రూ.80 వేల కోట్ల భారీ ఖర్చుతో బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేస్తాననడం అనుమానాలకు తావిస్తోంది. ఇది సాధ్యమేనా అని అనేకమంది ఇప్పటికే సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. అఖిలపక్ష సమావేశం వేసి, నీటిపారుదలరంగ నిపుణుల అభిప్రాయాలను, సూచనలను తీసుకోవడం ప్రభుత్వ కనీస బాధ్యత. ఆ తరవాతే దీనిపై ముందుకు సాగాలి. దీనికన్నా ముందు పోలవరం సజావుగా పూర్తి కావాలి. పోలవరం బాధితులు ఇప్పటికే రోడ్డున పడ్డారు. వారిని ఆదుకునే ప్రయత్నాలు ముందుకు సాగడం లేదు. భూములు, ఇళ్లు కోల్పోయిన గిగిరిజనులు గౌరవంగా బతికేలా చేయాలి. అమరావతికి భూమలు ఇచ్చిన రైతులు కూడా దర్జాగా బతకగలగాలి. ఇవన్నీ చేయకుండా, నిపుణలుతో చర్చించకుండా ముందుకు సాగాలనుకోవడం చంద్రబాబుకు తగనిపని. ఈ ప్రాజెక్టు గేమ్ చేంజర్, సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టు, హైబ్రిడ్ యాన్యూటీ (హమ్) స్కీమ్ అని చెబుతున్నారు. ప్రాజెక్టులు కట్టి, నీటిపారుదల అభివృద్ధి చేస్తే ఎవరికి అభ్యంతరం వుండదు. కానీ గత ఐదేళ్ల చంద్రబాబు ప్రభుత్వ హయాలో అలా జరగలేదు. ఉమ్మడి ఎపిలో కూడా చంద్రబాబు అనేక ప్రాజెక్టులు చేపట్టినా పూర్తిచేయలేక పోయారు. గత కొన్ని దశాబ్దాలుగా ఆంధ్రప్రదేశ్‌లో ఎంతో ఆర్భాటంగా ప్రారంభించిన అనేక సాగునీటి ప్రాజెక్టులు పూర్తి కాలేదు. అవేవీ వ్యవసాయాభివృద్ధికి తోడ్పడలేదు. కానీ కాంట్రాక్టర్లకు, అధికార పార్టీల నాయకులకు ప్రధాన ఆదాయ వనరులుగా మారాయి. అందుకు పోలవరమే సాక్ష్యం. విభజన తరవాత ఐదేళ్లు పాలించిన చంద్రబాబు అమరావతిని, పోలవరాన్ని పూర్తి చేయలేక పోయారు. తరవాత అధికారంలోకి వచ్చిన జగన్ కూడా ఈ రెంటినీ పక్కన పెట్టి ఎపిని అప్పులకుప్పగా తయారు చేశారు. ఈ క్రమంలో కేంద్రం నుండి నిధులను రాబట్టకుండా ఈ ప్రాజెక్టును ఎలా పూర్తి చేస్తారన్న దానికి సమాధానం లేదు. కానీ ఇరు తెలుగు రాష్ట్రాల మధ్య మాత్రం నిత్యం రచ్చ చేసుకునేలా చేస్తున్నారు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తే ఇప్పటికే పెట్టిన ఖర్చుకు ఫలితం దక్కుతుంది. వాటిని వదిలేసి భారీ ఖర్చులతో కొత్త ప్రాజెక్టులు ప్రకటిస్తున్నారు. ఇదంతా డబ్బులు దండుకోవడానికే అని వేరుగా చెప్పనక్కర లేదు. కేంద్రం కూడా సాధ్యాసాధ్యాలను పరిశీలించాలి. ఇప్పటికే విద్యుత్ ప్రైవేటీకరణ వల్ల నడ్డివిరిగి పోతున్న రాష్ట్ర ప్రజలు, సాగునీటికి భారీగా చార్జీలు చెల్లించి వ్యవసాయం చేయడం అసాధ్యం. కార్పొరేట్ అనుకూల విధానాలు మోడీ మన్ననలు పొందుతాయేమోకానీ ప్రజల వ్యతిరేకతను మాత్రం పెంచడం ఖాయం. అందువల్ల మాటలతో కాకుండా చేతలతో పనులు చూపాలి. సత్వరం పోలవరం పూర్తి చేసి నిర్వాసితులను ఆదుకోవాలి. అలా చేయకుండా బనకచర్ల జపం చేయడం సరికాదు. కేంద్రం తనకు అనుకూలంగా ఉందని చంద్రబాబు అతి విశ్వాసానికి పోరాదు.


## గిగ్ వర్కర్ల కోసం బోర్డు ఏర్పాటు యోచన

హైదరాబాద్,జూన్28(సాక్ష్యం): రాష్ట్రంలో గిగ్ వర్కర్లకు ఉత్తమ పాలసీని తీసుకొస్తామని రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. తెలంగాణ గిగ్ వర్కర్ పాలసీ దేశానికే రోల్ మోడల్ అయ్యేలా చూస్తామని ఆయన తెలిపారు. త్వరలోనే గిగ్ వర్కర్లకు ప్రభుత్వం ప్రత్యేకంగా ఓ బోర్డును ఏర్పాటు చేసేందుకు ఆలోచన చేస్తోందని ఆయన అన్నారు. రాజస్థాన్, కర్ణాటక రాష్ట్రాల్లో ఇప్పటికే గిగ్ వర్కర్లకు ప్రత్యేకంగా ఓ చట్టాన్ని రూపొందించారని ఆయన గుర్తు చేశారు. త్వరలో తెలంగాణలో కూడా అదే చేయబోతున్నాయని మంత్రి వివేక్ స్పష్టం చేశారు. శుక్రవా రం గి గ్ వర్కర్ల సమస్యలపై సంబంధిత అధికారులతో సచివాలయంలో మంత్రి వివేక్ సమీక్ష స మావేశం నిర్వహించారు. గిగ్ వర్కర్ల సమస్యలు, వారి నుంచి వచ్చిన సూచనల గురించి అధికారులతో మంత్రి చర్చించారు. అనంతరం ఆయన మీ డియాతో మాట్లాడుతూ గిగ్ కార్మికులు చాలా స మస్యలు ఎదుర్కొంటున్నారని వాళ్లకు హక్కులు కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో గిగ్ వర్కర్లకు రిజిస్ట్రేషన్ సిస్టమ్‌ను తీసుకొస్తామని ఆయన చెప్పారు. యాజమాన్యాలు, గిగ్ వర్కర్ల నుంచి 66 సూచనలు, సలహాలు వచ్చాయని వాటిపై చర్చించి ఎలాంటి సాయం చేయాలన్న దానిపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని మంత్రి వివేక్ పేర్కొన్నారు. గిగ్ వర్కర్ల సమస్యలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ భారత్ సమ్మిట్‌లో మాట్లాడారని అలాగే గిగ్ వర్కర్లకు న్యాయం చేయాలని సూచించారని ఆయన తెలిపారు. గిగ్ వర్కర్ల సమస్యలపై కేబినెట్‌లో చర్చిస్తామని ఆయన పేర్కొన్నారు. సిఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే గిగ్ వర్కర్లతో మాట్లాడారని మంత్రి వివేక్ గుర్తు చేశారు. గిగ్ వర్కర్ల పాలసీపై కేబినెట్‌లో చర్చించి అసెంబ్లీలో చట్టం తీసుకొస్తామని ఆయన తెలిపారు. గిగ్ వర్కర్లకు కనీస వేతనం వచ్చేలా కృషి చేస్తామని మంత్రి వివేక్ హామీ ఇచ్చారు. రాష్ట్రంలో నాలుగున్నర లక్షల గిగ్ వర్కర్లు ఉన్నారని, కొత్త యాక్ట్ వాళ్లకు ఎంతో ఉ పయోగపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రపంచంలోని నగరాలతో హైదరాబాద్ పోటీ

మొదటిపేజీ తరువాయి..

దీనిని ప్రారంభించిన అనంతరం మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఉపాధి కోసం చాలామంది హైదరాబాద్ వస్తుంటారని తెలిపారు పేదల నాయకుడిగా పీజేఆర్ గొప్పపేరు సంపాదించారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశంసించారు. ప్రజలు ఎప్పుడు పిలిచినా పలికే నాయకుడు పీజేఆర్ అని అభివర్ణించారు. గతంలో పీజేఆర్ ఇల్లు ఒక జనతా గ్యారేజ్‌లా కనిపించేదని గుర్తుచేసుకున్నారు. జంటనగరాల్లో 25 ఏళ్లపాటు పీజేఆర్ శకం నడిచిందని గుర్తుచేసుకున్నారు. పీజేఆర్ మంత్రిగా ఉన్నప్పుడే హైటెక్ సిటీకి పునాది పడిందని తెలిపారు. హైటెక్ సిటీని ముందుకు తీసుకెళ్లింది చంద్రబాబే అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. భాగ్యనగర అభివృద్ధికి ఎవరూ అడ్డుపడినా ఊరుకునేది లేదని హెచ్చరిచారు. ఎన్నికల వరకే రాజకీయాలు.. ఆ తర్వాత అభివృద్ధిపైనే తమ దృష్టి అని స్పష్టం చేశారు. హైదరాబాద్‌ను కాలుష్య రహితంగా మార్చాలని కోరారు. అభివృద్ధిలో స్పష్టమైన ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నామని అన్నారు. రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులను తెచ్చేందుకు కృషి చేస్తున్నామని వెల్లడించారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను కొందరూ అడ్డుకునే కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. రాజకీయం ముసుగులో అవాంతరాలు కల్పిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'హైదరాబాద్‌లో ఆర్టీసీ డీజిల్ బస్సులు ఉండొద్దని నిర్ణయించాం. డీజిల్ బస్సులను జిల్లాలకు తరలించాలని ఆదేశించాం. హైదరాబాద్‌లో ఎలక్ట్రిక్ వాహనాలకు పన్ను మినహాయింపు ఇస్తున్నామని అన్నారు. ఆటోలు కూడా సిఎన్‌జి ఎలక్ట్రిక్ వెర్షన్‌లోకి మారాలి. హైదరాబాద్ నగరంలో అనేక నాలాలు, చెరువులు కబ్జాకు గురయ్యాయి. ఆక్రమణలకు గురైన వాటిని హైడ్రా ద్వారా తొలగిస్తున్నాం. ఎన్ కన్వెన్షన్‌లో రెండెకరాలను ప్రభుత్వానికి స్వచ్ఛందంగా అప్పగించి.. నటుడు నాగార్జున నిజమైన హీరో అనిపించుకున్నారు. రంగారెడ్డి జిల్లాకు శ్రీధర్‌బాబును ఇన్‌చార్జి మంత్రిగా చేశాం. రంగారెడ్డి జిల్లా అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లాలి. మెట్రో, మూసీ ప్రాజెక్టులకు కేంద్రం సహకరించడం లేదు. రేపు అమిత్ షా తెలంగాణకు వస్తున్నారు.. మరోసారి కలిసి విజ్ఞప్తి చేస్తాం. రాజకీయాలు వదిలేసి హైదరాబాద్ అభివృద్ధికి కలిసి పనిచేద్దాం.నేను దాదాపు 35 సార్లు ఢిల్లీ వెళ్లా. ప్రధాని సహా అనేకమంది కేంద్రమంత్రులను కలిశా. కానీ రాష్ట్రానికి కేంద్రం నుంచి చెప్పుకోదగ్గ ప్రాజెక్టులు రాలేదు. హైదరాబాద్‌కు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఏం ఇచ్చారు. ఈ విషయం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆలోచించుకోవాలి. తెలంగాణ ప్రజలు బీజేపీకి 8 మంది ఎంపీలను ఇచ్చారు. కేంద్రం నుంచి బీజేపీ నేతలు ఏం తెచ్చారో చెప్పగలరా' అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. 3 లేయర్లుగా తెలంగాణను విభజించాలనుకున్నాం. రాబోయే 100 రోజుల్లో కోర్ అర్బన్ రీజియన్‌కు సంబంధించిన ప్రణాళికలు సిద్ధమవుతాయి. కాలుష్యం కారణంగా నేడు దిల్లీలో నివసించలేని పరిస్థితి ఏర్పడింది. దేశ రాజధానిలో నివసించలేని పరిస్థితి వచ్చిందంటే పాలకులు సరైన ప్రణాళిక లేకపోవడమే కారణం. వర్షం వస్తే చెన్నై అతాలాకుతలమవుతోంది, బెంగళూరు నగరం ట్రాఫిక్‌లో చిక్కుకుంటోంది. దిల్లీ, చెన్నై, బెంగళూరు నుంచి మనం నేర్చుకోవాలి. హైదరాబాద్‌లో కాలుష్యం తగ్గించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాం. డీజిల్ బస్సులను నగరానికి అవతలకు పంపించే చర్యలు చేపట్టాం. నగరంలో 3వేల ఎలక్ట్రిక్ బస్సులు మాత్రమే తిరిగేలా చూస్తాం. ఎలక్ట్రిక్ కార్లు, ఆటోలు కొంటున్న వారికి పన్ను లేకుండా చేస్తున్నాం. నాలాలు కబ్జాలకు గురవడం వల్లే నగరంలో ముంపు తీవ్రత పెరిగింది. చెరువుల్లో అక్రమ నిర్మాణాలను మాత్రమే హైడ్రా కూల్చి వేసింది. వరద నీళ్లు వెళ్లేందుకు చెరువుల్లేకుండా కొందరు కబ్జాలు చేశారు. బతుకమ్మకుంటను భారాస నాయకులు ఆక్రమించుకుంటే.. కబ్జా నుంచి విడిపించాం. హైదరాబాద్‌పై ఒత్తిడి పెరుగుతున్నందునే 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీని చేపట్టాం. 2029లో నియోజకవర్గాల పునర్విభజన జరగబోతోంది. శేరిలింగంపల్లి నియోజకవర్గం నాలుగు నియోజకవర్గాలుగా మారబోతోంది. అందరికీ అభివృద్ధిలో భాగస్వాములయ్యే అవకాశం వస్తుంది' అని సీఎం అన్నారు. కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, మేయర్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ తదితరులు పాల్గొన్నారు.




## పీవీ నరసింహారావు బహుభాషా కోవిదుడు

మొదటిపేజీ తరువాయి..

అందించారని కొనియాడారు. దేశాన్ని ప్రగతిపథంలో నడిపించడంలో పీవీ పాత్ర ఎనలేనిదన్నారు. సీఎంతో పాటు ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేంద్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి.. పీవీకి నివాళులు అర్పించారు. మాజీ ప్రధాని పీవీ నరసింహ రావు జయంతి సందర్భంగా పీవీ ఘాట్‌లో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ప్రధానిగా, ముఖ్యమంత్రిగా పీవీ దేశంలో రాష్ట్రంలో అనేక సంస్కరణలు తెచ్చారన్నారు. ఆర్థిక సంస్కరణల తో భారత దేశాన్ని ప్రపంచంలో బలమైన ఆర్థిక శక్తిగా నిలబెట్టారని గుర్తుచేశారు. భూ సంస్కరణలతో సమాజంలో సమానత్వానికి కృషి చేశారని తెలిపారు. భూ సంస్కరణలో భాగంగా కాంగ్రెస్ ఇప్పటి వరకు 24 లక్షల ఎకరాలకు పైగా భూమిని పేదలకు పంచిందన్నారు. తెలంగాణలో గత పదేళ్లు పాలించిన ప్రభుత్వం ధరణి తెచ్చి పేదలను ఇబ్బంది పెట్టిందని విమర్శించారు. పేదల హక్కులను కాపాడడానికి భూభారతి చట్టాన్ని తెచ్చామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. విద్యారంగం బలోపేతం పీవీతోనే సాధ్యమైందన్నారు. దేశ ఆర్థిక రంగంలో ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఆయన అనేక సంస్కరణలు తెచ్చారని వివరించారు. కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ, సీనియర్ నేత వి.హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు. మాజీ ప్రధాని పీవీ నరసింహ రావు జయంతి సందర్భంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందిస్తూ నివాళులు అర్పించారు. సంస్కరణశీలి, బహుభాషా కోవిదుడు, కవి, ఆర్థికవేత్త, రాజనీతిజ్ఞుడు, నిత్య విద్యార్థి... ఇలా భారతరత్న పీవీ నరసింహారావు గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే అని అన్నారు. భారత ప్రధానిగా ఆర్థిక సంస్కరణలను తెచ్చి దేశాన్ని భారీ సంక్షోభం నుంచి గ్టటెక్కించిన మహా మేధావి పీవీ అని కొనియాడారు. తన సొంత భూమిని ప్రభుత్వానికి అప్పగించి దేశంలో కీలకమైన భూసంస్కరణలను ప్రారంభించిన మహనీయుడు పీవీ అని అన్నారు. గురుకుల విద్యాలయాలకు అంకురార్పణ చేసి విద్యారంగానికి ఎనలేని సేవలు చేసిన పీవీ నరసింహారావు శత జయంతి ఉత్సవాలను కేసీఆర్ ప్రభుత్వం ఎంతో ఘనంగా నిర్వహించిందని గుర్తు చేసుకున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం వెటర్నరీ యూనివర్సిటీకి పీవీ పేరు పెట్టిందని.. నెక్లెస్ రోడ్‌కు పీవీ మార్గ్ అని పేరు పెట్టడమే కాకుండా.. పీవీ ఎత్తయిన విగ్రహాన్ని ఏర్పాటు చేసిందని తెలిపారు. పీవీ నరసింహారావుకు భారతరత్న ఇవ్వాలని కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రానికి తీర్మానం పంపిందన్నారు. పీవీ తనయ సురభి వాణీదేవికి ఎమ్మెల్సీ పదవి ఇచ్చి గౌరవించిందని చెప్పుకొచ్చారు. నవ భారత నిర్మాత పీవీ మన తెలంగాణ గడ్డపై పుట్టడం మనందరికీ గర్వకారణమన్నారు. పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అని కేటీఆర్ ట్వీట్ చేశారు. పీవీ మన తెలంగాణ ఠీవి.. భారతదేశ ఆణిముత్యం..' అని బీఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖర్‌రావు అభివర్ణించారు. పీవీ స్ఫూర్తితో



ప్రజా సంక్షేమ పాలన కొనసాగించడమే వారికి మనం అర్పించే నివాళి అని పేర్కొన్నారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ఆయన దేశాభ్యున్నతికి చేసిన కృషిని కేసీఆర్ స్మరించుకున్నారు. తెలంగాణ బిడ్డగా, పాలనాదక్షుడిగా, భారత ప్రధానిగా.. క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థను గాడినపెట్టి, జాతి ఔన్నత్యాన్ని నిలబెట్టిన గొప్ప వ్యక్తి పీవీ అని ప్రశంసించారు. బహు భాషా కోవిదుడుగా, సాహితీవేత్తగా, రాజకీయ దురంధరుడుగా, దేశ ఆర్థిక సంస్కరణల పితామహుడిగా ప్రసిద్ధిగాంచిన తీరు అజరామరమని పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా కొద్దికాలమే పనిచేసినా ఆయన తెచ్చిన పాలనా సంస్కరణలు ఆదర్శమని కొనియాడారు. వారి కీర్తిని విశ్వవ్యాప్తం చేయాలనే తెలంగాణ ప్రజల ఆకాంక్షలను పరిగణనలోకి తీసుకొని 'పీవీని తెలంగాణ ఠీవిగా' ప్రపంచానికి చాటిన ఘనత బీఆర్ఎస్ సర్కారుకే దక్కిందని తెలిపారు. పీవీ శతజయంత్యుత్సవాలను ఘనంగా జరుపుకోవడమే కా కుండా, భవిష్యత్తు తరాలు ఆయన కృషిని గుర్తుంచుకొని స్ఫూర్తి పొందేవిధంగా నెక్లెస్ రోడ్డుకు పీవీ మార్గ్‌గా నామకరణం చేశామని గుర్తుచేశారు. పీవీ 16 అడుగుల కాంస్య విగ్రహాన్ని నెలకొల్పామని, పీవీ జయంతి, వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించామని పేర్కొన్నారు. ఆయన వారసత్వం కొనసాగింపుగా కూతురు సురభి వాణీదేవికి ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చామని గుర్తుచేశారు. పీవీకి భారతరత్న పురస్కారం ఇవ్వాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రంపై ఒత్తిడి తెచ్చామని తెలిపారు. పీవీ కృషికి గుర్తింపుగా వంగర, లక్నెపల్లిని పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దడంతోపాటు వరంగల్, కరీంనగర్, వంగర, ఢిల్లీలోని తెలంగాణభవన్‌లో పీవీ కాంస్య విగ్రహాల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని వివరించారు. పీవీ గొప్పదనాన్ని స్మరించుకోవడం అంటే తెలంగాణ బిడ్డలు తమ గొప్పదనాన్ని గుర్తుచేసుకోవడమేనని కేసీఆర్ పేర్కొన్నారు.

## సారథి ఎవరో?

మొదటిపేజీ తరువాయి..

ఎన్నికల అబ్జర్వర్‌గా ఉంటారని చెప్పారు.అలాగే తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక కోసం ఆదివారం నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. సోమవారం నామినేషన్లు స్వీకరిస్తారు. జులై 1న ఎన్నికలు నిర్వహిస్తారు. ఈ మేరకు బీజేపీ పార్టీ ప్రకటన విడుదల చేసింది. ప్రస్తుతం దగ్గుబాటి పురందేశ్వరి, కిషన్ రెడ్డిలు తెలుగు రాష్ట్రాలకు అధ్యక్షులుగా ఉన్నారు. నోటిఫికేషన్‌తో భాజపా సంస్థాగత ఎన్నికల పక్రియ తుది దశకు చేరుకుంది. రెండురాష్ట్రాల్లోనూ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక కోసం ఆదివారం నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. సోమవారం నామినేషన్లు స్వీకరిస్తారు. జులై 1న ఎన్నికలు నిర్వహిస్తారు. ఈ మేరకు పార్టీ ప్రకటన విడుదల చేసింది. తెలంగాణ నుంచి పలువురు పోటీలో ఉన్నారు. డికె అరుణ, ఈటెల రాజేందర్, రఘునందన్ రావు,రామచంద్రరావులు ప్రధాన పోటీదారులగా ఉన్నారు. తెలంగాణ బీజేపీ ముఖ్యనేత, బీజేపీ జాతీయ రిటర్నింగ్ ఆఫీసర్ లక్ష్మణ్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు కూడా రాష్ట్ర పార్టీ కొత్త అధ్యక్షుడి ఎన్నికకు కౌంట్ డౌన్ మొదలైందనే ప్రచారాన్ని బలపరుస్తున్నాయి. జులై రెండో వారం నాటికి తెలంగాణ బీజేపీ అధ్యక్ష ఎన్నికల ప్రక్రియ పూర్తవుతుందన్నారు లక్ష్మణ్. ఇక అధ్యక్ష పదవి ఎవరికి దక్కొచ్చనే అంశంలోనూ ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీ నేతల విషయంలో పాత, కొత్త అనే తేడాలు ఉండబోవని అన్నారు. ఆయన మాటలతో కొత్త అధ్యక్షుడి ఎంపికపై సస్పెన్స్ మరింత పెరిగిపోయింది.తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి కోసం ఎంపీ ఈటల రాజేందర్, బండి సంజయ్, డీకే అరుణ, రఘునందన్‌రావు, ధర్మపురి అర్వింద్ సహా పలువురు నేతలు పోటీ పడుతున్నారనే టాక్ అటు బీజేపీ వర్గాలు, ఇటు పొలిటికల్ సర్కిల్స్‌లో ఎప్పటి నుంచో వినిపిస్తోంది. కొందరు ఈ పదవి రేసులో తాము లేమని చెబుతున్నా.. లోలోపల మాత్రం తమ ప్రయత్నాలు కొనసాగిస్తున్నారనే చర్చ జరుగుతోంది. దీంతో ఈ సారి అధ్యక్ష పీఠం



ఎవరికి దక్కొచ్చనే దానిపై పార్టీ శ్రేణుల్లో ఉత్కంఠ నెలకొంది. మరోవైపు తెలంగాణలో అధికారం దక్కించుకోవడానికి తీవ్రంగా కసరత్తు చేస్తున్న పార్టీ జాతీయ నాయకత్వం.. అధ్యక్షుడి ఎంపిక విషయంలోనూ అదే స్థాయిలో కసరత్తు చేస్తోందని వార్తలు వినిపిస్తున్నాయి. అయితే ఈసారి ఆ కసరత్తు క్లైమాక్స్‌కు చేరుకుంటుందా లేక మళ్లీ ఈ వ్యవహారాన్ని పెండింగ్‌లో పెడతారా ? అన్నది చూడాలి.

## ఐక్య భారత్.. అంబేద్కర్ దార్శనికత

మొదటిపేజీ తరువాయి..

రాజ్యాంగం అనే ఆలోచనను ఎప్పుడూ ఇష్టపడలేదని అన్నారు. జమ్ముకశ్మీర్‌కు ప్రత్యేక హోదాను కల్పించే ఆర్టికల్ 370ని రద్దు చేయాలనే కేంద్రం నిర్ణయాన్ని సమర్థించారు. ఒకే రాజ్యాంగం కింద ఐక్య భారత్ అనే డాక్టర్ అంబేద్కర్ దార్శనికత నుంచి సుప్రీంకోర్టు ప్రేరణ పొందిందని తెలిపారు. ఈ మేరకు మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో రాజ్యాంగ ప్రవేశిక పార్క్ ప్రారంభోత్సవంలో సీజేఐ పాల్గొని మాట్లాడారు. "ఆర్టికల్ 370ని సవాలు చేసినప్పుడు అది మా ముందుకు వచ్చింది. విచారణ జరుగుతున్నప్పుడు "ఒక దేశానికి ఒకే రాజ్యాంగం సరిపోతుంది. మనం దేశాన్ని ఐక్యంగా ఉంచాలనుకుంటే మనకు ఒకే రాజ్యాంగం అవసరం" అని డాక్టర్ అంబేద్కర్ చెప్పిన మాటలను నేను గుర్తుచేసుకున్నాను" అని ఆయన తెలిపారు.
రాజ్యాంగం సమాఖ్యవాదాన్ని అందిస్తుందని, యుద్ధ సమయాల్లో దేశం ఐక్యంగా ఉ ండకపోవచ్చని డాక్టర్ అంబేద్కర్‌ను విమర్శించారని జస్టిస్ గవాయ్ గుర్తుచేశారు. అయితే రాజ్యాంగం అన్ని సవాళ్లకు అనుగుణంగా ఉంటుందని, దేశాన్ని ఐక్యంగా ఉంచుతుందని ఆయన ప్రతిస్పందించారని సీజేఐ అన్నారు. పొరుగు దేశాల్లో పరిస్థితిని చూడండని, కానీ మన దేశం సవాళ్లను ఎదుర్కొన్నప్పుడల్లా అది ఐక్యంగానే ఉ ందని తెలిపారు.మరోవైపు కేంద్ర మంత్రి నితిన్ గవాయ్ మాట్లాడారు జస్టిస్ గవాయ్ రాజ్యాంగ ప్రవేశిక ఉద్యానవనాన్ని ప్రారంభించి, డాక్టర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం తనకు సంతోషంగా ఉందని అన్నారు. రాజ్యాంగం రూపంలో డాక్టర్ అంబేద్కర్ దేశానికి ఇచ్చిన విలువైన బహుమతి స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం అని ఆయన అన్నారు.
ప్రజాస్వామ్యానికి నాలుగు స్తంభాలు కార్యనిర్వాహక, న్యాయవ్యవస్థ, శాసనసభ, మీడియా అని రాజ్యాంగం స్పష్టంగా పేర్కొందని నితిన్ గడ్కరీ అన్నారు. భారత ప్రధాన న్యాయమూర్తిగా గవాయ్ తన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నారని ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ కొనియాడారు. రాజ్యాంగ అమృత్ మహోత్సవ్‌ను పురస్కరించుకుని రాజ్యాంగం ప్రవేశిక ప్రతి విద్యార్థికి చేరుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ప్రవేశిక విలువలను అంగీకరిస్తే, దేశంలోని 90 శాతం సమస్యలు శాశ్వతంగా పరిష్కారమవుతాయని చెప్పారు.

## ప్రధాని మోడీకి ధర్మ చక్రవర్తి పురస్కారం

మొదటిపేజీ తరువాయి..

పురస్కారానికి తాను అర్హుడినని తాను భావించడం లేదని, అయితే సాధువులు బహుకరించే వాటిని దివ్య ప్రసాదంగా స్వీకరించడం భారతీయ సంస్కృతి, ఈ క్రమంలోనే ఈ గౌరవాన్ని తాను ప్రసాదంగా తీసుకుంటున్నానని తెలిపారు. జైన సాధు మహారాజు జయంతి ఉత్సవాలను కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వశాఖ, భగవాన్ మహావీర్ అహింసా భారతి ట్రస్టు సంయుక్తంగా నిర్వహించాయి.

## భారీగా డీఎస్పీల బదిలీలు..

మొదటిపేజీ తరువాయి..

కోసం ఈ బదిలీలు చేపట్టారు. బదిలీల్లో భాగంగా పలువురు అధికారులకు కీలక పోస్టింగులు కేటాయించారు. బదిలీ అయిన వారిలో వై. నాగేశ్వరరావును సైబరాబాద్ సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సీసీఎస్) ఏసీపీగా నియమించారు. అదేవిధంగా, ఆకుల చంద్రశేఖర్‌కు మహేశ్వరం ట్రాఫిక్ ఏసీపీగా, సంపత్‌కుమార్‌కు రాచకొండ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏసీపీగా బాధ్యతలు అప్పగించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాలు, కమిషనరేట్ల పరిధిలో పనిచేస్తున్న డీఎస్పీలకు స్థానచలనం కల్పిస్తూ ఈ ఉత్తర్వులు వెలువడ్డాయి.

## లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఆపరేటర్

సూర్యాపేట,జూన్28(సాక్ష్యం): హుజూర్‌నగర్ తహశీల్దార్ కార్యాలయంలో ఎసిబి అధికారులు శనివారం దాడులు చేశారు. ఈ దాడుల్లో భూ భారతి ఆపరేటర్ ఒక రైతు నుంచి రూ.12 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడు. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని కరక్కాయలగూడెం గ్రామానికి చెందిన తోట రాంబాబు అనే రైతుకు 12 ఎకరాల వారసత్వంగా వచ్చే గుర్తింపు ప్రొసీడింగ్ ఆర్డర్ కాపీ ఇవ్వడానికి కంప్యూటర్, భూ భారతి డేటా ఎంట్రీ ఆపరేటర్ కర్నాటి విజేతారెడ్డి రూ.20 వేలు లంచంగా డిమాండ్ చేశాడు. ఈ ఒప్పందంలో భాగంగా బాధితుడు శనివారం రూ.12 వేలు ఇస్తుండగా నల్లగొండ ఎసిబి డిఎస్పి జగదీశ్ చందర్ ఆధ్వర్యంలో అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. కెమికల్ పరీక్షల అనంతరం నగదును స్వాధీనం చేసుకున్నారు. అవినీతికి పాల్పడ్డ డేటా ఎంట్రీ ఆపరేటర్‌ను అదుపులోకి తీసుకొని హైదరాబాద్‌లోని నాంపల్లి ఫస్ట్‌క్లాస్ ఎసిబి స్పెషల్ జడ్జి ఎదుట హాజరుపరచనున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు.

# వైద్యారోగ్య శాఖ పోస్టులకు ఆర్థికశాఖ ఆమోదం

మొదటిపేజీ తరువాయి..

వర్గాల సమాచారం. రాష్ట్రంలో వైద్య ఆరోగ్యశాఖ చాన్నాళ్ల తర్వాత భారీ ఉద్యోగ నోటిఫఇకేషన్ జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని మెడికల్ కళాశాలల్లో 607 అసిస్టెంట్ ప్రొఫెసర్ ఖాళీలను ఈ నియామకం కింద భర్తీ చేయనున్నారు. దరఖాస్తు చేసుకునే వారి వయసు 46 ఏళ్ల లోపు ఉండాలి. సంబంధిత విభాగంలో అర్హత కలిగిన అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ ఓపెన్ చేసి పూర్తి వివరాలను తెలుసుకోవచ్చు. దరఖాస్తుల స్వీకరణ పక్రియ జూలై 10వ తేదీ నుంచి ఆరంభమవుతుంది. జూలై 17 సాయంత్రం 5 గంటలలోపు అర్హులైన అభ్యర్థులు అధికారిక వెబ్ సైట్ - లో అప్లై చేసుకోవాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ ద్వారా మాత్రమే దరఖాస్తులు స్వీకరిస్తారని గుర్తుంచుకోవాలి. దరఖాస్తు ఫీజు రూ.500 లు కాగా ప్రాసెసింగ్ ఫీజు రూ.200 చెల్లించాల్సి ఉంటుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్, దివ్యాంగ అభ్యర్థులు ప్రాసెసింగ్ ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు. జూలై 18-జూలై 19 వరకూ అప్లికేషన్ ఎడిట్ ఆప్షన్ ద్వారా వివరాలు సరిచేసుకునే వెసులుబాటు ఉంటుంది. ఈ పోస్టుకు ఎంపికైన వారికి నెల జీతం రూ.68,900-రూ.2,05,500 మధ్య ఉంటుంది. నోటిఫికేషన్ ద్వారా పూర్తి వివరాలను తెలుసుకోవచ్చు.డెంటల్ అసిస్టెంట్ సర్జన్, స్పీచ్ పాథాజిస్ట్ పోస్టులను భర్తీ చేయడానికి మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు వేర్వేరుగా రెండు ప్రకటనలను జూన్ 26న విడుదల చేసిన సంగతి తెలిసిందే. 48 డెంటల్ అసిస్టెంట్ సర్జన్, 4 స్పీచ్ పాథాలజిస్ట్ పోస్టుల నియామకాలకు చేపట్టేందుకు నోటిఫికేషన్ విడుదల చేసింది. స్పీచ్ పాథాలజిస్టు పోస్టులకు జులై 12 నుంచి 26 వరకు దరఖాస్తు చేసుకోవాలని మెడికల్ బోర్డు సూచించింది. డెంటల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులకు జులై 14 నుంచి 25 వరకు ఆన్‌లైన్‌లో ద్వారా అప్లై చేసుకోవచ్చని పేర్కొంది. మరింత సమాచారం కోసం బోర్డ్ వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవాలని వెల్లడించింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖలో 8వేలకు పైగా ఖాళీలను భర్తీ చేసినట్టు వైద్య ఆ శాఖ వివరించింది. ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మాసిస్ట్ వంటి మరో 6 వేల పోస్టుల భర్తీకి సంబంధించిన ప్రక్రియ కొనసాగుతోందని పేర్కొంది. ఇది ఇలా జరుగుతుండగానే మెడికల్ కాలేజీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు తెలిపింది.

# మహాటీవీ ఛానల్‌పై దుండగుల దాడి

మొదటిపేజీ తరువాయి..

బిల్డింగ్ అద్దాలు, కార్ల అద్దాలు పగులగొట్టారు. కర్రలతో ఆఫీస్ లోకి చొరబడేందుకు ప్రయత్నించారు. దీనిపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఘటనపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ తీవ్రంగా ఖండించారు. పీ సీఎం చంద్రబాబు ఈ ఘటనపై సోషల్ మీడియా ప్లాట్ ఫాం ఎక్స్‌లో స్పందించారు. ' హైదరాబాద్ మహా టీవీ హెడ్ ఆఫీసుపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను. ప్రజావాణి వినిపించే మీడియాపై దాడి ప్రజాస్వామ్యంపై దాడిగానే పరిగణించాలి. మహా టీవీపై దాడి చేసినవారిపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కథనాలు,ప్రసారాల పట్ల అభ్యంతరాలు ఉంటే, తెలియజేయవచ్చు. వివరణ కోరవచ్చు, ఖండన అడగవచ్చు. ఇటువంటి దాడులు క్షమార్హం కాదు. మహా యాజమాన్యానికి సంఘీభావం తెలుపుతున్నాను.' అని చంద్రబాబు అన్నారు. మంత్రి నారా లోకేష్ కూడా మహాన్యూస్ పై దాడిని ఖండించారు. 'తెలుగు రాష్టాల్లో ప్రముఖ మీడియా ఛానల్ మహా న్యూస్ ప్రధాన కార్యాలయంపై జరిగిన దాడిని ఖండిస్తున్నాను. హైదరాబాద్ లోని ఛానల్ కార్యాలయంపై దుండగులు దాడి చేసి విధ్వంసం సృష్టించడం దారుణం. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులకు చోటు లేదు. బెదిరింపులు, దాడులతో మీడియాను కట్టడి చేయాలనే ఆలోచన మంచిది కాదు. ప్రజలు, సమాజం దీన్ని ఆమోదించరు. మహా న్యూస్ యాజమాన్యానికి, సిబ్బందికి, జర్నలిస్టులకు సంఘీభావం తెలుపుతున్నానని లోకేష్ అన్నారు. ప్రజాస్వామ్యంలో భౌతిక దాడులకు ఆస్కారం లేదని మాజీమంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. అదే క్రమంలో.. అబద్దాలకు, అసందర్భ ప్రేలాపనలకు, మీడియా ముసుగులో చేసే రాజకీయాలకు కూడా అస్సలు తావు ఉండకూడదని వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లోని ఓ న్యూస్ ఛానెల్ ప్రధాన కార్యాలయంపై దాడి ఘటన నేపథ్యంలో కేటీఆర్ స్పందించి ఈ మేరకు ప్రకటన చేశారు.' కానీ, నేటి రాజకీయాల్లో అన్నీ మెయిన్ స్ట్రీమ్‌కి తీసుకొచ్చారు. భారాస సోదరులు సంయమనం పాటించాలి. న్యాయ పక్రియను నమ్ముకుందాం. మీ బాధను అర్థం చేసుకోగలను. పార్టీ, నాపై మీకు ఉన్న ప్రేమను గౌరవిస్తాను. ఈ బురదజల్లే ప్రయత్నంపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాం' అని కేటీఆర్ తెలిపారు. ఈ ఘటనపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించారు. మీడియాపై దాడి హేయమైన చర్య అని అన్నారు. మీడియాపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని చెప్పారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులు సమర్థనీయం కాదని తెలిపారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి ఓ ప్రకటన విడుదల చేశారు. మహాన్యూస్ కార్యాలయంపై దాడి హేయమైన చర్య అని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ (ఓజీరఙబఠ ఐబీపజీస ఉనీబీట) అన్నారు. ఈ దాడిని తీవ్రంగా ఖండించారు. పత్రికా విలువలు, ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధంగా ఇలాంటి దాడులు జరగడం దురదృష్టకరమని చెప్పారు. మీడియా ప్రసారాలు, కథనాలపై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే, వాటిని తెలియజేసేందుకు చట్టపరమైన మార్గాలు ఉన్నాయని అన్నారు మహేష్ కుమార్ గౌడ్. మీడియా కార్యాలయాలపై దాడులు చేయడం సహించరానిదని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో వాస్తవాలను ప్రజలకి వివరిస్తున్న మహాన్యూస్‌పై దాడి చేయడం అప్రజాస్వామికమని అన్నారు. మహాన్యూస్ ఛానల్‌పై జరిగిన ఈ దాడిని ప్రజాస్వామ్యవాద వాదులు అందరూ ఖండించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ దాడికి పాల్పడిన వ్యక్తులపై ప్రభుత్వం చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని మహేష్ కుమార్ గౌడ్ కోరారు.

# శుభాంశు శుక్లాతో ప్రధాని మోడీ సంభాషణ

## రోదసీ యాత్ర నవశకానికి నాంది అని వెల్లడి

న్యూఢిల్లీ,జూన్28(సాక్ష్యం): శుభాంశు శుక్లా అంతరిక్ష ప్రయాణాన్ని.. భారత మానవసహిత యాత్ర 'గగన్‌యాన్'కు తొలి అడుగుగా ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. శుక్లా చరిత్రాత్మక యాత్ర కేవలం రోదసికే పరిమితం కాలేదని, వికసిత్ భారత్ వైపు సాగుతున్న ప్రయాణానికి కొత్త ఉత్తేజాన్ని ఇస్తుందన్నారు. 'అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం లో అడుగుపెట్టిన తొలి భారతీయుడిగా చరిత్ర సృష్టించిన గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లాతో ప్రధాని మోదీ శనివారం వీడియో కాన్ఫరెన్స్ మాధ్యమంలో మాట్లాడారు. ఈ సందర్భంగా 'భారత్ మాతా కీ జై' నినాదాలతో 'ఐఎస్ఎస్' మార్మోగింది. 'మిషన్‌లో భాగంగా మీరు ప్రస్తుతం భారత్‌కు చాలా దూరంగా ఉన్నప్పటికీ.. దేశవాసుల హృదయానికి దగ్గరగా ఉన్నారు. మీ రోదసి ప్రయాణం నవ శకానికి నాంది. అంతరిక్షాన్ని అన్వేషించాలనే విద్యార్థుల సంకల్పాన్ని ఇది మరింత బలోపేతం చేస్తుంది' అని శుభాంశును ఉద్దేశించి ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. ఈ క్రమంలోనే శుభాంశు స్పందిస్తూ.. ఇదంతా తానొక్కడి ఘనత కాదని, యావత్ దేశం సమష్టి విజయమని చెప్పారు. 'భారత్‌కు ప్రాతినిధ్యం వహించడం గర్వంగా ఉంది. ఇక్కడినుంచి మొదటిసారి మన దేశాన్ని చూసినప్పుడు.. అది మ్యాప్‌లో కంటే చాలా పెద్దదిగా, గొప్పగా కనిపించింది. ఈ భూమి అంతా మన నివాసంగా, మనమంతా దాని సభ్యులుగా అనిపిస్తోంది. సరిహద్దులు, విభజన రేఖలు లేని ఏకత్వ భావన కలుగుతోంది' అని అన్నారు. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా ఫాల్కన్-9 రాకెట్ ద్వారా భారత్‌కు చెందిన శుభాంశు శుక్లా సహా పెగ్గీ విట్సన్ (అమెరికా), స్లావోస్జ్ ఉజ్నాన్స్‌కీ -విస్నీవ్స్కీ (పోలండ్), టిబర్ కపు (హంగరీ)లు అంతరిక్షంలోకి వెళ్లారు. భారత కాలమానం ప్రకారం బుధవారం మధ్యాహ్నం 12.01 గంటలకు అమెరికాలోని కెనడీ అంతరిక్ష కేంద్రం నుంచి బయలుదేరిన వీరి వ్యోమనౌక.. గురువారం సాయంత్రం 'ఐఎస్ఎస్'కు చేరుకుంది. డాకింగ్ అనంతరం వీరంతా అందులోకి ప్రవేశించారు. ఈ మిషన్‌లో భాగంగా 14 రోజులపాటు అక్కడే గడపనున్నారు.

# నేడు పసుపుబోర్డు కార్యాలయ ప్రారంభం




మొదటిపేజీ తరువాయి..

బయలుదేరి మధ్యాహ్నం 1 గంటకు బేగంపేట విమానశ్రయానికి చేరుకోనున్నారు. మధ్యాహ్నం 1.45 గంటలకు బేగంపేట్ నుంచి ప్రత్యేక హెలికాప్టర్ లో నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయలోని హెలిప్యాడ్ వద్దకు చేరుకోనున్నారు. అక్కడి నుంచి వినాయక్ నగర్ లో జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్నీ ప్రారంభించడానికి వెళ్లనున్నారు. ఇక, మధ్యాహ్నం 2 గంటలకు జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రారంభించ నున్నారు. 2 నుంచి 2.30 వరకు జాతీయ పసుపు బోర్డు కార్యాలయంలోనే ఉండనున్నారు. మధ్యాహ్నం 2.35 గంటలకు నిజామాబాద్ లోని కంటేశ్వర్ క్రాస్ రోడ్ లో ఏర్పాటు చేసిన డి శ్రీనివాస్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. 2. 45 నుంచి 4 గంటల వరకు పాలిటెక్నిక్ గ్రౌండ్ లో జరిగే కిసాన్ మహా బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించనున్నారు. సాయంత్రం 5 గంటలకు బేగంపేట ఎయిర్ పోర్టుకు చేరుకుని ఢిల్లీకి తిరుగు ప్రయాణం అవుతారు. ఈ సందర్భంగా అర్వింద్ మాట్లాడుతూ బిజెపి అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలోని కేంద్రం ప్రభుత్వం దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తుందని అర్వింద్ అన్నారు. పసుపుబోర్డుకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ఘనత బిజెపిదన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం పసుపు బోర్డును సాధించుకున్నామని అన్నారు. ఈనెల 29వ తేదీన నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభించడానికి కేంద్ర మంత్రి అమిత్‌షా వస్తున్నారని చెప్పారు. రైతు సభకు అధిక సంఖ్యలో తరలిరావాలన్నారు. దీంతో పసుపురైతులకు గిట్టుబాటు ధరలు దక్కడంతో పాటు, అంతర్జాతీయంగా ఎగుమతులకు అవకాశం పెరుగుతుందని అన్నారు. మోడీ 11 ఏళ్లలో కోట్లాది మంది పేదలకు ఇళ్లు కట్టించారని, వారికి నల్లా కనెక్షన్లు ఇప్పించారని ఎంపీ అన్నారు. అంతర్జాల సౌకర్యాన్ని విస్తరించారని, మారుమూల గ్రామాలకు విద్యుత్తు సౌకర్యం కల్పించారని, దేశంలో 60 కోట్ల మందికి ఆయుష్మాన్ భారత్ సౌకర్యం అందిస్తుందని, 50 కోట్ల మందికి జన్‌ధన్ బ్యాంకు ఖాతాలు ఇచ్చారని చెప్పారు. కొత్తగా 88 ఎయిర్‌పోర్టులు ఏర్పాటు చేశారని అన్నారు.

# జాబ్ క్యాలెండర్ ఎందుకు అమలు చేయరు?

మొదటిపేజీ తరువాయి..

అనంతరం మీడియాతో హరీష్‌రావు మాట్లాడారు. నిరుద్యోగుల ఛలో సచివాలయం సమ్మెకి సీపీఎం పార్టీ మద్దతు ఇచ్చినట్లు నిరుద్యోగులు చెప్పారని పేర్కొన్నారు హరీష్‌రావు. బీఆర్ఎస్ హయాంలో 95 శాతం ఉద్యోగాలు తెలంగాణ బిడ్డలకే దక్కేలా మాజీ సీఎం కేసీఆర్ చొరవ తీసుకున్నారని హరీష్‌రావు గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తామన్న జాబ్ క్యాలెండర్‌లో ఒక్క నోటిఫికేషన్ కూడా విడుదల చేయడం లేదని.. నిరుద్యోగులు ఆందోళనలో ఉన్నారని చెప్పుకొచ్చారు. ఇది జాబ్ క్యాలెండర్ కాదు.. జాబ్ లెస్ క్యాలెండర్. ఇది దగా క్యాలెండర్ అని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఏడాదికి లక్ష ఉద్యోగాలు ఇస్తామని కాంగ్రెస్ నిరుద్యోగులకు హామీ ఇచ్చిందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 12 వేల ఉద్యోగాలకు మించి ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. ఎన్నికల సమయంలో ఇందిరమ్మ మనమరాలుగా మాట ఇస్తున్నానని ప్రియాంకాగాంధీ యూత్ డిక్లరేషన్ ఇచ్చారని హరీష్‌రావు గుర్తుచేశారు. యూత్ డిక్లరేషన్‌లో చెప్పిన ఐదు అంశాలను కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క హామీ ఎందుకు నెరవేర్చలేదని హరీష్‌రావు ప్రశ్నించారు. స్కూటీ అంటే తనకు ఇష్టమని చెప్పిన ప్రియాంకాగాంధీ,



మహిళ స్టూడెంట్స్‌కి ఇస్తామన్న స్కూటీ ఎందుకు ఇవ్వడం లేదో సమాధానం చెప్పాలని నిలదీశారు. నిరుద్యోగ భృతి ఇస్తామని ప్రియాంక గాంధీ చెప్పారని.. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 20 నెలలవుతున్న నిరుద్యోగ భృతి ఇవ్వడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. యూత్ డిక్లరేషన్‌లో ఐదు హామీలు ఇచ్చిన ప్రియాంకాగాంధీ, అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క హామీ ఎందుకు నెరవేర్చడం లేదని ప్రశ్నించారు యూత్ డిక్లరేషన్ అమలు చేయనందుకు సీఎం రేవంత్‌రెడ్డిపైన ప్రియాంకాగాంధీ ఎందుకు మొట్టికాయలు వేయడం లేదని హరీష్‌రావు నిలదీశారు. ఎన్నికల సమయంలో తెలంగాణకు వచ్చిన గాంధీ కుటుంబం నిరుద్యోగ యువతి, యువకులకు హామీలు ఇచ్చి దారుణంగా మోసం చేశారని ధ్వజమెత్తారు. నిరుద్యోగుల పక్షాన మాట్లాడిన ప్రొఫెసర్ కోదండరాం, ఆకూనురి మురళీ, రియాజ్, ఆఖరికి ప్రియాంక గాంధీకి కూడా ఉద్యోగాలు వచ్చాయని ఎద్దేవా చేశారు. తెలంగాణ రక్తంలోనే ప్రశ్నించే తత్వం ఉంటుందని స్పష్టం చేశారు. నిరుద్యోగులు వారి సమస్యలపై పోరాడాలని.. వారి న్యాయబద్ధమైన పోరాటానికి తాము సంపూర్ణ మద్దతు ఇస్తామని మాటిచ్చారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని రేవంత్ ప్రభుత్వాన్ని హరీష్‌రావు డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీల సాధనకు భారాస అండగా ఉంటుందని తెలిపారు. అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. భారాస పాలనలో 1.62 లక్షల ఉద్యోగాలు ఇచ్చినట్లు చెప్పారు. కాంగ్రెస్ హయాంలో జాబ్ క్యాలెండర్ ప్రకారం నోటిఫికేషన్లు వస్తాయని యువత ఎన్నో ఆశలు పెట్టుకుందని.. కానీ ఒక్క నోటిఫికేషన్ ఇవ్వలేదని దుయ్యబట్టారు. 'దగా క్యాలెండర్‌తో నిరుద్యోగ యువతను మోసం చేశారు. నోటిఫికేషన్లు వద్దని యువత ధర్నాలు చేస్తున్నారని రేవంత్‌రెడ్డి దుష్ప్రచారం చేస్తున్నారు. ప్రియాంక గాంధీ యూత్ డిక్లరేషన్ ప్రకటించారు.. 2 లక్షల ఉద్యోగాలు ఇచ్చేవరకు కాంగ్రెస్ ప్రభుత్వం వెంట పడతాం. కమీషన్లు రావని రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయడం లేదా?' అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

# ఘనంగా పీవీ నరసింహారావు జయంతి వేడుక

మిర్యాలగూడ డివిజన్ జూన్ 28 (సాక్ష్యం న్యూస్) భారతదేశం ఈరోజు వెలిగిపోతుంది అంటే అందుకు కారణం పీవీ నరసింహారావు అని పలువురు వక్తలు కొని యాడారు. ఈరోజు స్థానిక



సబ్ జైలు రోడ్డు లోని శ్రీ వినాయక స్వామి దేవాలయంలో జరిగిన పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు. సభాధ్యక్షులు పులి కృష్ణమూర్తి మాట్లాడుతూ దేశం అభివృద్ధికి పీవీ నరసింహారావు తెచ్చిన సంస్కరణలు మూలమని అన్నారు. తడకమళ్ళ రామచంద్రరావు మాట్లాడుతూ బహు భాషా కోవిదుడు మైనార్టీ ప్రభుత్వము పూర్తిగా నడిపిన పివి అని తెలిపారు.కొప్పోలు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈరోజు టీవీలు, రేడియోలు సెల్ ఫోన్లు ఆధునిక యుగం వచ్చిందంటే అందుకు కారణం పీవీ నరసింహారావు అని కొనియాడారు .అడ్వకేట్ గూడూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రపంచ నలుమూలల తెలియజేసిన వ్యక్తి పి వి అని అన్నారు బోయినపల్లి వెంకటరమణారావు మాట్లాడుతూ పలు సంస్కరణలకు మూలపురుషుడు పీవీ నరసింహారావు అని పేర్కొన్నారు. చెన్నూరు రంగారావు మాట్లాడుతూ టీవీతో తనకు కుటుంబ అనుబంధం ఉన్నదని పేర్కొన్నారు. ఆయన రాసిన సహస్రపాని ,వెయ్యి పడగల నవలలు ప్రపంచానికి ఆదర్శప్రాయంగా నిలుస్తాయని పేర్కొన్నారు.

పివి నరసింహారావు కు కవులన్న, కళాకారులన్న విపరీతమైన గౌరవం అని హుజూర్నగర్ నియోజకవర్గంలో కే.ఎల్ రావు రచించిన పద్య నాటక పోటీలను ప్రత్యక్షంగా వీక్షించిన వ్యక్తిని చెప్పారు. బ్రాహ్మణ సంఘం మహిళా నాయకురాలు సుజిత మాట్లాడుతూ దేశానికి పలు సంస్కరణలు ప్రవేశపెట్టిన మహా వ్యక్తిని చెప్పారు. ప్రజాలహరి అసోసియేట్ ఎడిటర్ చిట్యాల వెంకటరమణ మాట్లాడుతూ ఒక గొప్ప దార్శనికుడు మహానేత పివి అని తెలిపారు. మామిడాల రామ్మోహన్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలు పివి భూభాషా ప్రజ్ఞను గుర్తించి కీర్తిస్తున్నాయని చెప్పారు. ప్రజాలహరి ఎడిటర్ చిట్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ భారతదేశం ప్రపంచంలో సూపర్ పవర్ దేశంగా ఉన్నదంటే అందుకు పివి నరసింహారవే కారణమని చెప్పారు. భారతదేశంలో ప్రైవేటు ప్రపంచీకరణ బీజం వేసిన మహా వ్యక్తి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మధురాంతకం సుధాకర్ శర్మ, తంగిరాల నాగేంద్ర శర్మ, చెన్నూరు రవికుమార్, పులిజాల వాసుదేవరావు, నాగులపాటి ప్రభాకర్, నాగులపాటి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇరిగేషన్ శాఖను భ్రష్టు పట్టించిన కేసీఆర్

గద్వాల,జూన్28(సాక్ష్యం): పదేళ్ల కేసీఆర్ పాలనలో ఇరిగేషన్ శాఖని భ్రష్టు పట్టించారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లపాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రాజెక్టలకు మాజీ సీఎం కేసీఆర్ మెయింటనెన్స్ చేయలేదని మండిపడ్డారు.శనివారం జూరాల ప్రాజెక్ట్‌ని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వాకిటి శ్రీహరి, కాంగ్రెస్ నేతలు సందర్శించారు. ప్రాజెక్ట్ క్రస్ట్ గేట్లను, 4,8 గేట్స్ ఐరన్ రోప్‌లను పరిశీలించారు. అనంతరం మీడియాతో మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో కమిషన్లకు కక్కుర్తి పడ్డారని ఆరోపించారు. భారీ వాహనాలను జూరాలపై నడపటం సేఫ్టీ కాదని ఆనాడే అధికారులు నిర్ధారించారని... కానీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. జూరాల డ్యామ్‌కు అనుసంధానంగా మరో బ్రిడ్జికి రూ. 100 కోట్లు ఇప్పుడే మంజూరు చేస్తున్నామని ప్రకటించారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. భారీ వాహనాల వల్ల జూరాల ప్రాజెక్ట్‌కు ప్రమాదం ఉందని తెలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తరపున రూ. 100 కోట్లు మరో బ్రిడ్జి నిర్మాణానికి మంజూరు చేస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. పదేళ్ల పాటు కేసీఆర్ ప్రభుత్వం అధికారంలో ఉండి ప్రాజెక్ట్‌లను పట్టించుకోకపోవడంతోనే దెబ్బతింటున్నాయని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వంలో పూడికతీత పనులు కూడా చేపట్టలేదని ధ్వజమెత్తారు. జూరాల ప్రాజెక్ట్ పూడికతీత పనులు వెంటనే చేపడతామని స్పష్టం చేశారు. రూ.300 కోట్లతో రెండవ గ్యాంటి క్రెన్ మంజూరు చేస్తున్నామని తెలిపారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.నీటిని ర్యాలంపాడు రిజర్వాయర్‌లో నింపేలా పనులు చేపడుతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. మల్లమ్మకుంట రిజర్వాయర్ పనులను కూడా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. 90శాతం పూర్తయినా నె÷-టటెంపాడు పనులను కూడా కేసీఆర్ ప్రభుత్వం పూర్తి చేయలేకపోయిందని దుయ్యబట్టారు. తమ ప్రభుత్వంలో నె÷-టటెంపాడుకి రూ.2,753 కోట్లు మంజూరు చేశామని గుర్తుచేశారు. డిసెంబర్ నాటికి వందశాతం పనులు చేసి నె÷-టటెంపాడు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. మక్తల్‌లో పెండింగ్‌లో ఉన్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని అన్నారు. ఇరిగేషన్ శాఖలో 1100 మంది ఇంజనీర్లను నియమించామని ప్రకటించారు. ప్రతిపక్షాలు సాగు, నీటి ప్రాజెక్ట్‌లపై తప్పుడు ప్రచారాలు చేయొద్దని హితవు పలికారు. ఇరిగేషన్ శాఖ అభివృద్ధికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. వర్షాలు ముందుగా రావడంతో జూరాల ప్రాజెక్ట్ పనులు పూర్తి కాలేదని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని మండిపడ్డారు. జూరాల ప్రాజెక్ట్‌పై ప్రతిపక్షాల నేతలు ప్రజలను భయాందోళనకు గురి చేశారని చెప్పారు. కాళేశ్వరం కుంగిపోతే ఏమికాదని మాట్లాడిన బీఆర్ఎస్ నేతలు, ఇప్పుడు జూరాలపై అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారని ్ర÷ర్ అయ్యారు.

# కొందరు నా వ్యాఖ్యలతో నొచ్చుకున్నారు

మొదటిపేజీ తరువాయి..

తీసుకున్నారు. వాటిని పట్టించుకోవద్దని కాంగ్రెస్ నేత కొండా మురళి ప్రకటించారు. ఈ మేరకు కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ ముందు హాజరయ్యారు. కాంగ్రెస్ నేత కొండా మురళి వ్యాఖ్యలపై ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు ఇటీవల పార్టీ అధిష్ఠానానికి ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆయన శనివారం గాంధీభవన్‌లో పీసీసీ క్రమశిక్షణ కమిటీ ముందు హాజరయ్యారు.



గాంధీభవన్‌కు పెద్దసంఖ్యలో కార్యకర్తలతో తరలివచ్చిన ఆయన.. క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి ముందు వివరణ ఇచ్చారు. ఆరు పేజీల లేఖను క్రమశిక్షణ కమిటీకి అందించారు. అనంతరం కొండా మురళి మాట్లాడుతూ.. 'నా వ్యాఖ్యలపై మల్లు రవికి వివరణ ఇచ్చాను. కాంగ్రెస్ నేతలంటే నాకు గౌరవం ఉంది. కొందరు నేతలపై వ్యాఖ్యలను సీరియస్‌గా తీసుకోవద్దు. నేను బలవంతుడినో, బలహీనుడినో అందరికీ తెలుసు. కార్యకర్తలను పట్టించుకోవాలని మాత్రమే కోరాను. రేవంత్ రెడ్డి మళ్లీ సీఎం కావాలి. బీసీలకు మేలు జరగాలని 40 ఏళ్లుగా పోరాటం చేస్తున్నా. రాహుల్ గాంధీని ప్రధాని చేయాలనే తపన మా అందరిలో ఉంది' అని పేర్కొన్నారు. మరోవైపు క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి మాట్లాడారు. మేం నోటీసు ఇస్తే కొండా మురళి వచ్చారు. ఆయన మాకు వివరణ ఇచ్చారు. రాతపూర్వకంగా కూడా వివరణ ఇచ్చారని తెలిపారు.

# రా చీఫ్‌గా పరాగ్ జైన్ నియామకం

మొదటిపేజీ తరువాయి..

చేసింది. జులై 1న పరాగ్ జైన్ రా చీఫ్‌గా పదవీ బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ పదవిలో ఆయన రెండేళ్లపాటు కొనసాగనున్నారు. కాగా, పరాగ్ జైన్.. 1989 బ్యాచ్ పంజాబ్ క్యాడర్‌కు చెందిన ఐపీఎస్ అధికారి. ప్రస్తుతం ఏవియేషన్ రీసెర్చ్ సెంటర్‌లో హెడ్‌గా పనిచేస్తున్నారు. పాకిస్థాన్‌పై ఇటీవలే భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌లో పరాగ్ జైన్ కీలక పాత్ర పోషించారు. ఇంటెలిజెన్స్ విభాగానికి సంబంధించిన కీలక సమాచారాన్ని అందించడంలో కృషి చేశారు. అదేవిధంగా జమ్ము కశ్మీర్‌లోని ఉగ్రవాద కార్యకలాపాలకు వ్యతిరేకంగా చేపట్టిన ఆపరేషన్‌లో సైతం పరాగ్ తన వంతు పాత్రను సమర్థవంతంగా నిర్వర్తించారు. పరాగ్ జైన్ పంజాబ్ క్యాడర్‌కు చెందిన 1989 బ్యాచ్ ఐపీఎస్ అధికారి. ప్రస్తుతం ఆయన రాలోని ఏవియేషన్ రీసెర్చ్ సెంటర్ విభాగానికి సారథ్యం వహిస్తున్నారు. ఈ విభాగం దేశ గగనతల నిఘాకు సంబంధించిన అంశాలను పర్యవేక్షిస్తుంది. భారతదేశ ఇంటెలిజెన్స్ వర్గాలు పరాగ్‌ను సూపర్ గూఢచారి అని పిలుస్తుంటాయి. హ్యూమన్ ఇంటెలిజెన్స్, టెక్నికల్ ఇంటెలిజెన్స్‌లను ఎంతో నైపుణ్యంతో వినియోగించుకోవడంలో ఆయన దిట్ట అని చెబుతుంటారు. ఎంత ఎత్తుకు ఎదిగినా ఒదిగి ఉండటం ఎలాగో పరాగ్‌ను చూసి నేర్చుకోవాలని ఇంటెలిజెన్స్ వర్గాలు అంటున్నాయి. చండీగఢ్‌లో ఎస్ఎస్‌పీ హోదాలో, లూధియానాలో డీఐజీగా పరాగ్ వ్యవహరించారు. భటిండా, మన్సా, హోషియార్‌పూర్ జిల్లాల్లోనూ వివిధ హోదాల్లో సేవలు అందించారు. ఆయా చోట్ల ఉగ్రవాద కార్యకలాపాలపై ఆయన ఉక్కుపాదం మోపారు. 2021 జనవరి 1న పరాగ్‌కు పంజాబ్ డీజీపీగా పదోన్నతి లభించింది.కేంద్ర ప్రభుత్వం ఆర్టికల్ 370ని రద్దు చేసిన తర్వాత, ఆపరేషన్ బాలాకోట్ నిర్వహించినప్పుడు రా తరఫున జమ్మూకశ్మీరులో పరాగ్ విధులు నిర్వర్తించారు.

# అన్నపూర్ణ క్యాంటీన్ పేరు ఎలా మారుస్తారు?

## జీహెచ్‌ఎంసీ ముందు బీఆర్ఎస్ నేతల ధర్నా

## కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ కార్పోరేటర్లు

## 'అన్నపూర్ణ క్యాంటీన్ పేర్లు మార్పు తగదు: కేటీఆర్

హైదరాబాద్,జూన్28(సాక్ష్యం): అన్నపూర్ణ క్యాంటీన్ల పేరు మార్పుపై బీఆర్ఎస్ కార్పొరేటర్లు ఆందోళనకు దిగారు. శనివారం ఉదయం జీహెచ్‌ఎంసీ కార్యాలయం వద్ద గులాబీ పార్టీ కార్పొరేటర్లు ధర్నాకు దిగారు. 5 రూపాయలకే పేదల కడుపు నింపే అన్నపూర్ణ క్యాంటీన్ల పేరు మార్చాలనే స్టాండింగ్ కమిటీ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ప్లకార్డులతో నిరసన చేపట్టారు. అన్నపూర్ణ క్యాంటీన్లను ఇందిరా క్యాంటీన్లుగా పేరు మార్చే కుట్రను అడ్డుకోవాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తోంది. అయితే బీఆర్ఎస్ కార్యకర్తలను గేటు బయటే పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో బల్దియా ప్రధాన కార్యాలయం ముందు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. జీహెచ్‌ఎంసీ కార్యాలయంలోకి వెళ్లేందుకు బీఆర్ఎస్ నేతలు యత్నించారు. బీఆర్ఎస్ కార్పొరేటర్లతో కలిసి మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ.. హైదరాబాద్ జంట నగరాలకు ఎంతో మంది వస్తుంటారని.. అలాంటి వారికి కడుపునిండా అన్నం పెట్టాలని అన్నపూర్ణ క్యాంటీన్ల పథకం కేసీఆర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశామని తెలిపారు. అన్నపూర్ణ పేరు మార్చాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయానికి వచ్చినట్లు తెలిసిందన్నారు. పేరు మార్చాలని ఉద్దేశం ఉంటే జీహెచ్‌ఎంసీ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి మెజార్టీ సభ్యుల ఆమోదం మేరకు నిర్ణయం తీసుకోవాలని గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ప్రజలకు ఇచ్చిందన్నారు. 'ఆరు గ్యారెంటీలకు నచ్చిన పేరు పెట్టుకోండి.. మాకు అభ్యంతరం లేదు. అన్నపూర్ణ పేరు మార్పు మంచి పద్ధతి కాదు' అని మండిపడ్డారు. ఆరోగ్య శ్రీ తెచ్చిన రాజశేఖర్ రెడ్డి పేరే తాము కొనసాగించడం జరిగిందన్నారు. అన్నపూర్ణ అనగానే అమ్మవారు గుర్తుకు వస్తారని.. అన్నపూర్ణ పేరు మార్చాలని ప్రభుత్వానికి ఉద్దేశం ఉంటే కౌన్సిల్ సమావేశంలో చర్చ పెట్టి, ఓటింగ్ పెట్టాలని డిమాండ్ చేశారు. శనివారం పీజేఆర్ ఫ్లై ఓవర్ ఓపెన్ చేస్తున్నారని.. మరి అది కట్టింది ఎవరని ప్రశ్నించారు. తిమ్మిని బొమ్మను చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటే అని విమర్శించారు. పేరు మార్పు వెనక్కి తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని తలసాని శ్రీనివాస్ యాదవ్ హెచ్చరించారు. జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహిస్తోన్న 'అన్నపూర్ణ పథకం' పేరు మార్పుపై మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. ఈమేరకు సీఎం రేవంత్‌రెడ్డిపై 'ఎక్స్'లో కేటీఆర్ విమర్శలు గుప్పించారు. దిల్లీ బాస్‌లకు మీ విధేయత చూపించాలనుకుంటే మీ పేరును రాజీవ్ లేదా జవహర్‌గా ఎందుకు మార్చుకోకూడదని ప్రశ్నించారు. అన్నపూర్ణ క్యాంటీన్ల పేరు మార్చడం హాస్యాస్పదమన్నారు.

# గౌరవ డాక్టరేట్ కు ఎంపికైన జైన రమేష్

**జనగామ, జూన్ 28, (సాక్ష్యం న్యూస్):-**

పలు స్వచ్ఛంద సేవ సంస్థలలో సభ్యత్వాన్ని కలిగి ఉండి వాటి ద్వారా చేసిన ఎన్నో సేవా కార్యక్రమాలను చేసిన జనగామ జిల్లా కేంద్రానికి చెందిన జైన రమేష్ సేవలను గుర్తించి గుడ్ న్యూస్, డే స్ప్రింగ్ థియలాజికల్ యూనివర్సిటీ న్యూయార్క్ టెక్సాస్ యుఎస్ఎ అనుబంధ సంస్థ గాడ్ సన్ హెూలీ తియలాజికల్ యూనివర్సిటీ వారు ఎడ్యుకేషన్, సోషల్ సర్వీస్ కేటగిరి నందు గౌరవ డాక్టరేట్ కు ఎంపిక చేశారు.



జైన రమేష్ ఆర్య వైశ్య మహాసభ, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కరోనా విపత్తు నందు తన స్వంత డబ్బులతో (సుమారు 3 లక్షలు) ఎంతో మందికి నిత్యవసర సరుకులను అందించి సేవ చేశారు. సుమారు 50 ప్రభుత్వ పాఠశాలలకు పుస్తకాలు క్రీడా సామాగ్రిని, బీరువాలు, కుర్చీలు, ఫ్యాన్స్ , స్కూల్ బ్యాగ్స్ లను అందించి సేవా నిరతిని చాటుకున్నారు. వివిధ ప్రాంతాలలో ఉచిత ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేసి ఎంతోమందికి మధుమేహ వ్యాధి నిర్ధారణ పరీక్షలు, లివర్ పరీక్షలు, బోన్ పరీక్షలు, గుండె పరీక్షలు పలు రకాలైన ఆరోగ్య పరీక్షలను నిర్వహించి ఉచిత సేవలందించారు. ఆధ్యాత్మికంగా పలు ఆలయాలకు తన వంతు బాధ్యతగా శక్తికి మించి కూడా విరాళాలు అందించి, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. పేద ఆర్య వైశ్య కాలేజీ విద్యార్థులకు అవసరమైన వారికి తన స్వంత డబ్బులతో కొన్నిసార్లు తన మిత్రుల సహకారంతో కొన్నిసార్లు కంప్యూటర్స్, కాలేజీ ఫీజులు, పుస్తకాలు అందించారు. వారు ఇప్పుడు మంచి ఉద్యోగాలు చేస్తూ వారు కూడా ఇతరులకు సహాయం చేస్తున్నారు.

గత సంవత్సరం(2023-24) లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ గా తన వంతు బాధ్యతగా జనగామ నందు ఉన్న మాతా శిశు సంక్షేమ కేంద్రం ఛంపక్ హిల్స్ నందు తన బంధువులు, మిత్రులు, ఆర్య వైశ్యులు లయన్స్ సభ్యులు అందరి సహాయ సహకారాలతో నిరంతరాయంగా 365 రోజులు సుమారు రోజు 300 మందికి అన్న ప్రసాద వితరణ చేశారు. ఇది తన జీవితంలో అత్యంత గొప్ప సేవా కార్యక్రమం అని జైన రమేష్ అన్నారు. లయన్స్ క్లబ్ ద్వారా ఎంతో మంది పేదవారికి ఉచిత కంటి ఆపరేషన్లు చేసుకునే విధంగా ప్రోత్సహించి ఉచిత కంటి ఆపరేషన్స్ చేసుకొనుటలో సహాయం చేశారు. ఇలాంటి అన్ని సేవలను గుర్తించి ప్రముఖ గుడ్ న్యూస్, డే స్ప్రింగ్ థియలాజికల్ యూనివర్సిటీ న్యూయార్క్ టెక్సాస్ యుఎస్ఎ అనుబంధ సంస్థ గాడ్ సన్ హెూలీ తియలాజికల్ యూనివర్సిటీ వారు ఎడ్యుకేషన్, సోషల్ సర్వీస్ కేటగిరి నందు గౌరవ డాక్టరేట్ కు ఎంపిక చేశారు. ఈ అవార్డ్ ను ఆగస్టు 08 2025 రోజున ప్రధానం చేయనున్నారు. ఈ గౌరవ డాక్టరేట్ కు ఎంపిక కావడం ఎంతో గర్వపడుతూ సంతోషిస్తూ ఇలాంటి ప్రోత్సాహాన్ని ఇకముందు ఎన్నో సేవా కార్యక్రమాలను చేయడానికి దోహదపడుతుందని భావిస్తూ ఈ యొక్క అవార్డు రావడం పట్ల నాకు సహాయపడిన ప్రతి ఒక్కరికి నన్ను ప్రోత్సహించిన పెద్దలకి, మిత్రులకి, నా కుటుంబ సభ్యులకి, లయన్ సభ్యులకి, ఆర్యవైశ్య బంధువులకి అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

## మున్సిపాలిటీలోని ప్రతి వార్డులో ప్రజల సమస్యలను పరిష్కరించేలా

### మున్సిపల్ అధికారులు చూడాలి.

### - జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు

చౌటుప్పల్ జూన్ 28 (సాక్ష్యం)

ప్రతి వార్డులో మున్సిపాలిటీ సిబ్బంది ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. శనివారం చౌటుప్పల్ పురపాలక కార్యాలయంలో వార్డు ఆఫీసర్స్ బిల్ కలెక్టర్ మరియు ఆర్పీలతో సమీక్ష





సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..వార్డులలో సిబ్బంది పేరు వారి ఫోన్ నెంబర్ తో కూడిన ఫ్లెక్సీ లను ఏర్పాటు చేయాలనీ చెప్పడం జరిగింది. వార్డు లో ప్రజల సమస్యలు ఎప్పటికి అప్పుడు పరిష్కరించాలని మున్సిపల్ అధికారులకు సూచించడం జరిగింది. ముఖ్యంగా వార్డు లలో ఆర్.పి.లు ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాల గురించి అవగాహన కల్పించాలని, మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను కట్టుకునే విధముగా చూడాలని, వార్డు ఆఫీసర్స్ ఖచ్చితంగా ఉదయం నుండి వార్డులలో ఉండి శానిటేషన్, వాటర్, చెత్త ట్రాక్టర్ వస్తున్నది లేనిది చూసుకోవాలని తెలియజేశారు. అనంతరం పారిశుధ్య సిబ్బందికి బట్టలు, పారిశుధ్య సామాగ్రి ని అందజేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమములో మున్సిపల్ కమిషనర్ కె.నరసింహ రెడ్డి, మేనేజర్ శ్రీధర్ రెడ్డి, ఇంజనీర్ యం.రాములు, అన్ని వార్డుల వార్డు ఆఫీసర్స్, బిల్ కలెక్టర్స్, ఆర్.పి.లు, కార్యాలయ సిబ్బంది, సానిటేషన్ సిబ్బంది పాల్గొనడం జరిగినది.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, విద్యాబోధనలు,వైద్య ఆరోగ్య సేవలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

**మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి జూన్ 28 (సాక్ష్యం న్యూస్):** మహబూబాబాద్ మండలం సంద్రాలగూడెం, కురవి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ తనిఖీ



చేశారు, తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం అర్హులైన ప్రతి ఒక్క పేదవారికి ఇందిరమ్మ కమిటీలు ప్రభుత్వ సూచనలు ప్రకారం జిల్లాలో వేగంగా పనులను ప్రారంభించి, ఇండ్ల నిర్మాణానికి జిల్లా యంత్రాంగం పకడ్బందీ చర్యలు తీసుకొని ముందుకు సాగుతుందన్నారు, స్వయం సహాయక బృందాలలో సభ్యులుగా ఉన్న మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించి ఇంటి నిర్మాణానికి కృషి చేయడం జరుగుతుందన్నారు, ప్రభుత్వం సూచించిన ప్రకారం ఇంటి నిర్మాణానికి కావాల్సిన అన్ని వసతులను క్షేత్రస్థాయిలో సమకూర్చడం జరుగుతుందని తెలిపారు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం మార్కింగ్ భూమి పూజ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక అధికారులు పాల్గొని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు తగిన సూచనలు సలహాలు అందించి ఇండ్ల నిర్మాణం కోసం యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు, రాష్ట్రంలోనే జిల్లాను ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పథకం లబ్ధిదారులకు సొంత ఇంటి నిర్మాణం కోసం సంబంధిత అధికారులందరూ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు, వేసవి సెలవుల అనంతరం జిల్లాలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ద్వారా జిల్లాలో అన్ని విద్యాసంస్థలలో అధికంగా అడ్మిషన్స్ కల్పించామని జిల్లా విద్యాశాఖ యంత్రాంగం ప్రభుత్వ సూచించిన ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు, ప్రభుత్వ విద్యాసంస్థలలో చదువుతున్న పిల్లలందరికీ అత్యుత్తమ విద్య బోధనలు అందించాలని, సబ్జెక్టుల నైపుణ్యత విద్యార్థుల స్థితిగతులను పరిశీలిస్తూ క్రమం తప్పకుండా షెడ్యూల్ ప్రకారం ఎగ్జామ్స్ నిర్వహించి



విద్యార్థులను ప్రోత్సహించాలని సూచించారు, నాణ్యమైన ఆహార పదార్థాలతో మధ్యాహ్న భోజనం అందించాలని, విద్యతోపాటు సాంస్కృతిక క్రీడల్లో వారికి శిక్షణ ఇవ్వాలని ఆయన సూచించారు, వసతి గృహాలలో చదువుతున్న వారికి మెనూ ప్రకారం బ్రేక్ ఫాస్ట్ మధ్యాహ్న భోజనం స్నాక్స్ డిన్నర్ లను అందించాలని, వైద్య ఆరోగ్య శాఖ ద్వారా విద్యార్థుల యొక్క హెల్త్ ప్రొఫైల్ మెయింటైన్ చేయాలని పాఠశాలలు వసతి గృహాలలో క్రమం తప్పకుండా సానిటేషన్ నిర్వహించాలని ఆయన ఆదేశించారు, ప్రస్తుత వాతావరణ పరిస్థితుల మార్పు వలన సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్,హెల్త్ సబ్ సెంటర్స్ లవారీగా ప్రతి ఒక్కరి ఆరోగ్య పరిస్థితులను రికార్డులను మైంటైన్ చేస్తూ ఒకసారి ఉన్నచోట వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, మాత శిశు మరణాలను తగ్గించాలని, సీజనల్ వ్యాధులు మలేరియా డెంగ్యూ చికెన్ గునియా తదితర విష జ్వరాలపై క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. జిల్లాలో హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, సానిటేషన్ లపై ప్రత్యేక దృష్టి పెట్టి పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. కలెక్టర్ వెంట స్థానిక ఎంపిడిఓ రఘుపతి రెడ్డి, కురవి తహసిల్దార్ బి.విజయ, సంబంధిత అధికారులు ఉన్నారు.

# పాఠశాలల్లో విద్యార్థుల చదువుపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలి

**ఎం.ఈ.ఓ లు ఖచ్చితంగా పాఠశాలలను సందర్శించాలి .**

**ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి**

**మండలాల ప్రత్యేక అధికారులు పాఠశాలల్లోని మౌలిక వసతుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి**

**జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లను పెంచాలి**

**వయోజన విద్యపై ఫోకస్ పెట్టి అక్షరాస్యత ను పెంచాలి:: జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జూన్ 28(సాక్ష్యం న్యూస్):

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల చదువుపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని, నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.

శనివారం జిల్లా కలెక్టరేట్లోని ఎన్.ఐ.సి వి.సి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో తో కలిసి, విద్యాశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..మండలాల వారిగా ప్రొఫెసర్ జయశంకర్ బడి



బాట కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ప్రభుత్వ పాటశాలల్లో చేరిన విద్యార్థుల సంఖ్యను, నివేదికలను పరిశీలిస్తూ.. ప్రభుత్వ బడుల్లో ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రతి విద్యార్థి యొక్క చదువుపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రత్యేకమైన బోధనా పద్ధతులను అవలంబించి విద్యార్థులకు చదువు నేర్పించాలని అన్నారు. ఎందులోనైతే విద్యార్థులు వెనుకబడి ఉంటారో అట్టి అంశాలపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధతో చదువు చెప్పాలని అన్నారు. ప్రతి విద్యార్థి ప్రతి రోజు వారి వారి సబ్జెక్టులకు సంబంధించిన హెూంవర్క్ చేస్తున్నారా లేదా అనే విషయాన్ని ఉపాధ్యాయులు గమనించి తగిన సూచనలు చేయాలన్నారు. మండలాలలో ప్రతి ఎంఈఓ ప్రతిరోజు కనీసం ఒక పాఠశాలను సందర్శించవలెనని, సందర్శనలో విద్యార్థుల యొక్క అభ్యసన సామర్థ్యాలు మరియు చదవడం మరియు రాయడం తప్పనిసరిగా పరీక్షించి ఉపాధ్యాయులకు తగిన సూచనలు ఇవ్వాలని, టైం టేబుల్ ప్రకారం సిలబస్ ను పూర్తి చేయాలని, పూర్తి చేసిన సిలబస్ లోని పాఠాలపై విద్యార్థుల సామర్థ్యాన్ని ఒకటికి రెండు సార్లు పరీక్షించాలని అన్నారు. వరుసగా గైరహాజరవుతున్న విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వారు పాఠశాలలకు హాజరయ్యేలా తగిన చర్యలు తీసుకొనవలెను. విద్యార్థులందరూ 100 శాతం హాజరయ్యేలా ఉపాధ్యాయులు తగిన చర్యలు తీసుకొనవలెనన్నారు. సక్రమంగా హాజరు కాని ఉపాధ్యాయులపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ద్వారా జిల్లాలో ఎంపిక కాబడిన పాఠశాలల్లో, విద్యార్థులకు అభ్యాస నైపుణ్యాలను పెంపొందించేందుకు శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ప్రణాళిక తయారు చేయాలని అన్నారు. మండలాల ప్రత్యేక అధికారులు పాఠశాలల్లోని మౌలిక వసతుల కల్పన, పరిసరాల శుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థులకు అందజేసే మధ్యాహ్న భోజనం వేడిగా, పరిశుభ్రంగా ఉండాలని, పరిశుభ్రమైన కిచెన్ షెడ్ లలో వంట చేసి విద్యార్థులకు వడ్డించాలని అన్నారు. ఎటువంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా మధ్యాహ్న భోజనాన్ని పాఠశాలల్లో అమలు చేయాలన్నారు. జిల్లాలో వయోజన విద్య పై ప్రత్యేక దృష్టి పెట్టి గ్రామీణాభివృద్ధి శాఖ వారి సమన్వయంతో అక్షరాస్యత పెంచాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల అడ్మిషన్లను పెంచాలని అందుకు జిల్లా విద్యాశాఖ సమన్వయం తో ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి. డాక్టర్ ఏ.రవీందర్ రెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మధార్, జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, డి.సి.జి.ఓ శ్రీరాములు, కె.జి.బి.వి ప్రత్యేక అధికారి విజయ నిర్మల, మండలాల ఎం.ఈ.ఓ లు, విద్యాశాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వైద్య కళాశాలలో సౌకర్యాల కల్పనకు ప్రభుత్వానికి నివేదిక


### రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ

నర్సంపేట, జూన్ 28( సాక్ష్యం న్యూస్ ) :

ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు వైద్య విద్య కళాశాలలకు ఎన్ఎంసి నిబంధనల మేరకు సౌకర్యాలను కల్పించేందుకు ప్రభుత్వానికి నివేదికను సమర్పించనున్నట్లు రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ అన్నారు. వరంగల్ జిల్లా నర్సంపేట మెడికల్ కళాశాలలో శనివారం వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలసి పిన్సిపాల్ , కోఆర్డినేటర్ డాక్టర్ మోహన్ దాస్, వివిధ విభాగాధిపతులు, అనుబంధ ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ తో ఆస్పత్రి వసతుల కల్పనకు కావలసిన వివిధ అంశాలపై కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. నర్సంపేట మెడికల్ కళాశాలలో బోధన, బోధనేతర, ల్యాబ్, సిబ్బంది, కావాల్సిన వసతులపై సమీక్షించారు. వైద్య విద్యార్థినుల వసతి గృహాన్ని క్షేత్రస్థాయిలో సందర్శించి వాటిని గురించిన వివరాలను ప్రిన్సిపల్ డా" మోహనదాస్ ని కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిఎమ్సి నర్సంపేట లో ఉన్న ఆసుపత్రిలోని పలు విభాగాలను జిల్లా కలెక్టర్,



వైద్యాధికారులతో కలిసి కమిషనర్ సందర్శించి అక్కడున్న వనరులు, సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిని సందర్శించి ఓపి విభాగం, ఆరోగ్యశ్రీ, సందర్శించి ఆయా వార్డుల వివరాలు, ఓపి సేవలు, రిఫరల్స్, ఫాలో అప్, ఇతర సేవల గురించి, వైద్యులు సిబ్బంది, తదితర వివరాలను వైద్యాధికారులను కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ అడిగి తెలుసుకున్నారు. వివిధ విభాగాల్లో వనరుల కొరత, యూజీ మెడికల్ ఎడ్యుకేషన్ ఎన్ఎంసి నిబంధన ప్రకారం ఉండాల్సిన, సమకూర్చాల్సిన సౌకర్యాల గురించి చర్చించారు. ఈసమావేశంలో వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డాక్టర్ సాంబశివరావు, టీజీఎంఐడిసి ఈఈ ప్రసాద్, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ బి. కిషన్ , వైస్ పిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ శ్రీదేవి , పలు విభాగాల అదిపతులు, బోధన, బోధనేతర, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మాజీ ప్రధాని పీవీ సేవలు దేశానికే ఆదర్శం

### కేయూ రిజిస్ట్రార్ రామచంద్రం

హన్మకొండ జూన్ 28 (సాక్ష్యం న్యూస్ ) :

భారతదేశ మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు సేవలు దేశానికే ఆదర్శనీయమని కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.రామచంద్రం అన్నారు. కాకతీయ యూనివర్సిటీ పొలిటికల్ సైన్స్ సెమినార్ హల్ లో పివి నాలెడ్జ్ సెంటర్ డైరెక్టర్ గడ్డం కృష్ణయ్య అధ్యక్షతన పివి జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్యఅతిథిగా హజరైన కేయూ రిజిస్ట్రార్ వి.రామచంద్రంతో పాటు పలువురు పీవీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,ఆయన సేవలను కొనియాడారు.ఈసందర్భంగా కేయూ రిజిస్ట్రార్ వి.రామచంద్రం మాట్లాడుతూ పివి అందించిన ఆర్థిక సంస్కరణలే ఈ రోజు దేశాన్ని ముందుకు నడిపిస్తున్నాయని, ఆయన జీవితం ఆదర్శనీయమని అన్నారు. దక్షిణాది రాష్టాల నుండి మొట్టమొదటి సారిగా ఈ దేశానికి ప్రధానిగా పనిచేసిన వ్యక్తి , ఈ దేశ ఆర్థిక స్థితి గతిని తన ఎల్ పిజీ సవరణల ద్వారా దేశం లో సంచలనమైన మార్పు తీసుకువచ్చారన్నారు. అనేక బాషలలో ప్రావీణ్యం పొంది ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారని కొనియాడారు. నేటి యువత పీవీ ని స్ఫూర్తిగా తీసుకోని సమాజం లో రుగ్మతలను ప్రశ్నించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో రాజనీతి శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ సంకినేని వెంకటయ్య, స్టూడెంట్ వెల్ఫేర్ సెంటర్ డైరెక్టర్ బైరి నిరంజన్, డాక్టర్ సత్యనారాయ, డాక్టర్ నాగరాజ్ , తెలుగు విభాగ అధిపతి మామిడి లింగయ్య, డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ , డాక్టర్ బ్రహ్మయ్య, డాక్టర్ శ్రీధర్ , డాక్టర్ మంద వీరాస్వామి, కళ్లేపల్లి ప్రశాంత్ విద్యార్థులు పాల్గొన్నారు.



## పిల్లాయి పల్లి కాలువ మరమ్మతులను వెంటనే పూర్తి చేసి రైతులకు సాగునీరు అందివ్వాలి

బూరుగు కృష్ణారెడ్డి, గంగాదేవి సైదులు

చౌటుప్పల్ జూన్ 28 (సాక్ష్యం):
పిల్లాయిపల్లి కాలువలోకి వెంటనే నీటిని విడుదల చేసి రైతులకు ప్రజలకు త్రాగు సాగునీరు అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి గంగాదేవి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. శనివారం చౌటుప్పల మండల కార్యదర్శి వర్గ సమావేశం కందాల రంగారెడ్డి స్మారక భవనం నందు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రాగిరి కిష్టయ్య అధ్యక్షతన జరిగింది. ఈ




సమావేశంలో పాల్గొన్న జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కృష్ణారెడ్డి, సైదులు పాల్గొని మాట్లాడుతూ.. చౌటుప్పల మండలంలోని రైతాంగానికి త్రాగు, సాగుకు ఉపయోగపడుతున్న పిలాయిపల్లి కాలువ మరమ్మతులు పూర్తి కాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇరిగేషన్ అధికారులు మాత్రం నిమ్మకు నీరు అంటకుండా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికే అనేకమంది రైతులు నార్లు పోసుకొని నీటి కోసం ఎదురుచూస్తున్నారని, నారు ముదిరిపోయే ప్రమాదం ఉంది అని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కాల్వ పనులు పూర్తిచేసి తక్షణం నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు చీరిక సంజీవరెడ్డి, బొజ్జ బాలయ్య, చింతల సుదర్శన్, బోయ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## సాగు చట్టాలపై రైతులకు అవగాహన కార్యక్రమం

చౌటుప్పల్ జూన్ 28 (సాక్ష్యం)
చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో శనివారం రైతులకు సాగు చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ మరియు రైతుల సంక్షేమ చైర్మన్ ఎం కోదండ రెడ్డి, కమీషన్ సభ్యులు





ఎం సునీల్ పాల్గొని మాట్లాడుతూ.. రైతులు దుక్కి దున్నే నాటి నుండి పండించిన పంటను మార్కెట్లో అమ్ముకునే వరకు, రైతులు ఎదుర్కునే సమస్యలు,నాణ్యత లేని విత్తనాలు,ఎరువులు, పురుగు మందుల వల్ల నష్టం వాటిల్లినపుడు, మార్కెట్ లో మోసాలు జరిగినపుడు, రైతులకు పంట బీమా అందనపుడు వంటి మొదలగు అవసరం అయ్యే చట్టాల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, ఎలిమినేడు సింగిల్ బిండో చైర్మన్ ఏనుగు రఘుమా రెడ్డి, వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు, భువనగిరి డివిజన్ వ్యవసాయ సంచారకులు వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

కోదాడ, జూన్ 28(సాక్ష్యం ):
సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సద్వినియోగం చేసుకోవాలి అని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ అండ్ చెక్కులను లబ్ధిదారులకు ఆమె అందించి మాట్లాడారు. సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 173 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల కు 58,52,500 లక్షల రూపాయల నగదు కలిగిన చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, అన్ని మండలాల నాయకులు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పులిసులోచన రావు వేనేపల్లి నరసింహారావు సీఎం రిలీఫ్ ఫండ్స్ చెక్కు తీసుకున్నవారు ముత్తయ్య, మంద మమత తదితర నాయకులు పాల్గొన్నారు.



## నిందితులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలి

కోదాడ జూన్ 28 (సాక్ష్యం)
మహా న్యూస్ కార్యాలయం పై దాడి చేసిన నిందితులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని రాష్ట్ర మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వర రావు ఆధ్వర్యంలో ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. మహాన్యూస్ ప్రధాన కార్యాలయం పై బిఆర్ఎస్ గుండాల దాడిని ఖండిస్తున్నాము అన్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం లో కేటీఆర్ పాత్ర పై సిట్ దర్యాప్తు లో తెలినందున దానిని మహా న్యూస్ ప్రసారం చేస్తున్న సందర్భం లో బిఆర్ఎస్ శ్రేణులు మహా న్యూస్ కార్యాలయం పై దాడి చేసి ఆఫీస్ లోని ఉద్యోగులను కొట్టి ,ఆఫీస్ ఫర్నిచర్ ధ్వంసము చేయడం ప్రజాస్వామ్యలో ఇది పత్రిక స్వేచ్ఛ కు గొడ్డలి పెట్టు అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నియంత్రుత్వ పోకడలకు ప్రజలు బుద్ధి చెప్పినా మార్పు రాకపోవడం శోచనియం అన్నారు, దీన్ని ప్రజా స్వామ్య వాదులంతా ఖండించి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ముక్త కంఠం తో తెలియజేస్తూ నిందుతలపై తక్షణమే కఠినమైన చర్యలు ప్రభుత్వం తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి కొల్లు నర్సయ్య, సీనియర్ నాయకులు సాతులూరి గురవయ్య, నడిగూడెం మండల పార్టీ అధ్యక్షులు గుండు నాగేశ్వరావు, చిలుకూరు మండల పార్టీ అధ్యక్షులు కొల్లు సత్యనారాయణ, అనంతగిరి మండల పార్టీ అధ్యక్షులు చాపల శ్రీనివాసరావు, కోదాడ మండల పార్టీ అధ్యక్షులు పిట్టల శోభన్ బాబు, కోదాడ పట్టణ పార్టీ అధ్యక్షులు ఉప్పగండ్ల శ్రీనివాస రావు, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి వట్టికూటి సైదయ్య గౌడ్, పట్టణ కార్యదర్శి టేకుమట్ల దుర్గారావు, సజ్జా రామ్ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పీవీ నరసింహారావు జయంతి వేడుక

మిర్యాలగూడ డివిజన్ జూన్ 28 (సాక్ష్యం న్యూస్)
భారతదేశం ఈరోజు వెలిగిపోతుంది అంటే అందుకు కారణం పీవీ నరసింహారావు అని పలువురు వక్తలు కొని యాడారు. ఈరోజు స్థానిక సబ్ జైలు రోడ్డు లోని శ్రీ వినాయక స్వామి దేవాలయంలో జరిగిన పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు. సభాధ్యక్షులు పులి కృష్ణమూర్తి మాట్లాడుతూ దేశం అభివృద్ధికి పీవీ నరసింహారావు తెచ్చిన సంస్కరణలు మూలమని అన్నారు. తడకమళ్ళ రామచంద్రరావు మాట్లాడుతూ బహు భాషా కోవిదుడు మైనార్టీ ప్రభుత్వము పూర్తిగా నడిపిన పివి అని తెలిపారు. కొప్పోలు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈరోజు టీవీలు, రేడియోలు సెల్ ఫోన్లు ఆధునిక యుగం వచ్చిందంటే అందుకు కారణం పీవీ నరసింహారావు అని కొనియాడారు .అడ్వకేట్ గూడూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రపంచ నలుమూలల తెలియజేసిన వ్యక్తి పి వి అని అన్నారు బోయినపల్లి వెంకటరమణారావు మాట్లాడుతూ పలు సంస్కరణలకు మూలపురుషుడు పీవీ నరసింహారావు అని పేర్కొన్నారు. చెన్నూరు రంగారావు మాట్లాడుతూ టీవీతో తనకు కుటుంబ అనుబంధం ఉన్నదని పేర్కొన్నారు. ఆయన రాసిన సహస్రపాని ,వెయ్యి పడగల నవలలు ప్రపంచానికి ఆదర్శప్రాయంగా నిలుస్తాయని పేర్కొన్నారు. పివి నరసింహారావు కు కవులన్న, కళాకారులన్న విపరీతమైన గౌరవం అని హుజూర్నగర్ నియోజకవర్గంలో కే.ఎల్ రావు రచించిన పద్య నాటక పోటీలను ప్రత్యక్షంగా వీక్షించిన వ్యక్తిని చెప్పారు. బ్రాహ్మణ సంఘం మహిళా నాయకురాలు సుజిత మాట్లాడుతూ దేశానికి పలు సంస్కరణలు ప్రవేశపెట్టిన మహా వ్యక్తిని చెప్పారు. ప్రజాలహరి అసోసియేట్ ఎడిటర్ చిట్యాల వెంకటరమణ మాట్లాడుతూ ఒక గొప్ప దార్శనికుడు మహానేత పివి అని తెలిపారు. మామిడాల రామ్మోహన్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలు పివి భూభాషా ప్రజ్ఞను గుర్తించి కీర్తిస్తున్నాయని చెప్పారు. ప్రజాలహరి ఎడిటర్ చిట్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ భారతదేశం ప్రపంచంలో సూపర్ పవర్ దేశంగా ఉన్నదంటే అందుకు పివి నరసింహారవే కారణమని చెప్పారు.

భారతదేశంలో ప్రైవేటు ప్రపంచీకరణ బీజం వేసిన మహా వ్యక్తి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మధురాంతకం సుధాకర్ శర్మ, తంగిరాల నాగేంద్ర శర్మ, చెన్నూరు రవికుమార్, పులిజాల వాసుదేవరావు, నాగులపాటి ప్రభాకర్, నాగులపాటి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## శివంపేటలోఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి.!!

సాక్ష్యం న్యూస్, శివంపేట
సోనియాగాంధీ కృపతోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పడిందని తద్వారా ముఖ్యమంత్రిగా కొనసాగిన కెసిఆర్ తో పాటు వారి కుటుంబం దోచుకున్న సొమ్ముతోని రాష్ట్రంలో పాలన సాగించిందని టీపీసీసీ కార్యదర్శి,నర్సాపూర్ నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజి రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. శనివారం నాడు శివ్వంపేట మండలంలో పర్యటించారు ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా రేవంత్ రెడ్డి సారత్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం



మంజూరు చేసిన 40 ఇండ్లకు మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలో ఆవుల రాజి రెడ్డి తోపాటు బిఎస్ఎన్ఎల్ వెంకటరామిరెడ్డి,వైస్ చైర్మన్ నాయిని వేణుగోపాల్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా నియోజకవర్గ పార్టీ మహిళా అధ్యక్షురాలు కమలా పూల్ సింగ్, మాజీ జెడ్పిటిసి సభ్యులు లక్ష్మీకాంతరావు సీనియర్ నాయకులు పి,సుధీర్ రెడ్డి, పెద్దపట్లూరి మాధవరెడ్డి,తదితర చేతుల మీదుగా భూమి పూజ చేయడం జరిగింది. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడికి కాంగ్రెస్



ప్రభుత్వం జరుగుతుందని నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ రెడ్డి మాట్లాడుతూ అన్నారు. నిరుపేదల కల నేడు సాకారం అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుత నర్సాపూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి నియోజకవర్గంలోని అన్ని మండలాలకు ఏం ఒరగబెట్టిందని ఆయన ద్వజ మెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు అమలు అవుతున్న సంక్షేమ పథకాలను అన్ని మండలాలలో పర్యటిస్తూ సమీక్షిస్తున్న విషయాన్ని ఆవుల రాజిరెడ్డి గుర్తు చేశారు

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భానూరి నారా గౌడ్, భావన గారి శ్రీనివాస్, వారాల గణేష్, బుర్ర మురళి గౌడ్, పెద్దపులి సతీష్, చెన్నాపూర్ రవీందర్ యాదవ్ యాదవ్. ఎల్ కంటి వినోద్ కుమార్, ఇసు గారి శ్రీనివాస్. మురళీధర్ రెడ్డి. బల్వంత్ రెడ్డి, గడ్డమీది కృష్ణ, కమలయ్య గారి వెంకటేష్, అయ్యగారి యాదగిరి, వంజరి గౌరీ శంకర్. బిస్కుందు అంజయ్య బిజిలిపురం సత్తయ్య, తదితరులు బోయిని నాగరాజు గౌడ్, ఇసు గారి అరుణ్ పటేల్, ఇసారపు శ్రీనివాస్ గౌడ్, కోలా కిషన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## మ్యాదరి యాదగిరికి మెరుగైన వైద్యం కోసం ఆర్థిక సహాయం అందజేయించిన ఆపద్బాంధవుడు!

తాజా మాజీ జెడ్పిటిసి పబ్బమహేష్ గుప్తా.!!



సాక్ష్యం న్యూస్, శివంపేట:
శివంపేట మండల కేంద్రంలోని దొంతి గ్రామంలో మ్యాదరి యాదగిరి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న విషయమును స్థానికులు శివంపేట మండల ఆపద్బాంధవుడు సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా దృష్టికి తీసుకువెళ్లారు. తక్షణమే స్థానికుల కోరిక మేరకు తన సొంత నిధుల నుండి 5000 రూపాయలు మెరుగైన వైద్యం కోసం స్థానికుల ద్వారా అందజేయించారు. ఈ కార్యక్రమంలో మ్యాదరి అరుణ దొంతి గ్రామ బి ఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుందాం

**వాడవాడల జెండా ఎగురవేసి మాదిగల ఐక్యతను చాటుదాం.**

**ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింతా బాబు మాదిగ..**

కోదాడ జూన్ 28: (సాక్ష్యం)
జులై ఏడో తారీఖున ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుందామని ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింతాబాబు మాదిగ పిలుపునిచ్చారు. శనివారం కోదాడ నియోజకవర్గ ఇన్చార్జ్ బాణాల అబ్రహం, పట్టణ అధ్యక్షులు ఏర్పుల చిన్ని మాదిగ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత 30 సంవత్సరాలుగా ఏబిసిడి వర్గీకరణకై మాదిగ బిడ్డలు అలుపెరగని పోరాటాలు చేశారని గుర్తు చేశారు. వర్గీకరణ కై జరిగిన పోరాటంలో తమ మాదిగ జాతి బిడ్డలు ఎంతోమంది




అమరులయ్యారని వారి త్యాగాల ఫలితంగానే నేడు వర్గీకరణ సాధించామని తెలిపారు. వర్గీకరణ అనంతరం మొదటిసారిగా జరిగే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని గ్రామ గ్రామాన వాడ వాడల పార్టీ దిమ్మెలకు రంగులు వేసి జెండాలు ఆవిష్కరించి పండుగ వాతావరణంలో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన వెంటనే అసెంబ్లీలో వర్గీకరణ చట్టం అమలు చేసినందుకు మాదిగ జాతి పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి బొల్లపోగు స్వామి, ఎమ్మెస్ఎఫ్ కోదాడ నియోజకవర్గ నాయకులు పిడమర్తి బాబురావు,కోదాడ మండల అధ్యక్షులు నారకట్ల ప్రసాద్,మండల నాయకులు సోమపొంగు శ్రీను, మాదుగుల రాహుల్, గుండెపంగు నాగేంద్రబాబు, భాను, విక్కీ, సాయి హేమంత్, ములుగురు నాని, వినయ్ కుమార్ ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

చౌటుప్పల్ జోన్ 28 (సాక్ష్యం ):
చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామంలోని భీఆర్ఎస్ పార్టీ నాయకులు శనివారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఇందులో భీఆర్ఎస్ పార్టీ నుండి గతంలో ఆ గ్రామం నుండి సర్పంచ్ గా ఎన్నికైన ఎలవర్తి యాదగిరి, తో సహా భీఆరస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఈద్దుల మస్తాన్ బాబు యాదవ్, ప్రధాన కార్యదర్శి మహంకాళి పృథ్వి,మాజీ వార్డు మెంబర్ మహంకాళి కృష్ణ, నాయకులు



ఈద్దుల శ్రీశైలం,బోయిన వేంకటేష్,రవి,బాబు, కేశవ్, సైదులు, నర్సింహ్మా, చిట్టంపల్లి చంద్రశేఖర్,చింతపట్ల జగన్, నర్సింహ ,భాస్కర్,లింగస్వామి, సురేష్ చారి,భూపాల్,రమేష్, అరుణ్,సంతోష్, భాస్కర్, గణేశ్,కార్తిక్,ఎస్ మహేష్,ఎం నవీన్,అర్జున్, నవీన్,విక్కీ, సురేష్, అజయ్,మహేష్ తదితరులు చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరినీ చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉప్పు వెంకటయ్య, మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ మున్సిపాలిటీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నర్సింహా గౌడ్, మాజీ ఎంపిటిసి చిట్టంపల్లి శ్రీనివాస్, మునుకుంట్ల రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని పరామర్శించిన పొన్నాల లక్ష్మయ్య

జనగామ జిల్లా బ్యూరో, సాక్ష్యం న్యూస్, జూన్ 28:
ఇటీవలే ప్రమాదవశాత్తు కింద పడి గాయపడిన జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి హాస్పిటల్లో చికిత్స పొంది హైదరాబాద్ లోని వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటుండగా శనివారం రోజున వారి నివాసానికి వెళ్లి వారిని పరామర్శించిన మాజీ మంత్రి వర్యులు పొన్నాల లక్ష్మయ్య జనగామ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ధర్మపురి శ్రీనివాస్ సీనియర్ నాయకులు నర్సయ్య పంతులు గురువయ్య గౌడ్ ఎండీ మాజీద్ రఘు ఠాకూర్ సోడా మహేష్ మధు సుధన్ తదితరులు పాల్గొన్నారు.



## అల్లూరి కవిజ్ఞాన కేంద్రంలో కమ్యూనిటీ కిచెన్

విశాఖపట్టణం,జూన్28(సాక్ష్యం): అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ కిచెన్ ను విజ్ఞాన కేంద్రం చైర్మన్ సిహెచ్.నరసింగరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కమ్యూనిటీ కిచెన్ అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో జరిగే విద్యా, వైజ్ఞానిక, సామాజిక, సాంస్కృతిక, మేధో, పరిశోధనా కార్యక్రమాలకు ఎంతో తోడ్పాటు నిస్తుందని అన్నారు. అలాగే ఈ కేంద్రం నిరంతరం బాలోత్వంవాలు, బాలల్లో శాస్త్రీయ దృక్పథం కలిగించే అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని తెలిపారు. కంప్యూటర్ స్కిల్ డెవలప్మెంట్, టైలరింగ్ , ట్యూషన్ సెంటర్లు, పోటీ పరీక్షలకు శిక్షణ, మెడికల్ క్యాంపులు వంటి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నది. అనతి కాలంలోనే విశాఖ నగరంలో ఎంతో పేరు గడిచిందని కొనియాడారు. తాజాగా విజ్ఞాన కేంద్రంలో కమ్యూనిటీ కిచెన్ ఏర్పాటు చేయడం ఎంతో మందికి ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ కిచెన్ కి కుక్కర్లు, వంట స్టవ్వులు, పాత్రలు ఇచ్చిన రామారావుని అభినందించారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన కేంద్రం సెక్రటరీ డా, బి గంగారావు, ట్రస్టీ ఎం జగ్గునాయుడు, ట్రస్ట్ నిర్వాకులు ఎం ఆర్ డి రాజు, విజ్ఞాన కేంద్రం కార్యక్రమాల నిర్వాహకులు జివిస్ రాజేశ్వరరావు, దండు నాగేశ్వరావు, బుజ్జి, కామేశ్వరరావు, కొండప్ప తదితర లు పాల్గొన్నారు.

## చంద్రబాబు రీకాల్ కార్యక్రమం హాస్యాస్పదం

### జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి వాసంశెట్టి సుభాష్

కోనసీమ,జూన్28(సాక్ష్యం): రీకాలింగ్ చంద్రబాబు నాయుడు మేనిఫెస్టో పేరిట వైసీపీ కార్యక్రమం నిర్వహించడం అత్యంత హాస్యాస్పదమని మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. గత ఐదేళ్ల పాలనలో వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నో హామీలు అమలు చేయలేదని విమర్శించారు. సీపీఎస్ రద్దు, మద్యపాన నిషేధం, వికలాంగుల పింఛన్ల పెంపు, ప్రత్యేక హోదా, 30 లక్షల ఇళ్ళ నిర్మాణం వంటి హామీలు అమలు చేయలేదన్నారు. జగన్ (ఈనీసప।స అఓ జా ఏజీణజీని) ఐదేళ్లలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని సర్వ నాశనం చేశారని మండిపడ్డారు. కమిషన్ల కోసం అమర్‌రాజా, కియా వంటి కంపెనీలను రాష్ట్రం నుంచి వెళ్లగొట్టారు జగన్ అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజధాని లేని రాష్ట్రం చేశారన్నారు. నా ఎస్సీ, నా బీసీ, నా ఎస్టీలు అంటూ వారికి ఒక రుణం కూడా మంజూరు చేయలేదని విమర్శలు గుప్పించారు. ఎస్సీలకు సంబంధించి 26 పథకాలను రద్దు చేసింది జగన్ ప్రభుత్వం అంటూ విరుచుకుపడ్డారు. అనేక కార్పొరేషన్‌లు ఏర్పాటు చేసి రాజకీయ నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చారు గానీ ఒక్క పైసా కూడా కార్పొరేషన్‌లకు వేయలేదన్నారు. ప్రజలు జగన్‌ను విశ్వసించలేదని.. అందుకే 11 సీట్లకు పరిమితం చేశారని తెలిపారు. రాష్ట్ర ప్రజలు జగన్‌ను అంత దారుణంగా ఛీదరించుకున్నా బుద్ధిలేకుండా రీకాలింగ్ చంద్రబాబు నాయుడు మేనిఫెస్టో పేరిట వైసీపీ కార్యక్రమం చేపట్టడం దారుణమంటూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వైసీపీ వాళ్ళ పరిస్థితి నూతిలో కప్పల మాదిరిగా ఉందని మంత్రి వాసంశెట్టి సుభాష్ వ్యాఖ్యలు చేశారు.

## జగన్ రీకాల్ బాబు అంటే ప్రజలు నవ్వుతున్నారు

### ఎమ్మెల్యే గంటా శీనివాసరావు ఎద్దేవా

విశాఖపట్టణం,జూన్28(సాక్ష్యం): జగన్ 175 నియోజకవర్గాల ఇంఛార్జ్‌ల సమావేశంలో అన్నీ అవాస్తవాలే అని మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు మండిపడ్డారు. వైసీపీ రీకాల్ బాబు అనే కార్యక్రమానికి తెరలేపారని.. జగన్ రీకాల్ బాబు అంటే ప్రజలు నవ్వుతున్నారంటూ ఎద్దేవా చేశారు. క్విట్ పాలిటిక్స్ జగన్... అనే నినాదాన్ని తాము ఇస్తున్నామన్నారు. అన్యాయానికి, అక్రమాలకు బ్రాండ్ అంబాసిడర్ జగన్ అంటూ దుయ్యబట్టారు. జగన్ రాజకీయాలలో ఉండటానికి అనర్హుడన్నారు. సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీలలో 80 శాతం అమలు చేశారని తెలిపారు. జగన్‌కు, వైసీపీ నాయకులకు దమ్ముంటే కూటమి హామీల అమలు , గతంలో వైసీపీ ఇచ్చిన హామీల అమలుపై చర్చకు తాము సిద్ధమని సవాల్ విసిరారు. నాసిరకం మద్యం సరఫరా చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జాబ్ క్యాలెండర్ పేరుతో యువతను మోసం చేశారన్నారని విమర్శించారు. జగన్ ఇచ్చిన ఏ హామీని వంద శాతం అమలు చేయలేదని అన్నారు. ఎన్నికల ముందు కూటమి ఇచ్చిన హామీలను నెరవేర్చుతున్నామని తెలిపారు. జగన్ కళ్ళు లేని వారిలా ఏదో కార్యక్రమాలు చేస్తూనే ఉన్నారంటూ మాజీ మంత్రి గంటా శ్రీనివాస రావు విమర్శలు గుప్పించారు.

## గ్రేటర్ విశాఖ ప్రజలకు తాత్కాలిక ఊరట

### కాంట్రాక్ట్ వాటర్ వర్కర్స్ సమ్మె విరమణ

విశాఖపట్టణం,జూన్28(సాక్ష్యం): గ్రేటర్ విశాఖ ప్రజలకు తాత్కాలిక ఊరట లభించింది. గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) కాంట్రాక్ట్ వాటర్ వర్కర్స్ సమ్మెను తాత్కాలికంగా విరమించారు. మేయర్ పీలా శ్రీనివాసరావు సమక్షంలో జరిగిన చర్చలలో జీవీఎంసీ గడువు కావాలని కోరింది. వర్కర్స్ డిమాండ్లను బుధవారం లోపు నెరవేరుస్తామని హామీ ఇచ్చింది. జీవీఎంసీ మాట తప్పితే.. శుక్రవారం నుంచి తిరిగి నిరవధిక సమ్మెకు వెళతాం అని యూనియన్లు హెచ్చరించాయి. తాత్కాలిక సమ్మె విరమణతో కాంట్రాక్ట్ ఉద్యోగులు తిరిగి విధులకు హాజరుకానున్నారు. సిబ్బంది మొత్తం తమ తమ డ్యూటీలలో చేరేందుకు సిద్ధమయ్యారు. పంపింగ్, డిస్టిబ్యూషన్‌కు సమయం పట్టే అవకాశం ఉంది. మంచినీటి సరఫరా పునరుద్ధరణకు నాలుగు నుంచి ఆరు గంటల సమయం పట్టనుంది. మేయర్ పీలా శ్రీనివాసరావు సమక్షంలో శుక్రవారం జరిగిన చర్చలు విఫలం అయ్యాయి. రెండోరోజు చర్చలు సఫలం అయ్యాయి. విషయం తెలిసిన విశాఖ ప్రజలు ఆనందపడిపోతున్నారు. ఈరోజు సాయంత్రానికి నీరు అందనుంది.
పంపింగ్ నుంచి డిస్టిబ్యూషన్ వరకు కార్మికులు విధులు బహిష్కరించి.. తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మికుల నిరవధిక సమ్మె కారణంగా విశాఖలోని మూడు లక్షల ఇంటి కులాయిలు సహా పలు కీలక పరిశ్రమలకు మంచినీటి సరఫరా నిలిచిపోయింది. దాదాపు 30 గంటలుగా పంపింగ్ పక్రియ స్థంభించిపోవడంతో పలు కాలనీల ప్రజలు మంచినీటి కోసం తీవ్ర అవస్థలు పడ్డారు. ప్రజల అవస్థలను దృష్టిలో పెట్టుకున్న జీవీఎంసీ.. కార్మికుల డిమాండ్లకు ఒప్పుకుంది. త్వరలోనే డిమాండ్లు నెరవేరుస్తామని హామీ ఇచ్చింది.

## నకిలీ ఈ-స్టాంపుల స్కామ్‌లో ముగ్గురిపై కేసు నమోదు

అనంతపురం,జూన్28(సాక్ష్యం): కళ్యాణదుర్గంలో వెలుగుచూసిన నకిలీ ఈ-స్టాంపుల స్కామ్‌లో ముగ్గురిపై కేసు నమోదు చేసినట్టు జిల్లా ఎస్పీ పి.జగదీష్ తెలిపారు. శనివారం ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేసు వివరాలను



వెల్లడించారు. కళ్యాణదుర్గంలో బోయ ఎర్రప్ప నకిలీ ఈ-స్టాంపులు తయారు చేసి విక్రయించాడని ఎస్పీ తెలిపారు. 'నకిలీ ఈ-స్టాంపులు విక్రయించి మోసం చేశారని ఎస్ఆర్ ఇన్‌ఫ్రా సంస్థ ఏజీఎం సతీష్ బాబు ఫిర్యాదు మేరకు బోయ ఎర్రప్ప, మోహన్‌బాబు, భువనేశ్వర్‌లను అదుపులోకి తీసుకున్నాం. మీసేవ నిర్వహకుడు బోయ ఎర్రప్ప రెండేళ్లుగా 15, 413 స్టాంపులు విక్రయిండు. వీటిలో ఎస్ఆర్ ఇన్‌ఫ్రాకు 438 ఈ-స్టాంపులు ఇచ్చాడు. ఈ-స్టాంపుల కోసం బోయ ఎర్రప్ప బ్యాంకు ఖాతాకు ఎస్ఆర్ ఇన్‌ఫ్రా రూ.32 లక్షలు బదిలీ చేయగా, అందులో రూ.25.48 లక్షలు కాజేసి.. ఆ మొత్తానికి నకిలీ ఈ-స్టాంపులు ఇచ్చాడు' అని ఎస్పీ తెలిపారు.

# అమృత్ స్కీమ్ కింద తాగునీరు పైప్‌లైన్ పనులు

**రూ.5,350కోట్ల విలువైన పనులకు టెండర్లు ఆహ్వానం**

**వీలైనంత త్వరగా లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లు**

**మున్సిపల్ శాఖపై సమీక్షలో సిఎం చంద్రబాబు**

అమరావతి,జూన్28(సాక్ష్యం): అమృత్ స్కీమ్ కింద తాగునీరు పైప్‌లైన్ పనులకు టెండర్లు పిలిచామని సీఎం చంద్రబాబు తెలిపారు.వారంలో రూ.5,350 కోట్ల విలువైన పనులకు టెండర్లు పిలుస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. గుంటూరు, విశాఖపట్నంలో చెత్త నుంచి విద్యుత్ తయారీ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మున్సిపల్, పురపాలక శాఖపై సీఎం చంద్రబాబు సమిక్ష సమావేశం నిర్వహించారు. ఉండవల్లి నివాసంలో సమీక్షకు మంత్రి నారాయణ, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. నెల్లూరు, రాజమండ్రి ప్లాంట్లకు టెండర్లు పూర్తి అయ్యాయని చెప్పారు. కడప, కర్నూలు, విజయవాడ, తిరుపతి ఎ÷-లాంట్లకు త్వరలో టెండర్లు పిలుస్తామని అన్నారు. మున్సిపాలిటీల్లో ఆధునిక యంత్రాల కొనుగోలుకు రూ.225 కోట్లు కేటాయించామని తెలిపారు. వీలైనంత త్వరగా లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లు అందిస్తామని సీఎం




చంద్రబాబు ప్రకటించారు. మున్సిపల్ శాఖలో అనేక అంశాలపై సీఎం చంద్రబాబుతో చర్చించామని మంత్రి నారాయణ వెల్లడించారు. ఈ సమావేశానికి సంబంధించిన వివరాలను మీడియాకు మంత్రి నారాయణ తెలిపారు. టిడ్కో ఇళ్లను కూడా వీలైనంత త్వరగా పూర్తి చేసి లబ్ధిదారులకు అందిస్తామని హామీ ఇచ్చారు. మున్సిపాలిటీల్లో అభివృద్ధి పనుల కోసం 2014 నుంచి 2019 మధ్య కేంద్ర ప్రభుత్వం నుంచి అనేక నిధులను తీసుకువచ్చామని వెల్లడించారు మంత్రి నారాయణ. రూ.5800 కోట్లు నిధులు, రూ.3000 కోట్ల స్వచ్ఛభారత్ నిధులకు కేంద్ర ప్రభుత్వం నుంచి ఆమోదం వచ్చిందని మంత్రి నారాయణ గుర్తుచేశారు. గత జగన్ ప్రభుత్వం రాష్ట్ర వాటా ఇవ్వకపోవడంతో మధ్యలోనే నిధులు నిలిచిపోయాయని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక ఇబ్బందులను పరిష్కరించి కేంద్రప్రభుత్వం నుంచి మళ్లీ నిధులు తీసుకువస్తున్నామని వివరించారు. అమృత్ స్కీమ్ ద్వారా తాగునీరు పైప్‌లైన్ పనుల కోసం నిన్ననే టెండర్లు పిలిచామని స్పష్టం చేశారు. ఈ పనులు పూర్తయితే 85 శాతం ప్రతి ఇంటికీ నేరుగా నదులు, కాలువల ద్వారా నీరు అందుతోందని అన్నారు. ౦ఎ౦ః నుంచి రూ.5350 కోట్లకు సంబంధించిన పనులకు వారం రోజుల్లో టెండర్లు పిలుస్తామని తెలిపారు మంత్రి నారాయణ. యా నిధులకు రాష్ట్ర వాటా ఇచ్చేలా ఆర్థిక శాఖకు సీఎం చంద్రబాబు ఆదేశాలు ఇచ్చారని మంత్రి నారాయణ తెలిపారు. శుద్ధి చేసిన నీటిని డ్రైన్లలోకి వదిలేలా 2029లోగా వందశాతం ÷ఖలు నిర్మిస్తామని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వం వదిలేసిన లెగసీ వేస్ట్‌ను అక్టోబర్ 2వ తేదీ నాటికి పూర్తిగా తొలగిస్తామని చెప్పుకొచ్చారు. 2014 నుంచి 2019 మధ్యలో 10 వేస్ట్ టు ఎనర్జీ ఎ÷-లాంట్‌లు ఏర్పాటు చేయాలని నిర్ణయించామని అన్నారు. ప్రస్తుతం గుంటూరు, విశాఖపట్నం ప్లాంట్‌లలో 2800 టన్నుల చెత్త నుంచి విద్యుత్ తయారు చేస్తున్నారని మంత్రి నారాయణ చెప్పారు. నెల్లూరు, రాజమండ్రిప్లాంట్‌లకు టెండర్లు పూర్తి అయ్యాయని మంత్రి నారాయణ వెల్లడించారు. కడప, కర్నూలు, విజయవాడ, తిరుపతిలో ఎ÷-లాంట్‌ల ఏర్పాటుకు త్వరలో టెండర్లు పిలుస్తామని అన్నారు. ఈ ఎ÷-లాంట్‌లు పూర్తయితే 7500 టన్నుల చెత్తని ప్రతిరోజూ విద్యుత్ తయారీకి పంపిస్తున్నామని తెలిపారు. మిగిలిన 500 టన్నుల చెత్తను వివిధ రూపాల్లో సేకరిస్తామని చెప్పారు. మున్సిపాలిటీల్లో పారిశుధ్య నిర్వహణ కోసం కంపాక్టర్లు, స్వీపింగ్ మెషీన్ల కొనుగోలు కోసం రూ.225 కోట్లు కేటాయించామని ప్రకటించారు. అవుట్ సోర్సింగ్ కార్మికుల సమ్మెపై మంత్రివర్గ ఉపసంఘంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.మున్సిపాలిటీల్లో అభివృద్ధి పనుల కోసం 2014-19 మధ్య కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చామని గుర్తు చేశారు. రూ.5,800 కోట్ల ఏఐఐబీ నిధులు, రూ.300 కోట్ల స్వచ్ఛభారత్ నిధులకు ఆమోదం వచ్చిందని వెల్లడించారు. గత ప్రభుత్వం రాష్ట్ర వాటా ఇవ్వకపోవడంతో మధ్యలోనే నిధులు నిలిచిపోయాయన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అనేక సమస్యలు పరిష్కరించి మళ్లీ నిధులు తీసుకొస్తున్నామన్నారు. అమృత్ స్కీమ్ ద్వారా తాగునీటి పైప్‌లైన్ పనుల కోసం నిన్న టెండర్లు పిలిచామని తెలిపారు.

# కాంగ్రెస్ పాలనతోనే దేశం సుభిక్షం

### బిజెపికి తొత్తులగా కూటమి పార్టీలు తోడైన వైకాపా : వైఎస్ షర్మిల విమర్శలు

కాకినాడ,జూన్28(సాక్ష్యం): దేశంలో ప్రజలు సుభిక్షంగా, సంతోషాలతో ఉండాలంటే కాంగ్రెస్ పార్టీ పాలన చాలా అవసరమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పేర్కొన్నారు. రాష్ట్రంలో అధికార కూటమిలోని పార్టీలైన టీడీపీ, జనసేనతో పాటు ప్రతిపక్ష వైసీపీ కూడా రాష్ట్రానికి విభజన హామీలను అమలు చేయకుండా అన్యాయం



చేసిన బీజేపీకి తొత్తులుగానే వ్యవహరిస్తున్నాయని షర్మిల పేర్కొన్నారు. శనివారం కాకినాడలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు, నాయకులతో పార్టీ బలోపేతంపై సమావేశాన్ని నిర్వహించారు. మాజీ ప్రధాని దివంగత పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలను వేసి నివాళులర్పించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం నిమిత్తం తాను రాష్ట్రవ్యాప్త పర్యటనలు చేస్తున్నానని అందులో భాగంగా కాకినాడకు వచ్చానన్నారు. నాడు చంద్రబాబు, నేడు కూటమి ద్వారా బీజేపీకి పూర్తి మద్దతు ఇచ్చి రాష్ట్రానికి రావాల్సిన అన్ని హామీలను గాలికి వదిలేసారన్నారు. అలాగే అంతకుముందు జగన్ మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తానని చెప్పి స్వార్థం కోసం బీజేపీకి తొత్తుగా వ్యవహరించి రాష్ట్రానికి అన్యాయం చేశారన్నారు. దివంగత సీఎం వైఎస్ ఏనాడు బీజేపీకి అనువుగా వ్యవహరించలేదని జగన్ అలా వ్యవహరించి వైయస్ పరువు తీసారన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 11 ఏళ్లుగా హోదా ఇచ్చినట్టుగా, హామీలు అమలు చేసిననట్లుగా, పోలవరం ప్రాజెక్టు నిర్మించినట్లుగా, అమరావతి పూర్తి చేసినట్లుగా బాబు, పవన్ ఊహించుకుంటున్నారేమోనని ఎద్దేవా అన్నారు. రాజధానికి నిధులు ఇవ్వకుండా అప్పులు ఇస్తున్నారని, విశాఖ స్టీల్ ఎ÷-లాంట్ ప్రైవేట్ పరం చేయనని ఇంతవరకు ప్రధాని మోడీ చెప్పలేదన్నారు. సూపర్ సిక్స్ పథకాలు పూర్తిగా అమలు చేయలేకపోతున్నారని రాష్ట్రంలో తల్లికి వందనం సంబంధించి 87 లక్షల మంది అర్హులు ఉంటే 60 లక్షల మందికి మాత్రమే ఇచ్చారన్నారు. నిరుద్యోగ భృతి ఇవ్వలేదని, మహిళా శక్తి పేరుతో 18వేలు ఇచ్చే పథకం కూడా ఇంకా ప్రారంభించలేదన్నారు. ఉచిత బస్సు హామీకి తక్కువ బ్జడెట్ అవుతుందని అయినా దాన్ని అమలు చేయలేదని ఈ పథకం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో చాలా బాగా అమలవుతుందని షర్మిల చెప్పారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు 45 మీటర్లు కడితేనే అది పూర్తి స్థాయిలో వినియోగంలోకి వస్తుందని నిపుణులు చెబుతున్నా కేంద్ర మాత్రం 41 మీటర్లు కడితేనే నిధులు ఇస్తామని చెప్పిన అంశాన్ని ఆమె గుర్తు చేశారు. ఈ విషయంపై పార్లమెంటులో ఏ ఒక్క ఎంపీ కూడా మాట్లాడకపోవడం గమనార్హమన్నారు. గడిచిన ఐదేళ్లలో జగన్ విద్యుత్ చార్జీల భారం ప్రజలపై 32 వేల కోట్లు వేస్తే గడిచిన ఒక ఏడాదిలో కూటమి ప్రభుత్వం 17వేల కోట్ల రూపాయల భారాలను మోపిందన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రాష్ట్రానికి ఇంతటి అన్యాయం చేస్తున్న పాలక కూటమి పార్టీలు, ప్రతిపక్ష వైసీపీ ఇంకా వారికి విధానాలకు మద్దతిచ్చి తొత్తులుగా వ్యవహరించడం తగదని షర్మిల ధ్వజమెత్తారు. అనంతరం కార్యక్రమంలో కార్యకర్తల సమస్యలు వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సమావేశంలో కేంద్ర మాజీ మంత్రి ఎంఎం పల్లంరాజు, జిల్లా అధ్యక్షుడు మాదేపల్లి సత్యానందం, నాయకులు కామన ప్రభాకర్ రావు, చెక్క నూకరాజు, నీరుకొండ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్దానం పేజ్ -2 మంచినీటి పథకానికి శంకుస్థాపన

### ప్రజలకు సేవ చేయడమే కటూమి లక్ష్యం కేంద్రమంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు

శ్రీకాకుళం,జూన్28(సాక్ష్యం): ప్రభుత్వాన్ని ఎదిరిస్తే ప్రభుత్వ పథకాలు కట్ చేయడం వంటి సంస్కృతి మా కూటమి ప్రభుత్వానికి లేదని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు



అన్నారు. శ్రీకాకుళం జిల్లాలో పర్యటించిన ఆయన.. పాతపట్నంలో 265 కోట్ల రూపాయలతో చేపట్టనున్న ఉద్దానం పేజ్ -2 మంచినీటి పథకానికి శంకుస్థాపన చేశారు.. పాతపట్నం నియోజకవర్గంలోని బూరగాం గ్రామంలో 265 కోట్ల రూపాయలతో ఉద్దానం పేజ్ -2 మంచినీటి పథకం ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన ఆయన.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత ప్రభుత్వం లాగా ఇసుక మాఫియా, భూధందాలు, లిక్కర్ మీద సొమ్ము చేసుకోవడం లేదన్నారు.. ప్రభుత్వాన్ని ఎదిరిస్తే ప్రభుత్వ పథకాలు కట్ చేయడం వంటి సంస్కృతి కూడా మా కూటమి ప్రభుత్వానిది కాదన్నారు.. కూటమి ప్రభుత్వంలో ప్రజలకు స్వాతంత్రం వచ్చేటట్లుగా స్వేచ్ఛగా ప్రభుత్వ పథకాలు పొందుతున్నారని పేర్కొన్నారు.. ప్రజలు ఎవరైనా సమస్యలు పరిష్కరించుకుంటే మమ్మల్ని అక్కడికక్కడే నిలదీస్తే మేం వారిపై ఎటువంటి అధికార జులుం ప్రదర్శించకుండా.. సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు. మరోవైపు, శ్రీకాకుళం జిల్లాలో ఇండియా టర్ఫ్ పింక్ సంస్థ, ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా అ÷ాఖీ ద్వారా మహిళలకు ఉచిత బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు.. ఈ కార్యక్రమం ద్వారా శ్రీకాకుళం జిల్లాలోని 10,000 మంది గ్రామీణ మహిళలకు ఉచితంగా బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ సదుపాయం కల్పించబడుతుంది. ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం మహిళలో అవగాహన పెంపొందించి క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించడం, తద్వారా జీవితాలను రక్షించడం అన్నారు.. ఈ కార్యక్రమంలో నాతో పాటు ౦౦ఎ చైర్మన్ విపిన్ కుమార్, ఊఖీ సభ్యులు శ్రీనివాస్, ఇండియా టర్ఫ్ పింక్ అధికారులు, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్, ఎమ్మెల్యేలు గొండు శంకర్ ,బగ్గు రమణ మూర్తి పాల్గొన్నారు. గ్రామీణ సమాజాలలోని మహిళలకు అవసరమైన ఆరోగ్య సంరక్షణ మరియు ముందస్తు రోగ నిర్ధారణ సేవలను అందించేందుకు మేం కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు వెల్లడించారు.

# ఓటర్ల జాబితా రూపొందించడంలో సహకరించండి..

**అర్హులైన యువ ఓటర్ల నమోదు దిశగా ప్రోత్సహించండి..**

**డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం**

విజయవాడ,జూన్28(సాక్ష్యం): దోషరహిత, తప్పులు లేని ఓటర్ల జాబితా రూపొందించడంలో రాజకీయ పక్షాలు అధికారులకు పూర్తి సహకారం అందించాలని అర్హులైన యువ ఓటర్లను నమోదు చేసుకునేలా ప్రోత్సహించాలని డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు.కలెక్టరేట్‌లోని ఎవిఎస్ఎన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో శనివారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో డీఆర్‌వో లక్ష్మీనరసింహం సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈసీఐ ఆదేశాల మేరకు ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలకమైన ఎన్నికల వ్యవస్థను బలోపేతం చేసే లక్ష్యంతో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రతినెలా సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాజకీయ పక్షాలు బూత్ లెవెల్ అధికారులతో బూత్ లెవెల్ అసిస్టెంట్లు సమన్వయం చేసుకొని అర్హులైన యువతను ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు సహకరించాల్సిందిగా కోరారు. ప్రస్తుత ఓటర్ల జాబితాలో మరణించినా, శాశ్వతంగా వలస వెళ్లినా వారి పేర్లను బీఎల్‌వోకు తెలియజేయాలన్నారు. ఓటరు జాబితాలో మార్పులు, ఓటరు కార్డులో ఏవైనా తప్పులు ఉంటే వాటికి సంబంధించి ఫారం-8 నమోదు చేసి, సరిచేసేందుకు సహకరించాల్సిందిగా కోరారు. జిల్లాలో ఫారం 6, ఫారం 7, ఫారం 8 అర్జీలకు సంబంధించిన ప్రస్తుత వివరాలను తెలియజేసి సమాచారాన్ని రాజకీయ పక్షాలకు అందించారు. సమావేశంలో రాజకీయ పక్షాల ప్రతినిధుల సందేహాలను డీఆర్‌వో నివృత్తి చేశారు. మరణించిన ఓటర్ల తొలగింపు పై అన్ని స్థాయిలలోను విచారణ చేయాలని, ఒకే కుంటుంబానికి చెందిన ఓటర్లు ఒకే పోలింగ్ బూత్‌లో ఉండేలా, ఒకే డోర్ నెంబర్‌తో నమోదై ఉన్న నగరపాలక సంస్థ పరిధిలో అపార్టమెంట్ విషయంలోను ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని రాజకీయ పక్షాల ప్రతినిధులు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు.సమావేశంలో ఎన్నికల సెల్ డిప్యూటీ తహాశీల్థార్ ఎస్ఆర్ గోపాలరెడ్డి, వై రామయ్య (టిడిపి), తరుణ్ కాకాని (బీజేపీ), బి. పుష్పరాజ్ (బిఎస్‌పి) బొర్రా కిరణ్ (ఐఎన్‌సి), ఎస్.అనిల్‌చంద్ (ఐఎన్‌సి) పాల్గొన్నారు.

# విజయనగరం ఉగ్రకుట్ర లింకుల కేసు

### ఎన్ఐఎకు బబదిలీ చేస్తూ ఆదేశాలు

అమరావతి,జూన్28(సాక్ష్యం): విజయనగరం ఉగ్రకుట్ర లింకుల కేసు జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ)కు బదిలీ అయింది. సిరాజ్ ఉర్ రెహ్మాన్, సయ్యద్ సమీర్‌ల ఉగ్రకుట్ర కేసును కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు ఏపీ ప్రభుత్వం ఎన్ఐఏకు అప్పగించింది. ఇద్దరు నిందితులు హైదరాబాద్, విజయనగరంతో పాటు




దేశంలోని పలు చోట్ల బాంబు పేలుళ్లకు కుట్ర ప్లాన్ చేశారు. సిరాజ్, సమీర్‌లు ప్రస్తుతం విశాఖ సెంట్రల్ జైల్లో ఉన్నారు. త్వరలోనే నిందితులు ఇద్దరినీ ఎన్ఐఏ అదుపులోకి తీసుకోనుంది. ఇద్దరినీ ఎన్ఐఏకు అప్పగించేందుకు విజయనగరం పోలీసులు సన్నాహాలు చేస్తున్నారు. విజయనగరంకు చెందిన సిరాజ్ ఉర్ రెహ్మాన్ హైదరాబాద్‌తో పాటు పలు రాష్ట్రాల్లో ఉగ్రవాద భావజాలం ఉన్న వారితో ఏర్పాటు చేసుకున్న సంబంధాలు, ఇతర కార్యకలాపాలపై ఎన్ఐఏ కొన్ని నెలలుగా కన్నేసి ఉంచింది. సికింద్రాబాద్ బోయగూడకు చెందిన సయ్యద్ సమీర్‌తో కలిసి సిరాజ్ భారీ పేలుళ్ల కుట్రకు పథకం రూపొందించి.. అమలు చేసే దశలో దొరికిపోయాడు. మే 16న సిరాజ్, సమీర్‌లను విజయనగరం టూటౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. కస్టడీకి ఇవ్వాలని కోరుతూ పోలీసులు కోర్టులో పిటిషన్ వేయగా.. అందుకు న్యాయస్థానం అంగీకరించింది. ఎన్ఐఏ, యాంటీ బాంబ్ స్క్వాడ్, మిగిలిన యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ విజయనగరంలో ఇద్దరినీ వారం రోజుల పాటు విచారించారు. గడువు ముగిసిన వెంటనే సిరాజ్, సమీర్‌లను కోర్టులో హాజరుపర్చగా.. మరోసారి రిమాండ్ విధించడంతో విశాఖ సెంట్రల్ జైలుకు తరలించారు. ఈ నేపథ్యంలో వీరిద్దరి నుంచి సేకరించిన ఆధారాలపై ఇంకా లోతైన దర్యాప్తు అవసరమని ఎన్ఐఏ భావించింది. కేసును ఎన్ఐఏకు అప్పజెప్పాలని కేంద్ర హోంమంత్రిత్వ శాఖ తాజాగా ఆదేశాలను జారీ చేసింది. ఈ ఇద్దరు ఇచ్చిన సమాచారంతో హైదరాబాద్, చెన్నై, ముంబై, ఢిల్లీలోని ఎన్ఐఏ అధికారులు 20 మందిని అదుపులోకి తీసుకున్నారు. సౌదీలో ఉన్న ఇమ్రాన్ సహాయంతో పేలుళ్లకు సిరాజ్ ఎ÷-లాన్ చేశాడు. ఇమ్రాన్ పంపిన డబ్బులతో సిరాజ్ పేలుడు పదార్థాలను కొనుగోలు చేశాడు.

## ఉపాధి హామీ పనుల్లో నిర్లక్ష్యం వ్యవహరిస్తే చర్యలు తప్పవు



**కోదాడ జూన్ 28 (సాక్ష్యం)** ఉపాధి హామీ పనుల్లో నిర్లక్ష్యం వ్యవహరిస్తే చర్యలు తప్పవు అని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వివి అప్పారావు, అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శిరీష అన్నారు. శనివారం పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం నందు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక లో వారు మాట్లాడారు. ప్రజా వేదికలో గ్రామాల వారీగా కూలీలకు చెల్లించిన వేతనాలు సక్రమంగా అందినట్లు తెలిపారు. 15వ విడత ఉపాధి హామీ సామాజిక తనిఖీ 16 గ్రామపంచాయతీలకు సంబంధించిన 01 ఏప్రిల్ 2024 నుండీ 31 మార్చి 2025 వరకు 677 పనులు 54668883 రూపాయలు కాగా, కూలీల వేతనాలు 51643812 రూపాయలు, సామాగ్రి 3025071, ఫారెస్ట్ 375207, పంచాయతీరాజ్ 69 పనులకు 21640260 ఖర్చులు అయినాయి అని తెలిపారు. మండల పరిధిలోని అన్ని గ్రామాలలో సామాజిక తనిఖీ ఈ నెల 16వ తేదీ నుండి 27వ తేదీ వరకు జరిగింది అన్నారు. గ్రామానికి సంబంధించిన ఉపాధి హామీ సిబ్బందిని కార్యదర్శిని వారు చేసిన పొరపాటు లను తెలియజేశారు. కొంతమంది సిబ్బంది నిర్లక్ష్యం వ్యవహరించడం వలన వారికి 5000 రూపాయలు పెనాల్టీ 145701 రూపాయలు రికవరీకి ఆదేశించడం జరిగింది అన్నారు. మస్టర్ లలో సంతకాలు లేక నిర్లక్ష్యం వ్యవహరించిన సిబ్బందిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వివి రామచంద్రరావు, ఎం పి ఓ పాండురంగన్న, ఏఈ రాము, అంబుడ్స్ మాన్ లచ్చిరాం నాయక్, డివివో పద్మనాభరావు, ఆశా, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## గంజాయి విక్రేతల అరెస్ట్: డీఎస్పీ శ్రీధర్ రెడ్డి



**కోదాడ జూన్ 28 (సాక్ష్యం)** ఐదుగురు స్నేహితులు జల్సాలకు అలవాటు పడి గంజాయికి బానిసై డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో గంజాయి అమ్ముతున్నారనే సమాచారం మేరకు కోదాడ రూరల్ పోలీసులు పట్టుకున్నారు. రూరల్ సీఐ కార్యాలయంలో డిఎస్పి శ్రీధర్ రెడ్డి శనివారం తెలిపిన వివరాల ప్రకారం మూడవత్ అశోక్, కొత్తపల్లి నాగరాజు, నంబూరి రత్నాకర్ రెడ్డి, వేముల నాగరాజు, కేతవరపు సాయి, ఐదుగురు వ్యక్తులు అక్రమంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం అల్లూరి సీతారామరాజు జిల్లా సీలేరు గ్రామానికి వెళ్లి అక్కడి గుర్తుతెలియని వ్యక్తుల నుండి ఐదు కేజీల గంజాయిని తీసుకొచ్చారని, ఆ గంజాయి దొండపాడు గ్రామంలోని బొడ్డు బసవయ్య కాలనీలో ఉన్న మధిర లక్ష్మీరెడ్డి నివాసంలో దాచి పెట్టారని తెలిపారు. కేతవరపు సాయి తన దగ్గర ఉన్న రెండు కేజీల గంజాయితో తన బైక్ పై పారిపోయాడని, మిగిలిన నలుగురిని పట్టుకన్నామని తెలిపారు. వారి వద్ద నుండి ఒక స్కూటీ నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. నేరస్తులను కోర్టులో హాజరు పరచడం జరిగిందనీ అన్నారు. కోదాడ రూరల్ సిఐ రజిత రెడ్డి, చింతలపాలెం ఎస్సై సందీప్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ లింగరాజు, కానిస్టేబుల్ భాస్కర్, అమృతయ్య, కవి రాజు, శ్రీకాంత్ లను డిఎస్పీ అభినందించారు.

## రాష్ట్రాన్ని వేగంగా అభివృద్ధి చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీదే

ఎమ్మెల్యే పద్మావతి రెడ్డీ



**కోదాడ జూన్ 28( సాక్ష్యం)** రాష్ట్రాన్ని వేగంగా అభివృద్ధి చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. శనివారం కోదాడ పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసి ఆమె మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. నియోజకవర్గ వ్యాప్తంగా 173 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు 58,52,500 లక్షల రూపాయల నగదు కలిగిన చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఇర్ల సీతారామరెడ్డి, గణపవరం మాజీ ఎంపీటీసీ హిమబిందు సుమన్ రెడ్డి, నాయకులు నారపు రెడ్డి, కుర్రి వెంకన్న, ఖాదర్ , వివిధ మండల నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడులు రద్దు అయ్యేంత వరకు పోరాటం

**- జులై 9 న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి**



**మిర్యాలగూడ డివిజన్ జూన్ 28 (సాక్ష్యం న్యూస్)** కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేసేంతవరకు కార్మికులు పోరాటాలు నిర్వహించాలని ప్రజా సంఘాల (డివైఎఫ్ఐ, ఆవాజ్) నాయకులు మూడవత్ రవి నాయక్, అయూబ్ లు కోరారు. శనివారం స్థానిక రైల్వే స్టేషన్లో రైల్వే హమాలి వర్కర్స్ లకు సమ్మె కరపత్రాలను అందజేసి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కింద ప్రభుత్వం 26 కార్మిక చట్టాలను రద్దుచేసి కొత్తగా నాలుగు లేబర్ కోడులను తీసుకొచ్చిందని దానివల్ల కార్మికులకు తీరని నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రమకు తగ్గ వేతనం అందక కార్మికులతో వెట్టి చాకిరీ చేయించుకుంటారని, 12 గంటల పని విధానం అమలులోకి వస్తుందని చెప్పారు. కార్మికులకు సంక్షేమం దూరం అవుతుందని, కార్మిక చట్టాలు నిర్వీర్యం అవుతాయన్నారు. కార్మికులతో హక్కుల సాధన కోసం కొత్త లేబర్ కోడులు రద్దు చేసేంతవరకు పోరాటాలు నిర్వహించాలని కోరారు. జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికుల పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలన్నారు దానికోసం జులై 1 న స్థానిక మార్కండేయ ఫంక్షన్ హాల్లో నియోజవర్గ స్థాయి అన్ని రంగాల కార్మికులు, యూనియన్ల సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశానికి సంఘటిత అసంఘటిత కార్మికులు పెద్ద ఎత్తున హాజరుకావాలన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు బధ్యానాయక్, రెడ్యా నాయక్, రవి, కిషన్ వెంకన్న, రాజేష్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

### లంబాడి బస్తీలో మౌలిక వసతులు కల్పించాలని
## ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన బస్తీ వాసులు

**బోయిన్పల్లి జూన్ 28 (సాక్ష్యం న్యూస్)** మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలోని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ సత్య రాఘవేంద్ర నగర్ , లంబాడి బస్తి వాసులు బోయిన్పల్లి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి సత్య రాఘవేంద్ర నగర్ లంబాడిబస్తీ లో వంగిపోయిన విద్యుత్ స్తంభాలను ఆధునికరించాలని, వీధి దీపాలు వేయించాలని, బోర్వెల్ వేయించాలని, ఫాగింగ్ చేయించాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, సత్య రాఘవేంద్ర నగర్ కు ముఖద్వారం నిర్మించాలని, వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించి ఎమ్మెల్యే వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేశారు. ఎమ్మెల్యే ను కలిసిన వారిలో విజయ్ కుమార్, కమల, భాస్కర్, మాన్య, శ్రీకాంత్, పవన్ తదితరులు పాల్గొన్నారు.



### గౌతమ్ నగర్ డివిజన్‌లో జరుగుతున్న అక్రమ
## నిర్మాణాలపై చర్యలు తీసుకోండి ఎమ్మెల్యేకు వినతి



**బోయిన్పల్లి, గౌతమ్ నగర్ జూన్ 28 (సాక్ష్యం న్యూస్)** గౌతమ్ నగర్ డివిజన్లోలో అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై చర్యలకు కృషి చేయాలని కోరుతూ గౌతమ్ నగర్ డివిజన్ కు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కి వినతి పత్రం సమర్పించారు. గౌతమ్ నగర్ లోని పలు ప్రాంతాలలో అనుమతులకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని దీనిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చర్యలకు కృషి చేయాలని ఎమ్మెల్యే ను కోరారు. స్పందించిన ఎమ్మెల్యే అక్రమ నిర్మాణాలపై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి నిర్మాణాల తొలగింపుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల రాము యాదవ్, బైరు అనిల్, సూర్య ప్రకాష్, హబీబ్, సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

## ఈపాస్ మెషిన్లలోనే అమ్మకాలు నిర్వహించాలి



**ఖానాపురం జూన్ 28 (సాక్ష్యం న్యూస్ ) :**ంఎరువుల చట్ట%శీ% ప్రకారం ప్రతి ఒక్క డీలర్ ఈపాస్ మెషిన్లలోనే తప్పకుండా అమ్మకాలు నిర్వహించాలని ఖానాపురం తహశీల్దార్ నంగునూరి రమేష్ తెలిపారు. మండల వ్యవసాయశాఖ అద్వర్యంలో ఖానాపురం రైతు వేదికలో విత్తన, ఎరువుల , పురుగుమందుల డీలర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా తహశీల్ధార్ మాట్లాడుతూ చట్ట ప్రకారం ఉన్నటువంటి నియమ నిబంధనలు అన్ని తు.చా. తప్పకుండా పాటించాలన్నారు. శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ సిఫార్సుల మేరకు యూరియా గాని ఎరువులను గాని వాడాలని రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి రైతుకు కచ్చితంగా అమ్మకపు బిల్ ఇవ్వాలని, స్టాక్ రిజిస్టర్లు , బోర్డులు విధిగా అప్డేట్ చేయాలని సూచించినారు. మండల వ్యవసాయ అధికారి బోగ శ్రీనివాస్ మాట్లాడుతూ సర్టిఫైడ్ కంపెనీల నుండి అధీకృత డిస్ట్రిబ్యూటర్ల వద్ద నుండి మాత్రమే, ఇన్వాయిసులతో నాణ్యమైన విత్తనాలు, ఎరువులు మరియు పురుగుమందులు కొనుగోలు చేసి రైతులకు, బిల్లుతో అందజేయాలన్నారు. గడువు మీరిన ఉత్పత్తులు ఎప్పటికప్పుడు సరి చూసుకుంటూ, కంపెనీలకు వెను వెంటనే రిటర్న్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్పుట్ డీలర్స్ పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యంతో నిత్యం మట్టి దందా

కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన బిజెపి





**నర్సంపేట జూన్ 28 (సాక్ష్యం న్యూస్ ) :** అధికారుల నిర్లక్ష్యం వల్ల నర్సంపేటలో నిత్యం మట్టి దందా నడుస్తుందని నర్సంపేట బిజెపి మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్ విమర్శించారు. ఈవేరకు నర్సంపేట వైద్యకళాశాలను సందర్శించిన వరంగల్ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్ మాట్లాడుతూ నర్సంపేట శివారులోని మాదన్నపేట చెరువు, దామెర చెరువు లో గత కొన్నినెలలుగా రాత్రి పగలు తేడా లేకుండా అక్రమంగా మట్టి వ్యాపారం దళారులు జోరుగా సాగిస్తున్నారన్నారు. మట్టి దందా పై తహశీల్ధార్ ,ఆర్డీఓలకు చాలా సందర్బంలో ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని విమర్శించారు. 11 డిసెంబర్ 2024న మాదన్నపేట చెరువులో కారు అదుపుతప్పి చెరువులోకి దూసుకెళ్లిన క్రమంలో ఆ కారు అత్యంత లోతైన (మట్టి తీసిన) గొయ్యిలోకి పడిపోయింది. ఈక్రమంలో ఆ కారులో ఇద్దరు ఉండగా నా ప్రాణాలకు తెగించి ఒకరి ప్రాణాన్ని కాపాడగలిగానని తెలిపారు. అట్టి చెరువులను పరిశీలించి బొందలను పూడిపించాలని, మట్టిని అక్రమంగా తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

### రైతులకు విత్తనాల పంపిణీ
## చేసిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్ : జూన్ 28** జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని శనివారం రోజున రైతు వేదిక ప్రాంగణంలో నిర్వహించిన విత్తనాల పంపిణీ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అందజేస్తున్న చిరు సంచులు విత్తనాలను రైతులకు పంపిణీ చేసిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి విత్తనాలను స్వయంగా రైతులకు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతులు నాణ్యమైన విత్తనాలను సకాలంలో పొందాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, ఇందుకోసం ప్రతి మండలంలో వ్యవసాయ శాఖ సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ విత్తనాలను పంపిణీ చేస్తామని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎప్పటికప్పుడు వివిధ పథకాల ద్వారా మద్దతు అందిస్తోందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మహిళా విభాగం ఆర్గనైజింగ్ సెక్రటరీగా సునీత



**నర్సంపేట జూన్ 28 ( సాక్ష్యం న్యూస్ ) :** నర్సంపేట పట్టణ ఆర్గనైజింగ్ సెక్రటరీగా నర్సంపేట పట్టణానికి చెందిన గనిగంటి సునీతను నియమించినట్లు జిల్లా మహిళా విభాగం కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ తెలిపారు. ఈ సందర్భంగా నర్సంపేట పట్టణంలోని మహిళా విభాగంలో గత కొన్నేళ్లుగా గునిగంటి సునీత యాక్టివ్ పర్సన్ గా పనిచేస్తుండడంతో రాష్ట్ర నాయకత్వానికి సిఫారసు చేయడంతో వారి అప్రూవల్ మేరకు నియామక పత్రాన్ని అందిస్తున్నట్లు పార్వతమ్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ్ రెడ్డి సమక్షంలో సునీతకు నియామక పత్రాన్ని అందించినట్లు పార్వతమ్మ వివరించారు. ఈ సందర్భంగా గునిగంటి సునీత మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి డివిజన్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించినందుకు కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## లేబర్ కోడ్స్ రద్దు కోసం జూలై 9న దేశ వ్యాప్త సమ్మె

- కార్పొరేట్ ప్రయోజనాలకే లేబర్ కోడ్స్
- సీఐటీయూ నారాయణఖేడ్ డివిజన్ కార్యదర్శి రమేష్



**నారాయణఖేడ్ జూన్ 28( సాక్ష్యం న్యూస్ )** 4 లేబర్ కోడ్స్ రద్దు కోసం జూలై 9న జరగనున్న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని క కల్హేర్ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సమ్మె కరపత్రం-బుక్ లెట్ విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా నల్లవల్లి రమేష్ మాట్లాడుతూ ఇప్పటికే దేశంలో కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత లేక కార్మికుల జీవితాలు దుర్భరం అయ్యాయని అన్నారు. దేశవ్యాప్త వివిధ కార్మిక, కర్షక సంఘాలు చేపడుతున్న సమ్మెలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో బిజెపి 3వ సారి అధికారం చేపట్టిన తర్వాత కార్మిక చట్టాలన్నింటిని రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లు తీసుకొస్తున్నారన్నారు. లేబర్ కోడ్లు అమలు చేస్తే కనీసం కార్మికులు తమ సమస్యలపై నిరసన కూడా తెలియజేసే అవకాశం కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే దేశంలో అనేక సమస్యలతో కార్మికులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వీరి సమస్యలపై నిరసన తెలుపుకు నే అవకాశం కూడా కోల్పోతారని, ఇది ఒకరకంగా దేశంలో నిరంకుశ విధానాలను అవలంబించడ మేనని ఆందోళన వ్యక్తం చేశారు. లేబర్ కోడ్లు అమలు చేయడం అంటే కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను నిర్వీర్యం చేయడమే అన్నారు. కేంద్రం మెడలు వంచేందుకే కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మె చేస్తున్నామన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జూలై 9న సమ్మె చేపట్టనున్నట్టు తెలిపారు, ఈ సమ్మె జయప్రదానికి కార్మిక వర్గం సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిపి కార్మికులు ఎల్లయ్య నారాయణ లక్ష్మణ్ తదితరులున్నారు

## దొడ్డ మోహన్ రావు జీవితం అందరికి స్ఫూర్తిదాయకం

- నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**నర్సంపేట, జూన్ 28 (సాక్ష్యం న్యూస్) :** ప్రముఖ పారిశ్రామికవేత్త స్వర్గీయ దొడ్డ మోహన్ రావు జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండలంలోని లింగగిరి గ్రామంలో ప్రముఖ పారిశ్రామికవేత్త, దాత దొడ్డ మోహన్ రావు సంతాపసభ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ మేరకు దొడ్డ మోహన్ రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మృతికి సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. అలాగే అతని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పెద్ది మాట్లాడుతూ నర్సంపేట ప్రాంత ప్రజలు గర్వపడేలా గొప్ప దాతగా, పారిశ్రామికవేత్తగా ఎదిగిన దొడ్డ మోహన్ రావును ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. తాను పుట్టి పెరిగిన గ్రామ, ప్రాంత ప్రజల ఆకాంక్షమేరకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారన్నారు. ఆధ్యాత్మిక, భక్తి భావాన్ని కలిగించడానికి లింగగిరి గ్రామంలో శ్రీ లక్ష్మిచెన్నకేశవ స్వామి ఆలయం, మాదన్నపేటలో శ్రీ రామ లింగేశ్వర ఆలయాలను నిర్మించి శాశ్వతంగా ఈ ప్రాంత ప్రజల మదిలో స్థిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. నర్సంపేట నియోజకవర్గ ప్రజల వైద్య సేవల కోసం నిర్మించిన మెడికల్ కళాశాలకు 20 ఎకరాల స్థలాన్ని దాతగా అందించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నేను నర్సంపేట శాసనసభ్యుడిగా ఉన్నప్పుడు నియోజకవర్గంలో చేస్తున్న అనేక అభివృద్ధి కార్యక్రమాలలో దాతగా పాల్గొన్నారని గుర్తు చేశారు. అంతేకాక గ్రామంలోని చెరువులను మిషన్ కాకతీయ పథకంలో భాగంగా దత్తత తీసుకొని అభివృద్ధి చేశారన్నారు. అంతేకాక ఎందరో పేద విద్యార్థుల చదువులకోసం ఆర్థిక సహాయం అందించారన్నారు. కరోనాతో చనిపోయిన పేద కుటుంబాలను ఆదుకున్న గొప్ప మహానీయుడని కొనియాడారు. దాతగా మోహన్ రావు ఈ ప్రాంత ప్రజలకు చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచి ఉంటాయని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ అతని కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మున్సిపల్ మాజీ చైర్ర్పన్ గుంటి రజిని కిషన్, మాజీ కౌన్సిలర్ దార్ల రమాదేవి, బోయినపల్లి పాపారావు, బిఆర్ఎస్ మండల ఇంచార్జి బాల్నె వెంకన్న, మాజీ జెడ్పిటిసి బానోతు పత్తి నాయక్, అమీనాబాద్ సొసైటీ చైర్మన్ మురహరి రవి, మాజీ సర్పంచులు కుండె మల్లయ్య, అనుముల కుమారస్వామి, హంస విజయరామరాజు, బిఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు కొండవీటి ప్రదీప్ కుమార్, అమ్మ రాజేష్, మాజీ ఎంపిటిసిలు పరకాల లక్ష్మి రాజన్న, ధారావత్ శ్రీను, చెరుకుపల్లి విజేందర్ రెడ్డి, సోషల్ మీడియా మండల ఇన్చార్జి బోడ మురళి నాయక్, నమిండ్ల సురేష్, గుగులోతు స్వామి నాయక్, జున్నుతుల మహేందర్ రెడ్డి, కందకట్ల సాంబయ్య, ములుక సాంబయ్య, కుసుమ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి

– సిపిఎం మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్




**మహబూబాబాద్ జిల్లా ప్రతిని ధి జూన్ 28 (సాక్ష్యం న్యూస్)** మరిపెడ మండల కేంద్రం ప్రజాసంఘాల భవనం లో విలేకరుల సమావేశంలో గుండగాని మధుసూదన్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మరిపెడ మండలంలో ఉన్న 48 గ్రామపంచాయతీలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలో భాగంగా ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఇందిరమ్మ ఇల్లులు ఒక గ్యారెంటీ అని గుర్తు చేశారు, అయితే కొన్నిగ్రామాల్లో ముగ్గురు కూడా పోయలేదని వారు చెప్పారు ముగ్గులు పోయని గ్రామాల్లో వెంటనే ఆ ముగ్గురిని పోసి నిర్మాణంలో పెట్టాలని తెలియజేశారు, నిర్మాణంలో ఉన్న ఇండ్లకు వెంటనే మొదటి బిల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు, ఇందిరమ్మ ఇల్లులకు సంబంధించి 500నుండి 600 గజాల వరకు వరకే నిర్మించాలని ప్రభుత్వం చెప్పడం అనే అనేది కరెక్టు అయిన నిబంధన కాదని వారు తెలియజేశారు గత కాంగ్రెస్ గవర్నమెంట్ 2009లో ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి గవర్నమెంట్, ఇలాంటి నిబంధనలు ఏమీ లేవని వారు గుర్తు చేశారు, రాష్ట్ర ప్రభుత్వం బేస్ మెంట్ లెవల్ కి ఒక బిల్లు సజ్జా లెవెల్ కి ఒక బిల్లు స్లాబ్ లెవెల్ కి ఒక బిల్లు, ఇస్తూ ఆ యొక్క లబ్ధిదారుడికి అనుకూలంగా ఇల్లు కట్టుకోవడం ఆయన నిబంధనలు, ఏర్పాటు చేస్తే బాగుండేదని ఆవేదన వ్యక్తం చేశారు, అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం, తక్షణమే రెండో విడత లబ్ధిదారులు కూడా ఎంపిక చేసి త్వరగా ముగ్గురు పోయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల ఓల్డ్ టైమర్ బాణాల రాజన్న, జిన్న లచ్చన్న, బోడపట్ల రాజశేఖర్, కందాల రమేష్, కొండ ఉప్పలయ్య, దొంతు మమత, పాల్వా ఎల్లమ్మ, గంధసిరి ప్రియాంక, తదితరులు పాల్గొన్నారు

## శివ్వంపేటలో మాజీ ప్రధాని పివి నరసింహారావుకు ఘన నివాళి



**శివ్వంపేట జూన్ 28 (సాక్ష్యం న్యూస్)** మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలోని మాజీ సర్పంచ్ పులిమామిడి స్రవంతి నవీన్ గుప్తా స్వగృహం ఆవరణలో నిర్వహించిన దేశ మాజీ ప్రధాని స్వర్గీయ నరసింహారావు జయంతి ఉత్సవాలను ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన టిపిసిసి కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి, వైస్ చైర్మన్ నాయిని వేణుగోపాల్ రెడ్డి,నర్సాపూర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పి మాధవరెడ్డి,మాజీ జెడ్పీటీసీ సభ్యులు లక్ష్మీకాంతరావు. కమలాపూల్ సింగ్. శివ్వంపేట మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా తదితరులు హాజరై మాజీ ప్రధాని పివి నరసింహారావుకు ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి చింతల వెంకటరామిరెడ్డి పులిమామిడి నవీన్ గుప్తా మాట్లాడుతూ స్వర్గీయ ప్రధాని పీవీ నరసింహారావు ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నిలిపిన దార్శనికుడని వారు కొనియాడారు,పీవీ నరసింహారావు బహుభాషా కోవిదుడని దేశం గర్వించదగ్గ నాయకులు తెలంగాణ ముద్దుబిడ్డ మాజీ ప్రధాని పివి అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వారాల గణేష్,భానూరి నారా గౌడ్,బుర్ర మురళి గౌడ్,పుట్ట మహేందర్, రవీందర్ యాదవ్, గడ్డమీది కృష్ణ,షేక్ అలీ, ఇసు గారి అరుణ్, వంజరి గౌరీ శంకర్,దావూద్ భాయ్,నాగభూషణం, ఎల్కంటి వినోద్ కుమార్, మురళీధర్ రెడ్డి, ప్రభు లింగం,బిస్కుందు అంజయ్య. బిజిలిపురం ఈసారపు శ్రీనివాస్ గౌడ్,ఈసారపు రాజు గౌడ్, సత్తయ్య, అయ్యంగారి యాదగిరి. భావన గారి శ్రీనివాస్. కమలయ్య గారి వెంకటేష్,బోయిని నాగరాజు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ సమావేశం

– నారాయణఖేడ్ ప్రభుత్వ ఆసుపత్రి పాల్గొన ఎంపీ, ఎమ్మెల్యే



**కల్హే ర్ 28.జూన్ 28 (సాక్ష్యం న్యూస్)** నారాయణఖేడ్ నియోజికవర్గంలోని నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ సమావేశం ఘనంగా నిర్వహించబడింది. సమావేశంలో జహీరాబాద్ పార్లమెంటు సభ్యులు గౌరవనీయులు సురేష్ కుమార్ శెట్కార్ గారు, ఆసుపత్రి చైర్మన్ స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సంజీవ్ రెడ్డి గారు,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి రాకేష్ శెట్కార్ హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ సభ్యులు, వైద్యాధికారులు పాల్గొన్నారు. సభలో తీసుకున్న ముఖ్యమైన నిర్ణయాలు: ఎంపీ నిధుల ద్వారా అత్యవసర సేవల కోసం ఒక నూతన అంబులెన్సు ను మంజూరు చేయడం. ఆసుపత్రి పరిసరాల్లో రవాణా సౌకర్యాల మెరుగుదల కోసం సీస్సార్. గ్రాంట్ ద్వారా సీసీ రోడ్ నిర్మాణం. మహిళల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని డీసీఎంహెచ్ గారితో చర్చించి, గైనకాలజిస్ట్ డాక్టర్లను నియమించేందుకు చర్యలు ప్రారంభించడం. ఈ సమావేశం ద్వారా ఆసుపత్రి అభివృద్ధికి మరింత బలాన్ని ఇవ్వాలని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో నాయకులు కృషి చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. వారితో నారాయణఖేడ్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శెట్కార్,నారాయణఖేడ్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాహిర్ అలీ, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ వివేకానంద మహేందర్, ఆసుపత్రి సూపరేండెట్ రమేష్, డీసీఎంహెజ్ సంగమేష్ రెడ్డి ప్రజ ప్రతినిధులు తదితరులు కలరు

## సూచిక బోర్డులను కప్పేసిన ముళ్లపొదులు

– తరచూ ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోని అధికారులు



**ఆందోల్, జూన్ 28 (సాక్ష్యం న్యూస్)** సూచిక బోర్డులను ముళ్ళపొదలు కప్పేయడంతో ఆ ప్రాంతంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదని ప్రయాణికులు అసంతృప్తి వ్యక్తపరుస్తున్నారు. అందోలు మండలంలోని అన్నాసాగర్ వద్ద పెద్ద చెరువు మీదుగా ఉన్న జాతీయ రహదారి 161 కు ఇరువైపులా ముళ్ళపొదలు ఏపుగా పెరిగాయి. రహదారిపై ఏర్పాటు చేసిన సూచిక బోర్డులను సైతం కప్పేసి ప్రయాణికులకు ప్రమాద హెచ్చరికలు కనిపించకుండా చేస్తున్నాయి. ఈ ముళ్ళ పొదలు దాదాపు రెండు మూడు గజాలు రోడ్డుపైకి రావడంతో రెండు వాహనాలు ఒకేసారి పాస్ కావడం కూడా ఇబ్బందికరంగా మారింది. మూలమలుపుల వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు అస్సలు కనిపించక తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. సమీపంలోని ప్రధాన పట్టణమైన జోగిపేటకు అనుసంధానంగా ఉన్న ఈ మార్గం నిత్యం రద్దీగా ఉంటుంది. అయినా ఈ రహదారి పట్ల ఆర్ అండ్ బి అధికారులు అలసత్వం వహిస్తున్నారు. శనివారం బైక్ పై వెళుతున్న ఓ ప్రయాణికుడు ఒకేసారి రెండు వాహనాలు ఎదురెదురుగా రావడంతో బైక్ ముళ్ళ పొదలకు ఆనుకునేలా ఆపుకోవాల్సి వచ్చిందని తృటిలో ప్రమాదం నుంచి తప్పించుకోగలిగానని ఆ ప్రయాణికుడు వాపోయాడు. పరిస్థితి ఇంత దారుణంగా ఉన్నా ఆర్ అండ్ బి అధికారులు చూసీచూడనట్టు వ్యవహరించడం, రాజకీయ నాయకులు కూడా తమకేం సంబంధం లేదన్నట్టుగా వ్యవహరించడం పట్ల స్థానికులు, వాహనదారులు ఒకింత అసహనంతో ఉన్నారు. కనీసం ఉపాధి హామీ పనిలోనైనా ఏపుగా పెరిగి రోడ్డుపైకి వచ్చిన ఈ ముళ్ల పొదలను తొలగించి ప్రయాణికులల ఇక్కట్లను దూరం చేయాలని కోరుతున్నారు.

## ప్రజా సేవకే అంకితమై నిత్యం ప్రజా సమస్యల తెలుసుకుంటూ పరిష్కార దిశగా కృషి చేస్తున్న ప్రజా సేవకుడే ఎమ్మెల్యే డా మురళీ నాయక్







**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 28 (సాక్ష్యం న్యూస్)** మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని 11వ వార్డు పరిధిలో ఎమ్మెల్యే డా. భూక్యా మురళి నాయక్ ఉదయం వార్డు లోని పలు కాలనీలు సందర్శించారు. అనంతరం అక్కడ ఉన్న రోడ్లు,స్ట్రీట్ లైట్స్ ,అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, శానిటేషన్, సంబంధించి మున్సిపల్ అధికారులతో చర్చించారు. ఈ వార్డు కి అన్ని సౌకర్యాలు అందించే బాధ్యత నాది అని ఎమ్మెల్యే డా.మురళి నాయక్ భరోసా ఇచ్చారు. అంతేకాకుండా పక్కనే ఉన్న ప్రభుత్వ బాలురు హాస్టల్ ను కూడా సందర్శించి పిల్లలతో మాట్లాడి వారికి ఉన్న సమస్యలను తెలుసుకున్నారు హాస్టల్ గదులను, వంట రూమ్ ను కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## దాడి చేసిన నాయకులను అరెస్ట్ చేయాలి

– జిల్లా అధ్యక్షులు శంఖర్ దయాల్ చారి డిమాండ్



**మెదక్ జూన్ 28 (సాక్ష్యం న్యూస్)** మహాన్యూస్ టీవీ కార్యాలయంపై దాడి చేసిన బీఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను వెంటనే అరెస్టు చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ మెదక్ జిల్లా అధ్యక్షుడు శంకర్ దయాల్ చారి డిమాండ్ చేశారు. శనివారం మెదక్ డిఎస్పీ ప్రసన్న కుమార్ కు జర్నలిస్టుల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శంకర్ దయాల్ చారి మాట్లాడుతూ రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులు చేస్తే సహించేది లేదని, బావ స్వేచ్ఛ ప్రకటనను హరించే విధంగా భారత రాష్ట్ర సమితి కార్యకర్తలు, నాయకులు చేయడం సబబు కాదన్నారు. మహా టీవీ ఛానల్ ఫోన్ టాంపరింగ్ వార్తా ప్రసారం చేస్తే దాడులు చేయడం సరైనది కాదన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ జర్నలిస్టుల సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు కంది శ్రీనివాస్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు నాగరాజు, జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్షులు వికాస్, సీనియర్ జర్నలిస్టులు రాజశేఖర్, ప్రకాష్, మురళి, రహమత్, అల్లాడి శేఖర్, రమేష్ గౌడ్, కృష్ణమూర్తి, యాదగిరి, హైమద్, ఇంతియాజ్, సఫ్దర్, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడితే జరిమానా తప్పదు

– కలెక్టర్ రాహుల్ రాజ్



**నర్సాపూర్ జూన్ 28 (సాక్ష్యం న్యూస్)** సీజనల్ వ్యాధుల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మున్సిపాలిటీ అభివృద్ధి దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శనివారం నర్సాపూర్ మున్సిపాలిటీలో ఆయన విస్తృతంగా పర్యటించి, వివిధ వార్డుల్లో ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణ ప్రజలు బాధ్యతతో మెలిగి, పరిసరాల పరిశుభ్రతకు మున్సిపాలిటీ సిబ్బందితో కలిసి పనిచేయాలని సూచించారు. పరిశుభ్రత సీజనల్ వ్యాధుల నివారణకు కీలకమని ఆయన తెలిపారు. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించే దిశగా చర్యలు తీసుకోవాలని, మున్సిపాలిటీలను ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దాలని చెప్పారు. 'ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీ లక్ష్యం' వైన్ షాపుల నుండి ప్రారంభం అవ్వాలని పేర్కొన్నారు. వైన్ షాపుల యాజమాన్యం షాప్ ముందు ప్లాస్టిక్ వేస్తే రూ. 5000 జరిమానా విధించాలని మున్సిపల్ కమిషనర్ను ఆదేశించారు. నర్సాపూర్ను ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీగా అభివృద్ధి చేయడంలో ప్రజలు, అధికారులు భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామ్ చరణ్ రెడ్డి, మేనేజర్ మధుసూదన్, మానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్, ఆస్ఐ ఫైజల్, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శివ్వంపేటలో పర్యటించిన టీపీసీసీ కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి

– లాంచనంగా ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ





**శివ్వంపేట జూన్ 28 (సాక్ష్యం న్యూస్)** సోనియాగాంధీ కృపతోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పడిందని తద్వారా ముఖ్యమంత్రిగా కొనసాగిన కెసిఆర్ తో పాటు వారి కుటుంబం దోచుకున్న సొమ్ముతోని రాష్ట్రం అప్పుల పాలు అయిందని టీపీసీసీ కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజి రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. శనివారం నాడు శివ్వంపేట మండలంలో పర్యటించారు,ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన 40 ఇండ్లకు మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలో ఆవుల రాజి రెడ్డి తోపాటు పిఎసిఎస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి,వైస్ చైర్మన్ నాయిని వేణుగోపాల్ రెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా నియోజకవర్గ పార్టీ మహిళా అధ్యక్షురాలు కమలా పూల్ సింగ్,మాజీ జెడ్పిటిసి సభ్యులు లక్ష్మీకాంతరావు సీనియర్ నాయకులు పి,సుధీర్ రెడ్డి, పెద్దపట్లూరి మాధవరెడ్డి,తదితర చేతుల మీదుగా భూమి పూజ చేయడం జరిగింది. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడికి కాంగ్రెస్ ప్రభుత్వం లో న్యాయం జరుగుతుందని నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ రెడ్డి మాట్లాడుతూ అన్నారు. నిరుపేదల కల నేడు సాకారం అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుత నర్సాపూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి నియోజకవర్గంలోని అన్ని మండలాలకు ఏం ఒరగబెట్టింది లేదు అని ఆయన ధ్వజ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు అమలు అవుతున్న సంక్షేమ పథకాలను అన్ని మండలాలలో పర్యటిస్తూ సమీక్షిస్తున్న విషయాన్ని ఆవుల రాజిరెడ్డి గుర్తు చేశారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భానూరి నారా గౌడ్,భావన గారి శ్రీనివాస్, వారాల గణేష్,బుర్ర మురళి గౌడ్,పెద్దపులి సతీష్,చెన్నాపూర్ రవీందర్ యాదవ్ యాదవ్. ఎల్కంటి వినోద్ కుమార్,ఇసు గారి శ్రీనివాస్. మురళీధర్ రెడ్డి. బల్వంత్ రెడ్డి,గడ్డమీది కృష్ణ, కమలయ్య గారి వెంకటేష్, అయ్యగారి యాదగిరి, వంజరి గౌరీ శంకర్. దావూద్ భాయ్, బిస్కుందు అంజయ్య,బిజిలిపురం సత్తయ్య, బోయిని నాగరాజు గౌడ్,వజ్జా శ్రీను, ప్రభు లింగం, షేక్ అలీ,ఇసు గారి అరుణ్ పటేల్, ఇసారపు శ్రీనివాస్ గౌడ్,ఈసారపు రాజు గౌడ్, మెతుకు మల్లేష్, కోలా కిషన్ నాయక్, తదితర కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

## భాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యేలు పద్మ దేవేందర్ రెడ్డి, శశిధర్ రెడ్డి





**పాపన్నపేట మెదక్ జూన్ 28 (సాక్ష్యం న్యూస్)** పాపన్నపేట మండల పరిధిలోని పలు గ్రామాల్లో శనివారం మెదక్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మా దేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి మండల నాయకులతో కలసి పలు గ్రామాలలో విస్తృతంగా పర్యటించారు. ముందుగా ముద్దాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ దానయ్య ఇటీవల కంటి ఆపరేషన్ చేయించుకోగా దానయ్యను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు, అలాగే చీకోడ్ తాజా మాజీ సర్పంచ్ విజయ తిరుపతిరెడ్డి కూతురు వివాహం ఇటీవల జరిగింది. వారి గృహానికి చేరుకొని విజయ తిరుపతిరెడ్డి కూతురుని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కొత్త లింగాయిపల్లిలో పెద్దమ్మ గుడి నిర్మాణం కోసం స్లాబ్ వేస్తున్న సందర్భంగా కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. నర్సింగ్ రావు పల్లి తండాలో ఇటీవల రోడ్ ప్రమాదంలో ఇద్దరు యువకులు మరణించారు, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. యూసఫ్ పేట మాజీ సర్పంచ్ ఎరుపుల దాసు కిడ్నీ సమస్యలతో డయాలసిస్ చేయించుకుంటు న్నారు. దాసును పరామర్శించి, మనోధైర్యాన్ని తెలిపారు. గాంధారిపల్లి గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు విశ్వం గారి తండ్రి ఇటీవల మరణించడం జరిగింది, అదేవిధంగా తుమ్మల పల్లి గ్రామానికి చెందిన లచ్చమ్మ శుక్రవారం మరణించారు. మెదక్ మండలంలోని తిమ్మానగర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ లక్ష్మణ్ తండి కిష్టయ్య ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందాడు. లక్ష్మణ్ కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వీరివెంట మెదక్ జిల్లా పరిషత్ తాజా మాజీ ఉపాధ్యక్షురాలు యం. లావణ్య రెడ్డి, మెదక్ మండల పార్టీ అధ్యక్షులు అంజ గౌడ్, మెదక్ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ బాల గౌడ్ , మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కొత్తపల్లి జగన్,తాజా మాజీ సర్పంచ్ లు గురుమూర్తి గౌడ్ లింగారెడ్డి, శ్రీనాథ్ రావు,నవీన్ గౌడ్, బద్రి మల్లేశం, నాయకులు దుర్గయ్య,కిష్టయ్య, తిరుపతి రెడ్డి,అనిల్ రెడ్డి, గోపాల్ సాయి రెడ్డి,ఆంటోనీ, తదితరులు ఉన్నారు.

## బాల్య వివాహాలు చేయడము చట్ట పరమైననేరం

– జిల్లా సివిల్ జడ్జి మహ్మద్ మునవర్ హుస్సేన్



**దేవరకద్ర జూన్ 28 (సాక్ష్యం న్యూస్)** సమాజంలో తల్లిదండ్రులు పిల్లలకు బాల్య వివాహాలు చేయడము చట్టపరమైన నేరము అని జిల్లా సివిల్ జడ్జి మహమ్మద్ మనోహర్ హుస్సేన్ అన్నారు. శనివారము మండల పరిధిలోని డోకూరు సమీపంలో ఉన్న కస్తూర్బా గాంధీ పాఠశాలలో రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ మరియు చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.పాపిరెడ్డి ఆదేశాల మేరకు విద్యార్థులకు వివిధ చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని చట్టాల గురించి తెలియచేస్తూ తప్పనిసరి విద్య హక్కు చట్టం గురించి వివరించారు. ప్రతి ఒక బాలలకు విద్య అవసరం, ప్రతి ఒక్కరికి సమానంగా విద్యను అందించాలి. బాలల అందరు మంచిగా చదివి తల్లిదండ్రుల ఆశలు నేరవేర్చాలి. అన్ని రంగాలలో సమానంగా పాల్గొని విజయాన్ని సాధించాలని అని తెలియచేసినారు. చైల్డ్ లేబర్, చైల్డ్ మ్యారేజ్ ల గురించి బాలల హక్కుల మరియు వారి భాధ్యత ల గురించి, చెప్పారు. లీగల్ సర్వీసెస్ ఆక్ట్ గురించి తెలిపా రు. ఈ అవకాశాన్ని మరియు మీకు ఏమైనా సమస్యలు వుంటే లోక్ అదాలత్ ను సంప్రదించగలరని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థినిలకు ఫోక్స్ యాక్ట్ పైన, బాల్య వివాహాలు మరియు సైబర్ నేరాలపైన, విద్య హక్కు చట్టం గురించి ఆయన విద్యార్థులకు వివరించారు. లోక్ అదాలత్ ద్వారా ఏదైనా వివాదాలు ఉంటే పరిష్కరించడం వంటి కార్యకలాపాలు నిర్వహిస్తుందని ఆయన చెప్పారు. ఈ సదస్సులో జిల్లా అడ్వకేట్ రవికుమార్ యాదవ్ ఎస్సై నాగన్న కేజీబీవి పాఠశాల స్పెషల్ అధికారి అనురాధ,ఎంఈఓ బలరాం మరియు తోటి ఉపాధ్యాయులు, విద్యార్థినులు ఎల్ ఎస్ యు సి కమిటీ మెంబర్స్, తదితరులు పాల్గొన్నారు.



# అగ్రస్థానంలో ఆస్ట్రేలియా..

## రెండో ప్లేస్ దక్కించుకున్న ఇంగ్లాండ్

## ఐదో స్థానంలో కొనసాగుతోన్న టీమ్‌ఇండియా

## వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ర్యాంకులు విడుదల

## చరిత్ర సృష్టించిన ట్రావిస్ హెడ్

2027 వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ సైకిల్ పాయింట్ల టేబుల్ వచ్చేసింది. కొత్త సైకిల్‌కు సంబంధించిన పాయింట్స్ టేబుల్‌ను ఐసీసీ శనివారం విడుదల చేసింది. ఇందులో ఆస్ట్రేలియా 100 పాయింట్ పర్సెంటేజీతో అగ్రస్థానంలో ఉండగా, అంతే పర్సెంటేజీతో ఇంగ్లాండ్ రెండో ప్లేస్ దక్కించుకుంది. శ్రీలంక, బంగ్లాందేశ్ ఆ తర్వాత వరుస స్థానాల్లో ఉన్నాయి.ప్రస్తుతం ఇంగ్లాండ్ పర్యటనలో ఉన్న టీమ్‌ఇండియా ఇటీవల తొలి టెస్టులో ఓడింది. దీంతో ఒక మ్యాచ్ ఆడిన భారత్ ఇంకా పాయింట్ల ఖాతా తెరవలేదు. సున్నా పాయింట్ పర్సెంటేజీతో ఐదో స్థానంలో కొనసాగుతోంది. ఇప్పటికే ఓ మ్యాచ్ ఆడినందున టీమ్‌ఇండియా ఐదో స్థానంలో కొనసాగుతోంది.ఇక 2025-27 డబ్ల్యూటీసీ సైకిల్ ఇటీవల ప్రారంభమైంది. ఇందులో భాగంగా ఇంగ్లాండ్‌తో భారత్ ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో పోటీ పడుతోంది. మరోవైపు ఆస్ట్రేలియా- వెస్టిండీస్, శ్రీలంక- బంగ్లాదేశ్ టెస్టు సిరీస్‌ల్లో వేర్వేరుగా తలపడుతున్నాయి. ఈ డబ్ల్యూటీసీ సైకిల్‌లో ఆసీస్, ఇంగ్లాండ్, శ్రీలంక, బంగ్లాదేశ్ పాయింట్ల ఖాతా తెరిచాయి. ఆస్ట్రేలియా ప్రస్తుతం వెస్టిండీస్ తో టెస్టు సిరీస్ ఆడుతోంది. తొలి టెస్టులో 159 పరుగుల తేడాతో ఆసీస్ నెగ్గింది. ఆస్ట్రేలియా బ్యాటర్ ట్రావిస్ హెడ్ చరిత్ర సృష్టించాడు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో 10 ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులు గెలుచుకున్న తొలి ఆటగాడిగా నిలిచాడు. డబ్ల్యూటీసీ చరిత్రలో 50 టెస్ట్ మ్యాచ్‌లు ఆడిన ట్రావిస్ హెడ్.. ఇప్పటి వరకు 10 ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్స్ అందుకున్నాడు. వెస్టిండీస్‌తో జరిగిన తొలి టెస్ట్‌లో రెండు ఇన్నింగ్స్‌ల్లో ట్రావిస్ హెడ్(59, 61) హాఫ్ సెంచరీలతో రాణించి ఆసీస్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. దాంతో అతనికి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ దక్కింది.ఈ మ్యాచ్‌లో ఆసీస్ 159 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. టెస్ట్ క్రికెట్‌కు ఆదరణ పెంచాలనే ఉద్దేశంతో ఐసీసీ 2019లో వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌ను ప్రారంభించింది. ట్రావిస్ హెడ్ 50 మ్యాచ్‌లు ఆడి 3,233 పరుగులు చేశాడు. డబ్ల్యూటీసీ చరిత్రలో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో ఆరో స్థానంలో నిలిచాడు. డబ్ల్యూటీసీ చరిత్రలో అత్యధిక ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులు అందుకున్న జాబితాలో ట్రావిస్ హెడ్(10) తర్వాత బెన్ స్టోక్స్(5), జోరూట్(5), హ్యారీ బ్రూక్(4) ఉన్నారు.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 180 పరుగులకే ఆలౌటైంది. అనంతరం వెస్టిండీస్ 190 పరుగులు చేసింది. 10 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆసీస్.. రెండో ఇన్నింగ్స్‌లో 310 పరుగులు చేసింది. ట్రావిస్ హెడ్(61), బ్యూ వెబ్‌స్టర్(63), అలెక్స్ క్యారీ(65) హాఫ్ సెంచరీలతో రాణించారు. షమర్ జోసెఫ్(5/87) ఐదు వికెట్లు పడగొట్టాడు.ఆసీస్ నిర్దేశించిన 301 పరుగుల లక్ష్య ఛేదనలో వెస్టిండీస్ 141 పరుగులకే ఆలౌటైంది. షమార్ జోసెఫ్(44) టాప్ స్కోరర్‌గా నిలవగా.. జస్టిన్ గ్రీవ్స్(38), జాన్ క్యాంప్‌బెల్(23), కీసే కార్టీ(20) మాత్రమే డబుల్ డిజిట్ స్కోర్ చేశారు. అయితే ఈ మ్యాచ్‌లో థర్డ్ అంపైర్ తీసుకున్న నిర్ణయాలు తీవ్ర వివాదాస్పదమయ్యాయి. రెండు ఇన్నింగ్స్‌ల్లో హాఫ్ సెంచరీలు నమోదు చేసిన ట్రావిస్ హెడ్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఇరు జట్ల మధ్య రెండో టెస్ట్.. జూలై 3 నుంచి ప్రారంభం కానుంది.



# కీలకమైన సమయంలో ఇంపాక్ట్ చూపడంలో ఫెయిల్

## భారత్ బౌలింగ్ లైనప్‌పై మహ్మద్ షమీ ఆగ్రహం

ఇండియా- ఇంగ్లాడ్ ఐదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌ను భారత్ ఓటమితో స్టార్ట్ చేసింది. హెడింగ్లీలో జరిగిన మొదటి టెస్టులో టీమ్ ఇండియా చిత్తుగా ఓడింది. సెకండ్ ఇన్నింగ్స్‌లో 371 భారీ టార్గెట్‌ను కూడా భారత్ బౌలర్లు కాపాడుకోలేకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ టార్గెట్ రీచ్ అయ్యేందుకు ఇంగ్లాండ్ బ్యాటర్లు 4.5 రన్ రేటుతో పరుగులు చేయడం గమనార్హం. భారత బౌలర్లు అవకాశాలు సృష్టించుకోవడంలో ఫెయిల్ అయ్యారు, చాలా విలువైన క్యాచ్‌లు డ్రాప్ చేసి నిరాశపరిచారు. తాజాగా మహ్మద్ షమీటీమ్ బౌలింగ్ సమస్యలపై తన అభిప్రాయాలను షేర్ చేసుకున్నాడు. జస్ప్రీత్ బుమ్రాఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్లు పడగొట్టి అద్భుత ప్రదర్శన చేశాడు. అయితే మిగిలిన బౌలింగ్ యూనిట్ అతనికి సపోర్ట్ ఇవ్వలేకపోయింది. ఇంగ్లాండ్ బ్యాటర్లు చాలా ఈజీగా రన్స్ స్కోర్ చేశారు. బౌలర్లకు ప్లానింగ్ లేదని, కీలకమైన సమయంలో ఇంపాక్ట్ చూపడంలో ఫెయిల్ అయ్యారని షమీ ఎత్తి చూపాడు.ఇతర బౌలర్లు బుమ్రాతో మాట్లాడి అతని నుంచి నేర్చుకోవాలి. వారు కలిసి ప్లాన్ చేయాలి, బుమ్రాకు సపోర్ట్ ఇవ్వాలి. అతడికి సరిగ్గా సపోర్ట్ చేస్తే, మనం మ్యాచ్‌లు ఈజీగా గెలవగలం. ఈ మొదటి టెస్ట్ తర్వాత బౌలింగ్‌పై కొంత వర్క్ చేయాల్సిన అవసరం ఉంది.' అని మహ్మద్ షమీ పేర్కొన్నాడు. ఇంగ్లాండ్ రెండో ఇన్నింగ్స్‌లో చెరో రెండు వికెట్లు తీసిన శార్దుల్ ఠాకూర్ , ప్రసిద్ధ్ కృష్ణను షమీ ప్రత్యేకంగా విమర్శించాడు.



అయితే మ్యాచ్‌ను ప్రభావితం చేయడానికి వారి సహకారం చాలా ఆలస్యంగా అందిందని భావించాడు. 'శార్దుల్ ఆ వికెట్లు తీసుకునే సమయానికి, మ్యాచ్ మన చేతుల్లో లేదు. కొత్త బంతితో వికెట్లు తీయడం చాలా కీలకం. కానీ మనం చాలా ఈజీగా పరుగులు ఇచ్చేశాం. అందుకే ఇంగ్లాండ్ గెలిచింది.' అని చెప్పాడు. ప్రత్యర్థిపై ఒత్తిడి తీసుకురావడానికి, ఇండియాను మ్యాచ్‌లో టాప్‌లో ఉంచడానికి బుమ్రాకు ముఖ్యంగా ఇన్నింగ్స్ ప్రారంభంలోనే మంచి సపోర్ట్ అందించాలని షమీ తెలిపాడు. ఈ సిరీస్‌లో భారత జట్టు మరిన్ని సవాళ్లను ఎదుర్కోనుంది. టీమ్ స్టార్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా ఐదు టెస్ట్‌లలో మూడు మాత్రమే ఆడతాడు. ఇది ఇతర బౌలర్లపై అదనపు ఒత్తిడిని కలిగిస్తుంది. స్క్వాడ్‌లో అర్ష్‌దీప్ సింగ్, ఆకాష్ దీప్ వంటి రిజర్వ్‌డ్ ప్లేయర్స్ ఉన్నారు. కానీ వారు బుమ్రాను రీప్లేస్ చేయాలి, ఆ స్థాయిలో పర్ఫార్మ్ చేయాలి. ఇప్పుడు బుమ్రాకి రెండో టెస్ట్‌కి రెస్ట్ ఇచ్చారు. అతను లేకుండానే బర్మింగ్‌హామ్‌లో జులై 2న మొదలు కాబోతున్న రెండో టెస్ట్‌కి టీమ్ ఇండియా సిద్ధమవుతుంది. బుమ్రా లేకుండా భారత్ బౌలర్లు ఇంగ్లాండ్ బ్యాటర్లను ఎలా అడ్డుకుంటారనే చర్చలు మొదలయ్యాయి. ఈ మ్యాచ్‌లో భారత్ ఆధిపత్యం చెలాయించడం కష్టమని కొందరు ఎక్స్‌పర్ట్స్ విశ్లేషణలు వినిపిస్తున్నారు. షమీ సూచించినట్లు పక్కా ప్లానింగ్, ఎగ్జిక్యూషన్ లేకపోతే ఇంగ్లాండ్‌పై గెలవడం అంత ఈజీ కాదు.



# రెండో టెస్టులో టీమిండియాలో 3 భారీ మార్పులు!

## బుమ్రా, ఠాకూర్, జడేజాలను పక్కనపెట్టే అవకాశం

ఇంగ్లండ్‌తో జరిగిన మొదటి టెస్ట్ మ్యాచ్‌లో భారత ఓడిపోయింది. ఈ మ్యాచ్‌లో టీమిండియా నుంచి కొందరు ఆటగాళ్లు అద్భుత ప్రదర్శన చేశారు. అదే సమయంలో, పేలవమైన ఫీల్డింగ్, కొందరు బ్యాటుతో విఫలమై తమ ప్రదర్శనతో చాలా నిరాశపరిచారు. రెండు టెస్టు కోసం టీమ్ ఇండియాలో 3 పెద్ద మార్పులు చూడవచ్చు. జస్ప్రీత్ బుమ్రాకు రెండవ మ్యాచ్‌లో విశ్రాంతి ఇవ్వవచ్చు.

అతడిపై వరుస మ్యాచ్ ల ఓవర్ లోడ్ తో కీలకమైన మ్యాచ్ లతో అందుబాటులో ఉంటాడా లేదా అని మేనేజ్ మెంట్ భావిస్తోంది. బుమ్రాతో పాటు, జట్టులో మరో ఇద్దరు ఆటగాళ్లని ప్లేయింగ్-11 నుండి తప్పించవచ్చు. కానీ బుమ్రా లేకపోతే బౌలింగ్ అటాక్ కష్టమేనని వినిపిస్తోంది. భారత్, ఇంగ్లండ్ మధ్య జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో రెండో మ్యాచ్ జూలై 2 నుంచి ప్రారంభం కానుంది. బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్‌లో ఈ మ్యాచ్ జరుగుతుంది. ఈ మ్యాచ్‌లో శుభ్‌మన్ గిల్ సారథ్యంలోని భారత 3 భారీ మార్పులతో దిగవచ్చు.బుమ్రా మొదటి మ్యాచ్‌లో అద్భుతంగా బౌలింగ్ చేశాడు. ఈ మ్యాచ్‌లో బుమ్రా 44 ఓవర్లు వేశాడు. బుమ్రా మొదటి ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్లు తీశాడు. అతను భారతదేశం తరపున సక్సెస్‌ఫుల్ బౌలర్. కానీ బుమ్రాకు ఓవర్ బర్డెన్ దృష్టిలో ఉంచుకుని, టీమ్ ఇండియా అతనికి రెండవ టెస్ట్‌లో విశ్రాంతి ఇస్తుందని వినిపిస్తోంది.

కానీ అతడు లేకపోతే భారత బౌలింగ్ అటాక్ బలహీనంగా మారి సిరీస్ లో ఇంగ్లాండ్ 2-0 ఆధిక్యంలోకి వెళ్తే కోలుకోవడం కష్టమే.టీమిండియా ఆల్ రౌండర్ శార్దూల్ ఠాకూర్‌ను జట్టు నుంచి తొలగించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.. శార్దూల్ మొదటి మ్యాచ్‌లో తన ప్రదర్శనతో చాలా నిరాశపరిచాడు. శార్దూల్ బ్యాట్‌తో 2 ఇన్నింగ్స్‌లలో కేవలం 5 పరుగులు మాత్రమే చేశాడు. బౌలింగ్‌లో కూడా అంతగా రాణించలేదు.



శార్దూల్ మ్యాచ్‌లో కేవలం 2 వికెట్లు మాత్రమే తీశాడు.సీనియర్ స్పిన్ ఆల్ రౌండర్ రవీంద్ర జడేజాను రెండో టెస్టుకు పక్కన పెట్టవచ్చు. బ్యాటింగ్, బౌలింగ్ రెండింటిలోనూ జడేజా పెద్దగా రాణించలేదు. జడేజా ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 11 రన్స్, రెండో ఇన్నింగ్స్‌లో 25 పరుగులు చేశాడు. బౌలింగ్ లోనూ జడ్డూ నిరాశపరిచాడు. కేవలం ఒక వికెట్ మాత్రమే తీయగలిగాడు.

# తొలి టెస్ట్‌లో వెస్టిండీస్ పై ఆస్ట్రేలియా విజయం

## 159 పరుగుల తేడాతో సూపర్ విక్టరీ

వెస్టిండీస్ పర్యటనను ఆస్ట్రేలియా విజయంతో ప్రారంభించింది. బ్రిడ్జ్‌టౌన్ వేదికగా శుక్రవారం ముగిసిన తొలి టెస్ట్‌లో ఆస్ట్రేలియా 159 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఆసీస్ నిర్దేశించిన 301 పరుగుల లక్ష్య ఛేదనలో వెస్టిండీస్ 141 పరుగులకే ఆలౌటైంది. షమార్ జోసెఫ్ టాప్ స్కోరర్‌గా నిలవగా.. జస్టిన్ గ్రీవ్స్(38), జాన్ క్యాంప్‌బెల్(23), కీసే కార్టీ(20) మాత్రమే డబుల్ డిజిట్ స్కోర్ చేశారు.మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. ఆసీస్ బౌలర్లలో జోష్ హాజెల్ వుడ్(5/43) ఐదు వికెట్లతో విండీస్ పతనాన్ని శాసించాడు. నాథన్ లయన్ రెండు వికెట్లు తీయగా.. మిచెల్ స్టార్క్, ప్యాట్ కమిన్స్ చెరో వికెట్ తీసారు.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 180 పరుగులకే ఆలౌటైంది. అనంతరం వెస్టిండీస్ 190 పరుగులు చేసింది. 10 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆసీస్.. రెండో ఇన్నింగ్స్‌లో 310 పరుగులు చేసింది. ట్రావిస్ హెడ్(61), బ్యూ వెబ్‌స్టర్(63), అలెక్స్ క్యారీ(65) హాఫ్ సెంచరీలతో రాణించారు. షమర్ జోసెఫ్(5/87) ఐదు వికెట్లు పడగొట్టాడు. అయితే ఈ మ్యాచ్‌లో థర్డ్ అంపైర్ తీసుకున్న నిర్ణయాలు తీవ్ర వివాదాస్పదమయ్యాయి. రెండు ఇన్నింగ్స్‌ల్లో హాఫ్ సెంచరీలు నమోదు చేసిన ట్రావిస్ హెడ్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఇరు జట్ల మధ్య రెండో టెస్ట్.. జూలై 3 నుంచి ప్రారంభం కానుంది.




# రెండవ మ్యాచ్‌కు భారత జట్టు రెడీ

## బర్మింగ్‌హామ్‌లో భారత్, ఇంగ్లాండ్ మధ్య టెస్ట్
## శుభ్‌మాన్ గిల్ ను ఊరిస్తున్న రికార్డ్..!!

శుభ్‌మాన్ గిల్ కెప్టెన్సీలో టీం ఇండియా ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో మొదటి మ్యాచ్‌లో ఓడిపోయిన సంగతి తెలిసిందే. అయితే ఈ సిరీస్ ఐదు మ్యాచ్‌ల సిరీస్, కాబట్టి తిరిగి పునరాగమనం చేసే అవకాశాన్ని తోసిపుచ్చలేము. జూలై 2 నుండి బర్మింగ్‌హామ్‌లో జరగనున్న రెండవ మ్యాచ్‌కు భారత జట్టు ఇప్పుడు సిద్ధమవుతోంది. అయితే ఈ రెండవ టెస్టులో శుభ్‌మాన్ గిల్‌కు చక్కటి అవకాశం ఉంది. ఒకవేళ అదే గనుక జరిగినట్లయితే...అతని పేరు చరిత్ర పుటల్లో నమోదు అవుతుంది. ఎందుకంటే భారత జట్టు ఇప్పటివరకు బర్మింగ్‌హామ్‌లో 8 టెస్ట్ మ్యాచ్‌లు ఆడింది. కానీ ఒక్క మ్యాచ్ కూడా గెలవలేదు. టీమ్ ఇండియా ఎనిమిది మ్యాచ్‌లలో ఏడు ఓడిపోయింది. ఒక మ్యాచ్ డ్రా అయింది. భారత జట్టు 1967లో తొలిసారి బర్మింగ్‌హామ్‌లో టెస్ట్ ఆడింది. అప్పటి నుండి చాలా మంది కెప్టెన్లు వచ్చారు..వెళ్లారు. కానీ బర్మింగ్‌హామ్‌లో టెస్ట్ గెలవాలనే కల నెరవేరలేదు. కానీ శుభ్‌మాన్ గిల్‌కు బర్మింగ్‌హామ్‌లో టెస్ట్ గెలిచే అవకాశం ఉంది. బర్మింగ్‌హామ్‌లో టెస్ట్ గెలిచిన మొదటి భారత కెప్టెన్‌గా రికార్డు క్రియేట్ చేయగలడా అనేది చూడాల్సిందే. బర్మింగ్‌హామ్‌లో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో భారత జట్టుకు నాయకత్వం వహించిన ఆటగాళ్ల పేర్ల గురించి తెలుసుకుంటే.. అజిత్ వాడేకర్, ఎస్ వెంకటరాఘవన్, మన్సూర్ అలీ ఖాన్ పటౌడి, కపిల్ దేవ్, మహ్మద్ అజారుద్దీన్, ఎంఎస్ ధోని, విరాట్ కోహ్లి, జస్ప్రీత్ బుమ్రా ఉన్నారు. వీరందరూ ఒకే ఒక్క మ్యాచ్‌లో భారత జట్టుకు నాయకత్వం వహించారు. కానీ ఒక విజయాన్ని కూడా నమోదు చేయలేకపోయారు. ఆగస్టు వరకు భారత్, ఇంగ్లాండ్ మధ్య ఐదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ జరగనుంది. కానీ తొలి మ్యాచ్‌లో ఓడిపోయిన తర్వాత టీమ్ ఇండియా కాస్త వెనుకబడి ఉంది. రెండో మ్యాచ్‌లో టీమ్ ఇండియా ప్లేయింగ్ ఎలెవన్‌లో కొన్ని మార్పులు ఉంటాయి. జోఫ్రా ఆర్చర్ తిరిగి వస్తున్నట్లు ఇంగ్లాండ్ ప్రకటించింది. దాదాపు నాలుగు సంవత్సరాల తర్వాత అతను టెస్ట్ కోసం మైదానంలోకి దిగబోతున్నాడు. తొలి మ్యాచ్‌లో టీమ్ ఇండియా ఓడిపోయినప్పటికీ, రెండో మ్యాచ్‌లో కఠినమైన పోరాటం జరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు.



## జూలై 3న పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రతిష్టాత్మక చిత్రం 'హరి హర వీరమల్లు' ట్రైలర్ విడుదల

సినీ అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న ప్రకటన వచ్చేసింది. భారతీయ సినిమా చరిత్రలో అత్యంత ప్రతిష్టాత్మకమైన చిత్రాలలో ఒకటైన 'హరి హర వీరమల్లు' ట్రైలర్ ను జూలై 3వ తేదీన విడుదల చేయనున్నట్లు నిర్మాతలు ప్రకటించారు.

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మునుపెన్నడూ చూడని శక్తివంతమైన చారిత్రక యోధుడు 'వీరమల్లు' పాత్రలో కనువిందు చేయనున్నారు. మొఘల్ శక్తిని ధిక్కరించిన ఓ ధైర్యవంతుడి ప్రయాణాన్ని ఈ చిత్రంలో చూడబోతున్నాం.

క్రిష్ జాగర్లమూడి నుంచి 'హరి హర వీరమల్లు' చిత్ర దర్శకత్వ



బాధ్యతలు అందుకున్న దర్శకుడు ఎ.ఎం. జ్యోతి కృష్ణ.. వెండితెరపై అద్భుతాన్ని సృష్టించడానికి శాయశక్తులా కృషి చేస్తున్నారు. తుది మెరుగులు దిద్దుకుంటున్న ఈ చిత్రానికి క్రిష్ జాగర్లమూడి కూడా తన సహకారాన్ని కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం నిర్మాణాంతర కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. ప్రేక్షకులకు గొప్ప అనుభూతిని కలిగించడమే లక్ష్యంగా పని చేస్తూ.. ప్రతి ఫ్రేమ్ విషయంలో ఎంతో శ్రద్ధ తీసుకుంటోంది చిత్ర బృందం.

ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన నాలుగు గీతాలకు విశేష స్పందన లభించింది. 'మాట వినాలి', 'కొల్లగొట్టినాదిరో', 'అసుర హననం', 'తార తార' గీతాలు ఒక దానిని మించి మరొకటి శ్రోతలను మెప్పించాయి.

బాబీ డియోల్, నిధి అగర్వాల్ తో పాటు ఎందరో ప్రముఖ నటీనటులు 'హరి హర వీరమల్లు'లో ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి జ్ఞాన శేఖర్ వి.ఎస్., మనోజ్ పరమహంస ఛాయాగ్రాహకులుగా వ్యవహరిస్తున్నారు. ప్రవీణ్ కె.ఎల్. ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ప్రముఖ కళా దర్శకుడు తోట తరణి నభూతో నభవిష్యతి అన్నచందాన అద్భుతమైన సెట్ లను రూపొందించారు. ప్రతిభగల సాంకేతిక బృందం సహకారంతో ఈ చిత్రం ఒక దృశ్య కావ్యంగా రూపుదిద్దుకుంటోంది.

ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్ పతాకంపై ఎ. దయాకర్ రావు నిర్మిస్తున్న 'హరి హర వీరమల్లు' చిత్రం జూలై 24వ తేదీన తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది.

చారిత్రాత్మక నేపథ్యంలో అద్భుతమైన నాటకీయత, శక్తివంతమైన ప్రదర్శనలు, ఉత్కంఠభరితమైన యాక్షన్ తో 'హరి హర వీరమల్లు' చిత్రం రూపుదిద్దుకుంటోంది. ఈ సినిమాలోని ప్రతి సన్నివేశం ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోతుందని చిత్ర బృందం ఎంతో నమ్మకంగా ఉంది.

తారాగణం: పవన్ కళ్యాణ్, నిధి అగర్వాల్, బాబీ డియోల్, అనుపమ్ ఖేర్, సత్యరాజ్, జిషు సేన్‌గుప్తా, నాజర్, సునీల్, రఘుబాబు, సుబ్బరాజు, నరా ఫతేహి.
దర్శకత్వం: జ్యోతి కృష్ణ , క్రిష్ జాగర్లమూడి,
నిర్మాత: ఎ. దయాకర్ రావు
సమర్పణ: ఎ. ఎం. రత్నం
బ్యానర్: మెగా సూర్య ప్రొడక్షన్స్
సంగీతం: ఎం. ఎం. కీరవాణి
ఛాయాగ్రహణం: మనోజ్ పరమహంస, జ్ఞానశేఖర్ వి.ఎస్
కూర్పు: ప్రవీణ్ కె.ఎల్
సాహిత్యం: సిరివెన్నెల సీతారామశాస్త్రి, చంద్రబోస్, పెంచల్ దాస్
విజువల్ ఎఫెక్ట్స్: హరి హర సుతాన్, సోజో స్టూడియోస్, యూనిఫై మీడియా, మెటావిక్స్
కళా దర్శకుడు: తోట తరణి
నృత్య దర్శకత్వం: బృందా, గణేష్
స్టంట్స్: శామ్ కౌశల్, టోడర్ లాజారో జుజీ, రామ్ – లక్ష్మణ్, దిలీప్ సుబ్బరాయన్, విజయ్ మాస్టర్
పీఆర్ఓ: లక్ష్మీవేణుగోపాల్

# మా సంస్థను కించ పర్చేలా మాట్లాడిన వారిపై పరువునష్టం దావా వేశాం..

## సక్సెస్ మీట్‌లో జీ5 తెలుగు బిజినెస్ హెడ్ అనురాధ

తెలుగులో విజయవంతమైన ఒరిజినల్ షోలు, చిత్రాలతో ఆకట్టుకునే ZEE5 ఇప్పుడు 'విరాటపాలెం: PC మీనా రిపోర్టింగ్' అనే ఇంట్రెస్టింగ్ సిరీస్‌తో అలరిస్తోంది. సోషల్ మీడియా సెన్సేషన్ అభిజ్ఞ వూతలూరు ప్రధాన పాత్రలో నటించిన 'విరాటపాలెం: PC మీనా రిపోర్టింగ్' సిరీస్‌కు పోలూరు కృష్ణ దర్శకత్వం వహించారు. సౌత్ ఇండియన్ స్క్రీన్స్ బ్యానర్‌పై KV శ్రీరామ్ ఈ సిరీస్‌ను నిర్మించారు. ఈ సిరీస్ జూన్ 27 నుంచి ZEE5లో టాప్ ప్లేస్‌లో ట్రెండ్ అవుతోంది. ఈ క్రమంలో శనివారం నాడు టీం సక్సెస్ మీట్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో..

జీ5 తెలుగు బిజినెస్ హెడ్ అనురాధ మాట్లాడుతూ .. 'నేను స్టేజ్ మీద ఎక్కువగా మాట్లాడను. జీ తెలుగు సంస్థకు ఇది 20వ వసంతం. ఈ ప్రయాణంలో మాకు మీడియా ఎంతో అండగా నిలబడింది. మా టీం సహకారం వల్లే ఇంత సక్సెస్ ఫుల్‌గా సాగుతున్నాం. మేం వంద శాతం ఒరిజినల్ కంటెంట్, షోలను తీసుకు వచ్చాం. మేం ఎన్నో ఐకానిక్ షోలను చేశాం. మేం వేసిన బాటలో ఎంతో మంది నడిచారు. మేం ఎన్నో ఒరిజినల్ ఐడియాస్‌ను క్రియేట్ చేశారు. 'ఆరంభం ఒక్క అడుగు'తో అంటూ ఇక్కడి వరకు వచ్చాం. ఓటీటీ సంస్థల్లో మేం స్టాండర్డ్స్‌ను సెట్ చేశాం. గాలివాన, ఏటీఎం, పరువు, ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ, పులి మేక ఇలా ప్రతీ చోటా మేం ఒరిజినల్ కంటెంట్‌తోనే వచ్చాం. పులి మేక అనేదే ఫస్ట్ ఫీమేల్ కాప్ స్టోరీ. ఆ తరువాత ఎన్నో కాప్ స్టోరీలు వచ్చాయి. ఓటీటీల్లో ఎన్నో కాప్ స్టోరీలున్నాయి. ఓ కాప్ స్టోరీ కావాలని నేనే దివ్యను అడిగాను. అప్పుడే దివ్య సొంతంగా ఈ కథను రాసుకున్నారు. మేం జరిగిన వివాదం గురించి మాట్లాడం. మా కంపెనీ పాలసీని దాటి మేం మాట్లాడం. వ్యవహారం కోర్టులో ఉన్నప్పుడు మేం ఏమీ మాట్లాడకూడదు. ఇంత నెగెటివిటీ ఉన్నా కూడా మా సిరీస్‌కు ఇంతటి రెస్పాన్స్ వచ్చింది. మేం ఎన్నో రికార్డులు క్రియేట్ చేస్తూ, హద్దుల్ని చెరిపి వేస్తూ వచ్చాం.. ఇంకా ఇలాంటి పాత్ బ్రేకింగ్ కంటెంట్‌తో వస్తూనే ఉంటాం. సత్యమేవ జయతే. మేం మా కాంపిటీటర్స్ పట్ల ఎంతో గౌరవం ఉంది. మా సంస్థను కించపర్చేలా మాట్లాడిన వారిపై పరువునష్టం దావా వేశాం. న్యాయ వ్యవస్థపై మాకు నమ్మకం ఉంద'ని అన్నారు.

నిర్మాత శ్రీరామ్ మాట్లాడుతూ .. ''రెక్కీ'తో మేం సక్సెస్ సాధించాం. రెక్కీతోనే నేను వెబ్ సిరీస్‌లు నిర్మించడం ప్రారంభించాను. నాకు జీ5లో ఇంత మంచి అవకాశం ఇచ్చిన అను మేడంకు థాంక్స్. ఆమె ఇచ్చిన సహకారంతోనే ఇవన్నీ చేయగలుగుతున్నాం. 'రెక్కీ' తరువాత ఎన్నో కథలు వింటే 'విరాటపాలెం' పాయింట్ నన్ను హంట్ చేసింది. 'రెక్కీ' చాలా కొత్తగా ఉంటుందని, అందరికీ నచ్చుతుందని ప్రమోషన్స్‌లో చెప్పాం. ఇప్పుడే అదే జరుగుతోంది. 'విరాటపాలెం'ను ఆదరిస్తున్న ప్రతీ ఒక్కరికీ థాంక్స్. మేం ఇక్కడ ఎవ్వరి గురించి



మాట్లాడటానికి రాలేదు. మా మాటలే కంటే మా విజయమే అన్నింటికీ సమాధానం చెబుతుంది' అని అన్నారు.

జీ5 తెలుగు వైస్ ప్రెసిడెంట్, కంటెంట్ హెడ్ దేశ్ రాజ్ మాట్లాడుతూ .. ''పులి మేక', 'బహిష్కరణ', 'పరువు' ఇప్పుడు 'విరాటపాలెం'. ఇలాంటి కొత్త కంటెంట్‌లను మేం మాత్రమే క్రియేట్ చేయగలం.. ముందుకు తీసుకెళ్లగలం. ఇంకా ఆడియెన్స్‌ను అలరించేందుకు మరిన్ని కొత్త ప్రాజెక్టుల్ని తీసుకు వస్తున్నాం. ప్రతి నెలా ఓ మంచి వెబ్ సిరీస్‌తో వస్తాం. ప్రతీ ప్రాజెక్ట్‌తో కొత్త నటీనటులు, టెక్నీషియన్లను అందించబోతోన్నాం. విరాటపాలెం ఒక్క రోజులోనే రెక్కీ కంటే డబుల్ వ్యూస్‌ను సాధించింది. ఇంత పెద్ద విజయాన్ని అందించిన ఆడియెన్స్‌కు థాంక్స్. లీగల్‌గా వెళ్తామని అన్నప్పుడు మేం ఏ విషయాన్ని ఎక్కువగా మట్లాడలేం. వాళ్లకి మా సిరీస్‌ను చూపించాం. వాళ్లు కూడా చూశారు. సైలెంట్‌గా వెళ్లిపోయారు' అని అన్నారు.

జీ5 తెలుగు ప్రతినిధి సంజయ్ మాట్లాడుతూ .. 'దివ్య గారు ఈ కథను అద్భుతంగా రాశారు. విక్రమ్ మంచి స్క్రీన్ ప్లే రాశారు. చిన్న ప్రాజెక్ట్, పెద్ద ప్రాజెక్ట్ అని కాకుండా కథను నమ్మి కెమెరామెన్ మహేష్ పని చేస్తుంటారు. శ్రీరామ్ గత పదహారేళ్లుగా మాతో పని చేస్తూనే ఉన్నారు. 'విరాటపాలెం'ను శ్రీరామ్ తన భుజాన వేసుకుని తీసుకు వెళ్లారు. ఇంత పెద్ద విజయాన్ని అందించిన ఆడియెన్స్‌కు థాంక్స్' అని అన్నారు.

జీ5 తెలుగు ప్రతినిధి లాయిడ్ మాట్లాడుతూ .. 'మా కోసం ఇక్కడకు వచ్చిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. విరాటపాలెం సిరీస్‌కు ఇంత మంచి విజయాన్ని అందించిన ఆడియెన్స్‌కు థాంక్స్. సౌత్ ఇండియన్ స్క్రీన్స్ బ్యానర్ మీద మేం చేసిన ఈ ప్రాజెక్ట్ బ్లాక్ బస్టర్ అయింది. మేం ఇలానే ఇంకా సక్సెస్ ఫుల్ ప్రాజెక్ట్‌ల్ని చేయాలని అనుకుంటున్నామ'ని అన్నారు.

స్క్రీన్ ప్లే రైటర్ విక్రమ్ కుమార్ మాట్లాడుతూ .. 'మేం ఈ కథను చెప్పిన వెంటనే అనురాధ మేడం గారికి చాలా నచ్చింది. ఆ తరువాత దేశ్ రాజు గారు మా వెన్నంటే నిలబడ్డారు. ఈ ప్రాజెక్ట్ శ్రీరామ్ గారి వల్లే ఇంత వరకు వచ్చింది. ఆయన మా కోసం చేయాల్సిన దాని కంటే ఎక్కువ చేశారు. ఎక్కడో కొన్ని షాట్స్ ఒకేలా ఉన్నాయని భావించి ఏవేవో ఆరోపణలు చేశారు. అలా చేయడం తప్పు. ఇది మా ఒరిజినల్ కంటెంట్. దివ్యకి ఓ ఐడియా వచ్చి అలా మెల్లిగా మేం సొంతంగా డెవలప్ చేసుకున్నామ'ని అన్నారు.

కథా రచయిత్రి దివ్య తేజస్వీ మాట్లాడుతూ .. ''విరాటపాలెం' సిరీస్‌ను ఇంత పెద్ద సక్సెస్ చేసిన ఆడియెన్స్‌కు థాంక్స్. విక్రమ్ చెప్పినట్టుగా మాకు అనురాధ మేడం, దేశ్ రాజ్ గారు వెన్నంటే నిలిచారు. జీ5 నాకు ఇంత మంచి ఫ్లాట్ ఫాంను ఇచ్చింది. మా మీద లేనిపోని ఆరోపణలు చేయకండి. కాపీ రైట్ చట్టం మాకు తెలుసు. కొత్త పాయింట్ చెప్పాలనే ఆరాటం మాకు ఉంటుంది. పోలీస్ కథలు కొన్ని వందలు ఉంటాయి.. ఊర్లో జరిగే కథలు ఎన్నో ఉంటాయి. ఓ వ్యక్తి తొందరపడి ఉంటుంది.. కానీ ఎంతో పేరున్న సంస్థ ఆలోచించి మాట్లాడితే బాగుండేది. మేం దీనిపై మాట్లాడాలని అనుకోవడం లేదు. మా విజయమే అన్నింటికీ సమాధానాలు చెబుతుంది. మా సిరీస్‌కు, వాళ్ల సిరీస్‌కు ఒక్క సీన్ కూడా కామన్‌గా ఉండదు. ఇలాంటి ఆరోపణలు నా మీద వచ్చినప్పుడు చాలా బాధపడ్డాను. ఏదైనా సరే నేను చిరునవ్వుతోనే ఎదుర్కొంటాను' అని అన్నారు.

కెమెరామెన్ మహేష్ మాట్లాడుతూ .. 'జీ5లో ఇది నాకు హ్యాట్రిక్ మూవీ. రెక్కీ, పులి మేక, విరాటపాలెం వచ్చాయి. అవన్నీ బ్లాక్ బస్టర్‌లు అయ్యాయి' అని అన్నారు.

నటుడు సూర్య తేజ మాట్లాడుతూ .. 'ఇది నా హోం ప్రొడక్షన్. రెక్కీలాంటి విజయం మళ్లీ నాకు దక్కింది. ఇంత మంచి సక్సెస్ ఇచ్చిన ఆడియెన్స్‌కి థాంక్స్. నాకు ఈ అవకాశం ఇచ్చిన శ్రీరామ్ గారికి, జీ5 టీంకు థాంక్స్' అని అన్నారు.

నటుడు కృష్ణ తేజ మాట్లాడుతూ .. 'నా పాత్రకు మంచి రెస్పాన్స్ వచ్చింది. నా ఫ్రెండ్స్, ఫ్యామిలీ అంతా ఫోన్ చేసి అభినందిస్తున్నారు. నాకు ఇంత మంచి అవకాశం ఇచ్చిన శ్రీరామ్ గారికి, అనురాధా గారికి, జీ5 టీంకు థాంక్స్' అని అన్నారు.

నటుడు సతీష్ మాట్లాడుతూ .. 'తొమ్మిదేళ్ల తరువాత ఇది నా కమ్ బ్యాక్. సీరియల్స్‌కు గ్యాప్ ఇచ్చాను. శ్రీరామ్ అన్న నాకు ఈ కారెక్టర్ ఇచ్చారు. దేవుడిలా నాకు ఎప్పుడూ శ్రీరామ్ అన్న వెంటే ఉంటారు. అనురాధా మేడం నాకు అమ్మలాంటి వారు. 'విరాటపాలెం' నాకు బెస్ట్ కమ్ బ్యాక్ అని అంతా చెబుతున్నారు. ఇంత మంచి సక్సెస్ ఇచ్చిన ఆడియెన్స్‌కు థాంక్స్' అని అన్నారు.

## బొమ్మరిల్లు తర్వాత అలాంటి ఫాదర్-సన్ బ్యూటిఫుల్ ఎమోషన్‌ను 3 బీహెచ్‌కే లో చూస్తారు. ఇది ఫ్యామిలీ అంతా కలిసి చూసే సినిమా: ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో హీరో సిద్ధార్థ్

సిద్ధార్థ్, శరత్ కుమార్, శ్రీ గణేష్, అరుణ్ విశ్వ, శాంతి టాకీస్ 3 BHK హార్ట్ టచ్చింగ్ ట్రైలర్ లాంచ్

హీరో సిద్ధార్థ్ 40వ మూవీ '3 BHK'. శ్రీ గణేష్ దర్శకత్వం వహించారు. పోస్టర్లు, టీజర్లు, పాటలతో సినిమా మంచి బజ్ క్రియేట్ చేసింది. ప్రముఖ నటుడు శరత్ కుమార్ కీలక పాత్ర పోషిస్తుండగా, దేవయాని, యోగి బాబు, మీతా రఘునాథ్, చైత్ర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. శాంతి టాకీస్ బ్యానర్‌పై అరుణ్ విశ్వ నిర్మించిన ఈ చిత్రం థియేట్రికల్ ట్రైలర్ ఈరోజు విడుదలైంది.
ఇల్లు సొంతం చేసుకోవాలనే జీవితకాల కల కలిగిన మధ్యతరగతి కుటుంబ భావోద్వేగ ప్రయాణంలో ఈ ట్రైలర్ మనసుని హత్తుకుంది. జీవితంలో వైఫల్యాలు, నిరాశలను ఎదుర్కొన్న తండ్రి, కుటుంబం ఆకాంక్షలను నెరవేర్చడానికి తన కొడుకుపై తన ఆశలన్నింటినీ ఉంచుతాడు. అయితే, చదువు పరంగా కష్టపడుతూ, అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ 34 సంవత్సరాల వయస్సులో కూడా ఉద్యోగం లేకుండా ఉన్న కొడుకు భావోద్వేగ ప్రయాణం చాలా ఎమోషనల్ గా వుంది. ఆ కుటుంబం కల చివరకు సాకారం అవుతుందా లేదా అనేది చాలా ఆసక్తిని పెంచింది.

ఇల్లు కొనడం అనేది మధ్యతరగతి కుటుంబాల కల. ఈ కథ అందరికీ కనెక్ట్ అయ్యేలా వుంది. దర్శకుడు శ్రీ గణేష్ భావోద్వేగపరంగా హృదయాన్ని తాకే కథనంతో తన మ్యాజిక్ ని ప్రజెంట్ చేశాడు.

సిద్ధార్థ్ తన పాత్రలో ఒదిగిపోయాడు. తన పెర్ఫార్మెన్స్ అద్భుతంగా వుంది. తన కుటుంబం ఆనందం, భద్రత గురించి మాత్రమే కలలు కనే ఒక సాధారణ మధ్యతరగతి తండ్రి పాత్రను శరత్ కుమార్ చాలా చక్కగా పోషించారు. కథకు భావోద్వేగాన్ని జోడించే ఆకట్టుకునే నటనతో దేవయాని, మీతా రఘునాథ్ , చైత్ర ఆకట్టుకున్నారు.
సినిమాటోగ్రాఫర్లు దినేష్ కృష్ణన్ బి, జితిన్ స్టానిస్లాస్ విజువల్స్ మధ్యతరగతి జీవితాన్ని అందంగా చూపించాయి. ప్రతి ఫ్రేమ్ నేచురల్ గా వుంది. అమృత్ రామ్‌నాథ్ నేపథ్య సంగీతం ఎమోషన్ ని మరింత పెంచుతుంది. నిర్మాణ విలువలు టాప్ క్వాలిటీలో వున్నాయి.

గణేష్ శివ రాసిన స్క్రీన్ ప్లే, రాకేందు మౌళి సంభాషణలు అద్భుతంగా వున్నాయి. వినోద్ రాజ్ కుమార్ ఎన్ ఆర్ట్ డైరెక్టర్. ఆర్. సిబి మారప్పన్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. ట్రైలర్ సినిమాపై అంచనాలని పెంచింది. జూలై 4న ఈ చిత్రం గ్రాండ్ గా విడుదల కానుంది.

ట్రైలర్ లాంచ్ ఈవెంట్లో హీరో సిద్ధార్థ్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం.3 బీహెచ్‌కే మూవీ ఫ్యామిలీని మీకు పరిచయం చేయాలి. అరుణ్ విశ్వా ఎక్సైటింగ్ ప్రొడ్యూసర్. ఈ సినిమా ఒక రియల్ లైఫ్ నుంచి వచ్చిన కథ. ఈ సినిమా చూసిన తర్వాత వెంటనే మా నాన్నని గట్టిగా హగ్ చేసుకోవాలని అనిపించింది. తండ్రి కొడుకుల రిలేషన్షిప్ ని బొమ్మరిల్లు సినిమాల్లో చూశారు. ఆ సినిమా నాకు చాలా



నేర్పించింది. అలాంటి సినిమా తర్వాత మళ్ళీ తండ్రి కొడుకుల రిలేషన్షిప్ 3 బీహెచ్‌కే లో చూస్తారు. ఈ సినిమా చూసినప్పుడు నాకు ఎలాంటి అనుభూతి కలిగిందో మీకు కూడా ఆ అనుభూతి కలుగుతుందని భావిస్తున్నాను. మీ ఫ్యామిలీని తీసుకుని థియేటర్స్ కి వెళ్ళండి. వాళ్ళని హగ్ చేసుకోవడానికి మీ పక్కనే ఉంటారు. శ్రీ గణేష్ ఎక్స్ట్రార్డినరీ రైటర్ డైరెక్టర్. తను ఈ కథ చెప్పినప్పుడే చాలా ఎమోషనల్ గా అనిపించింది. సొంత ఇల్లు అందరి కల. నేను కూడా చిన్నప్పుడు మా సొంతిల్లు కోసం ఎదురు చూశాను. మనందరం అలాంటి మిడిల్ క్లాస్ ఫ్యామిలీస్ నుంచే వచ్చాము. ఈ సినిమాలో మెయిన్ క్యారెక్టర్ ఇల్లు. అందులో మెయిన్ క్యారెక్టర్స్ శరత్ కుమార్ గారు దేవయాని గారు. వాళ్ల ఈ సినిమాలో నటించడం మర్చిపోలేని అదృష్టం. ఇది నా 40వ సినిమా. అలాంటి సినిమాలో ఇంత మంచి యాక్టర్స్ ఉండటం నా అదృష్టం. నా వాల్యూని తెలుగు ప్రేక్షకులే మొదటి చూశారు. ఎప్పుడు కూడా వారే గొప్ప ప్రేమని చూపించా.రు అది ఎప్పటికి మారదు. మారకూడదు. ఇది ఒక బ్యూటిఫుల్ ఫ్యామిలీ స్టోరీ. మీకు ట్రైలర్ నచ్చితే ఖచ్చితంగా వెళ్ళండి. చాలా ప్రేమతో ఈ సినిమా తీశాం. చైత్ర మిత్ర అందరూ మీ ఆశీర్వాదం కోసం ఎదురుచూస్తున్నారు. ఒక హానెస్ట్ ఫ్యామిలీ ఫిలిం తీయడం చాలా కష్టం. అలాంటి మంచి సినిమా ఇది. మంచి ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామా. ఇందులో మంచి హోప్ ఉంది. థియేటర్ నుంచి బయటికి వెళ్లేటప్పుడు ఒక పాజిటివ్ హోప్ తో వెళ్తారు. ఈ సినిమాకి పనిచేసిన టెక్నీషియన్స్ అందరికీ థాంక్యూ. చాలా ప్రేమతో పని చేశారు. ప్రొడ్యూసర్ అరుణ్ ఇప్పుడు ఉంటున్న ఇల్లు గతంలో కళాతపస్వి కె విశ్వనాథ్ గారు ఉండేవారు. ఈ సినిమాని కళాతపస్వి కె.విశ్వనాథ్ గారికి అంకితం చేస్తున్నాం. సినిమాని రిలీజ్ చేస్తున్న మైత్రి డిస్ట్రిబ్యూషన్ వారికి ధన్యవాదాలు. ఫ్యామిలీ చాలా ఇంపార్టెంట్. ఇల్లు అనేది ఒక డ్రీమ్. అలాంటి ఎమోషన్స్ ని ఈ సినిమా మీ అందరికీ ఇస్తుంది. జూలై 4న తప్పకుండా మీరందరూ ఆ ఎమోషన్ ని ఎక్స్పీరియన్స్ చేస్తారు. మీ అందరి ప్రేమకి థాంక్యూ'అన్నారు.
యాక్టర్ శరత్ కుమార్ మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. డైరెక్టర్ శ్రీ గణేష్, ప్రొడ్యూసర్ విశ్వ గారికి థాంక్యూ. ఈ సినిమాని డిస్ట్రిబ్యూట్ చేస్తున్న శశి గారికి థాంక్యూ. సిద్ధు, దేవయాని, చైత్ర అందరితో కలిసి నటించడం చాలా ఆనందంగా ఉంది. ఇది నా రియల్ లైఫ్ కి చాలా కనెక్ట్ అయ్యే సినిమా. మనందరం కూడా ఒక మిడిల్ క్లాస్ ఫ్యామిలీ నుంచి వచ్చాము. ఇల్లు అనేది అందరి కల.ఈ సినిమాతో చాలా రిలేట్ అవుతున్నాను. ఇల్లు కట్టాలని అందరికీ యాంబిషన్ ఉంటుంది. ఇల్లు అనేది ఒక గౌరవం. ఈ సినిమాని ఒక ఫ్యామిలీ లానే వర్క్ చేసాం. చాలా మంచి వర్క్ చేసాం. అది ఎలా ఉందో మీరే చెప్పాలి. ఫ్యామిలీ అంతా ఒకే దగ్గర కూర్చుని చూడదగ్గ సినిమా ఇది. ఈ సినిమాలో యాక్టర్లు కాదు క్యారెక్టర్లే కనిపిస్తాయి. తప్పకుండా ఈ సినిమా చూసి మీరందరూ సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నాను.

డైరెక్టర్ శ్రీ గణేష్ మాట్లాడుతూ... అందరికీ నమస్కారం. నేను తెలుగు మాట్లాడలేని గాని చాలా తెలుగు సినిమాలు చూశాను. నాకు తెలుగు అర్థం అయిపోతుంది. అదే సినిమాకు ఉన్న బ్యూటీ. మా టీమ్ అందరికీ థాంక్యూ. ఈ సినిమాని తెలుగు ప్రేక్షకులు ముందు తీసుకురావడం నాకు ఒక బిగ్ అచీవ్మెంట్. ఇది నాకు మెమొరబుల్ థింగ్. చాలా ప్రేమతో ఈ సినిమా తీశాం. మీరందరూ కూడా చూసి అంత ప్రేమ మాకు అందిస్తారని కోరుకుంటున్నాం. మా సినిమాని రిలీజ్ చేస్తున్న మైత్రి మూవీ మేకర్స్ కి థాంక్యూ. తెలుగులో బొమ్మరిల్లు అందరికీ కనెక్ట్ అయింది ఈ సినిమా కూడా అందరికీ కనెక్ట్ అవుతుందని నమ్మకం ఉందని సిద్ధార్థ్ గారు చెప్పారు. అలాగే మా సినిమాకి కూడా మంచి సక్సెస్ రావాలని కోరుకుంటున్నాను.
దేవయాని మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. ఇది చాలా అద్భుతమైన కథ. చాలా మంచి సందేశం ఉంది. ఈ సినిమాని తెలుగులో రిలీజ్ చేస్తున్న మైత్రి మూవీ మేకర్స్ కి థాంక్యూ. తెలుగు ఆడియన్స్ మంచి కథల్ని ఎప్పుడూ సపోర్ట్ చేస్తారు. ఇది చాలా మంచి ఫ్యామిలీ ఎంటర్టైనర్. తప్పకుండా సినిమాని సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నాను. ఒక ఫ్యామిలీ గా మీ అందరిని ఈ సినిమాకి ఇన్వైట్ చేస్తున్నాం. మా గృహప్రవేశానికి మీరందరూ రావాలి. (నవ్వుతూ) అందరికీ థాంక్యు'అన్నారు

ప్రొడ్యూసర్ అరుణ్ విశ్వ మాట్లాడుతూ... అందరికి నమస్కారం. మైత్రి డిస్ట్రిబ్యూషన్ లో ఈ సినిమా రిలీజ్ కావడం చాలా ఆనందంగా ఉంది. ఈ సందర్భంగా మైత్రి మూవీ మేకర్స్ కి థాంక్యూ. ఇంతకుముందు మహావీరుడు చేశాను. ఆ సినిమాకి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. ముఖ్యంగా తెలుగు నుంచి వచ్చిన రెస్పాన్స్ స్పెషల్ ఫీలింగు. ఈ సినిమా కూడా అంతకంటే మంచి రెస్పాన్స్ తీసుకొస్తుందని నమ్మకం ఉంది. ఈ పాత్రను చేసిన సిద్ధార్థ కి థాంక్యూ. తను నాకు బ్రదర్ లాంటి వారు. శరత్ కుమార్ గారికి దేవయాని గారికి అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. శ్రీ గణేష్ చాలా అద్భుతంగా ఈ సినిమాని తీశారు. ఈ సినిమా నా జీవితం లో ఎప్పటికీ మెమొరబుల్ గా నిలిచిపోతుంది.

మైత్రి డిస్ట్రిబ్యూటర్ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ... అందరికి నమస్కారం. ప్రతి ఒక్కరి కల సొంత ఇల్లు. ఈ సినిమా ప్రతి ఇంటి గడప తలుపు తడుతుందని అనుకుంటున్నాను. అరుణ్ విశ్వ గారు మాకు రెండు తెలుగు రాష్ట్రాల రైట్స్ ఇవ్వడం ఆనందంగా ఉంది. తప్పకుండా మా మీద పెట్టిన బాధ్యతని మేము నిర్వహిస్తాము. సిద్ధార్థ గారి బొమ్మరిల్లు మా లతా థియేటర్లో 50 రోజులు ఆడింది. కన్నప్ప బ్లాక్ బస్టర్ అయింది. ఇప్పుడు రాబోతున్న 3 బీహెచ్‌కే కూడా అదే వరుసలో బ్లాక్ బస్టర్ కాబోతుంది. ఈ సినిమా పాత జ్ఞాపకాలని గుర్తు చేస్తుందని అనుకుంటున్నాను. ట్రైలర్ చాలా ఎక్స్ట్రార్డినరీగా ఉంది. జులై 4 మే రిలీజ్ అవుతుంది. ప్రతి ఒక్కరు థియేటర్స్ లోకి వచ్చి ఈ సినిమాని చూడాలని కోరుకుంటున్నాను. అందరికీ థాంక్యు'అన్నారు. ఈ ఈవెంట్ లో మూవీ యూనిట్ అంతా పాల్గొన్నారు.

## 'కన్నప్ప' చిత్రానికి అద్భుతమైన విజయాన్ని అందించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు.. థాంక్స్ మీట్‌లో డా. ఎం. మోహన్ బాబు

విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' ప్రస్తుతం పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతోంది. శుక్రవారం నాడు రిలీజ్ అయిన ఈ చిత్రానికి మంచి స్పందన లభించింది. అవా ఎంటర్టైన్మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్ల మీద డా. ఎం. మోహన్ బాబు నిర్మించిన ఈ చిత్రానికి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. అక్షయ్ కుమార్, మోహన్‌లాల్, ప్రభాస్ వంటి భారీ తారాగణం నటించిన ఈ చిత్రం ప్రస్తుతం థియేటర్లలో విజయవంతంగా ప్రదర్శింపబడుతోంది. ఈ మేరకు శనివారం నాడు చిత్రయూనిట్ థాంక్స్ మీట్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో..

డా. ఎం. మోహన్ బాబు మాట్లాడుతూ .. 'ఆ భగవంతుడు ఆశీస్సులతోనే 'కన్నప్ప' చిత్రానికి ఇంత గొప్ప విజయం దక్కింది. మా టైంలో ఓ సినిమాకు ఇన్ని సభలు పెట్టేవాళ్లం కాదు. నటుడిగా 50 ఏళ్లు అవుతోంది. అప్పటి నుంచి ఇప్పటి వరకు నా అభిమానులు నా వెన్నంటే ఉండి నన్ను ముందుకు నడిపిస్తున్నారు. వారికి నేను ఎప్పటికీ రుణపడి ఉంటాను. 'కన్నప్ప' సక్సెస్ తరువాత వాళ్లంతా ఫోన్లు చేసి అభినందనలు తెలియజేస్తున్నారు. వారి ప్రేమకు నేను తిరిగి ఏం ఇవ్వగలను. ఈ చిత్రం కోసం అందరూ ప్రాణం పెట్టి పని చేశారు. అందరికీ హృదయ పూర్వక అభినందనలు. ఆ భగవంతుడి ఆజ్ఞతోనే ఈ సినిమాను తీశామనిపిస్తుంది. అందరి ప్రోత్సాహం ఉండబట్టే ఇక్కడి వరకు రాగలిగాం. వినయ్ లేకపోతే.. కన్నప్ప చిత్రం ఉండేది కాదు. ఈ సినిమాకు పని చేసిన ప్రతీ ఒక్కరికీ హృదయ పూర్వక అభినందనలు' అని అన్నారు.

విష్ణు మంచు మాట్లాడుతూ .. 'మాలాంటి ఆర్టిస్టులకు ప్రేక్షకులే దేవుళ్లు. వారి ఆదరణ, ప్రేమతోనే మేం ఈ స్థాయికి వస్తాం. 'కన్నప్ప'కు అద్భుతమైన స్పందన వస్తోంది. ఇదంతా శివలీల. 'కన్నప్ప'ను ఇంత గొప్ప సక్సెస్ చేసిన ఆడియెన్స్‌కు థాంక్స్' అని అన్నారు.

ముఖేష్ కుమార్ సింగ్ మాట్లాడుతూ .. ''కన్నప్ప' సినిమా మీద అందరూ ప్రేమను కురిపిస్తున్నారు. ఇంకా సినిమాను చూడాల్సినవాళ్లు చాలా మంది ఉన్నారు. అందరూ ఈ మూవీని చూడండి. మోహన్ బాబు గారు, విష్ణు గారు పదేళ్లుగా ఈ సినిమా కోసం కష్టపడుతూ వచ్చారు. ప్రతీ ఒక్కరూ ప్రాణం పెట్టి ఈ మూవీకి పని చేశారు. అందరికీ ధన్యవాదాలు' అని అన్నారు.

మైత్రి శశి మాట్లాడుతూ .. ''కన్నప్ప'కి అన్ని చోట్లా హౌస్ ఫుల్స్ పడుతున్నాయి. మారుమూల గ్రామాల్లో ఎక్కువగా హౌస్ ఫుల్స్ పడుతున్నాయి. 'సలార్', 'పుష్ప' లాంటి చిత్రాల తరువాత 'కన్నప్ప'కి కల్వకుర్తి వంటి ఊర్లో థియేటర్లు నిండుతున్నాయి.



మల్టీప్లెక్స్, సింగిల్ స్క్రీన్స్ ఇలా అన్ని చోట్లా ప్రభంజనం సృష్టిస్తోంది. 'కన్నప్ప' చిత్రం ముమ్ముందు భారీ విజయాన్ని నమోదు చేయనుంది. క్లైమాక్స్ చూసి నాకు కన్నీళ్లు వచ్చాయి. విష్ణు గారు అద్భుతంగా నటించారు. ఇప్పుడున్న తరం చూడాల్సిన చిత్రమిది. ఇలాంటి సినిమాను తీసుకు వచ్చిన మోహన్ బాబు గారికి, విష్ణు గారికి ధన్యవాదాలు' అని అన్నారు.

ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ వినయ్ మహేశ్వరి మాట్లాడుతూ .. 'మోహన్ బాబు గారి ఫ్యామిలీతో నాకు ఎంతో మంచి సంబంధం ఉంది. 'కన్నప్ప' చిత్రం అద్భుతం చేసింది. ఇంతటి ప్రేమను 'కన్నప్ప' దక్కించుకుంది. అందరూ తప్పకుండా చూడాల్సిన చిత్రమిది. విష్ణు ఈ మూవీ కోసం చాలా కష్టపడ్డారు. ఇది అతని డ్రీమ్ ప్రాజెక్ట్. ఇది తరతరాలు నిలిచిపోయే సినిమా అవుతుంది' అని అన్నారు.
అర్పిత్ రంకా మాట్లాడుతూ .. ''కన్నప్ప' కోసం మూడేళ్లుగా విష్ణు, మోహన్ బాబు గారితో ప్రయాణిస్తున్నాను. వారిని ఎప్పుడూ కూడా ఇంత సంతోషంగా చూడలేదు. అక్కడే మా 'కన్నప్ప' ఎంత సక్సెస్ అయిందో అర్థం అవుతోంది. చాలా నెగెటివిటీని వారు ఎదుర్కొన్నారు. తిన్నడు కంటే ఎన్నో కష్టాల్ని విష్ణు పడ్డారు. మహాదేవుడు ఎన్నో కష్టాలు పెడుతుంటాడు. కానీ చివరకు ఇలాంటి విజయాన్ని అందిస్తారు. ఈ మూవీ క్లైమాక్స్ చూసి అందరూ ఏడ్చేస్తున్నారు. ఇలాంటి చిత్రాలు అరుదుగా వస్తాయి. అందరూ 'కన్నప్ప' మూవీని చూడండి' అని అన్నారు.
శివ బాలాజీ మాట్లాడుతూ .. ''కన్నప్ప'కి వస్తున్న ప్రేమను చూస్తే నాకు మాటలు రావడం లేదు. విష్ణు గారు ఈ మూవీ కోసం చాలా కష్టపడ్డారు. ఇకపై ఆయన ఎప్పుడూ సంతోషంగా ఉండాలి. అర్జునుడు, తిన్నడు, కన్నప్పగా విష్ణు అద్భుతం చేశారు. ఈ మూవీ కోసం ప్రతీ ఒక్కరూ పగలు, రాత్రి అన్న తేడా లేకుండా పని చేశారు. ఈ సక్సెస్‌ను టీం ఎంజాయ్ చేయాలి. ఈ చిత్రంలో పని చేసిన మేం అంతా అదృష్టవంతులం. సినిమాను చూడాలన్నా అదృష్టం ఉండాలి. తల్లిదండ్రులంతా కూడా పిల్లలకు ఇలాంటి చిత్రాలను చూపించాలి' అని అన్నారు.

నటుడు కౌశల్ మాట్లాడుతూ .. ''కన్నప్ప'ను కొంత మంది చూడకుండానే రివ్యూలు ఇస్తున్నారు. శివుడ్ని తలుచుకుని సినిమాను చూస్తే అందరికీ నచ్చుతుంది. తిన్నడుగా ఉన్నప్పుడు రక్తి ఎక్కువగా ఉంటుంది.. కన్నప్పగా మారినప్పుడు భక్తి ఎక్కువగా ఉంటుంది. 'కన్నప్ప'ను ఎన్ని సార్లు చూసినా తనివి తీరడం లేదు. మోహన్ బాబు గారు మా అందరినీ ఎంతో బాగా చూసుకున్నారు. విష్ణు గారికి ఈ చిత్రం చరిత్రలో నిలిచిపోయే విజయాన్ని అందించాలి' అని అన్నారు.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756